తెలుగు

# బాలభారతి



ఆరవ తరగతి

# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

మంజూరు క్రమసంఖ్య: మరాశై సంప్రప/అవివి/శిప్ర 2015-16/1673 తేది: 06.4.2016

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA App నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.




**మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.**

ప్రథమ ప్రచురణ : 2016
పునర్ముద్రణ : 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమునుఉటంకించుటగాని లేదా పునర్ముద్రించుటగాని చేయరాదు.

**తెలుగు భాషా సమితి :**
శ్రీమతి భమిడిపాటి శారద– అధ్యక్షులు
శ్రీమతి టి. సుశీల– సభ్యులు
శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ– సభ్యులు
శ్రీమతి కె. అనూరాధ– సభ్యులు
శ్రీ భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి– సభ్యులు
డా॥ శ్రీమతి తులసీభారత్, సభ్య కార్యదర్శి

**తెలుగు భాషా అధ్యయన మండలి:**
శ్రీమతి వి. రాజేశ్వరి
శ్రీ కె.వై. కొండన్న

**ప్రధాన సంయోజకులు:**
డా॥ శ్రీమతి తులసీభారత్,
విశేషాధికారిణి– తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

**ప్రకాశకులు :**
శ్రీ వివేక్ ఉత్తం గోసావి– నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి, ముంబయి–25.

**నిర్మితి :**
శ్రీ సచ్చితానంద అఫ్లే– ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ సచిన్ మెహతా– నిర్మితి అధికారి
శ్రీ నితిన్ వాణి– నిర్మితి సహాయకులు

**ముఖచిత్రం :**
రేష్మా బర్వే

**చిత్రములు :**
శ్రీ కిషోర్ గిరిధారి
శ్రీ ప్రమోద్ పాటిల్

**అక్షరకూర్పు :**
క్వింటెక్స్, ముంబయి

**కాగితము :**
70 జి.యస్.ఎమ్ క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశము :**
N/PB/2016-17/1,000

**ముద్రణ :**
M/s. Sap Printer, Mumbai.

## ప్రస్తావన

'బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం–2009' మరియు 'జాతీయ విద్యాప్రణాళిక చట్రం– 2005' దృష్టియందుంచుకొని మహారాష్ట్ర రాష్ట్రంలో 'ప్రాథమిక విద్యాప్రణాళిక–2012' తయారు చేయబడినది. ఈ ప్రభుత్వామోదిత విద్యాపాఠ్యప్రణాళిక ప్రకారం పాఠ్యపుస్తక సంస్థ ఒకటి నుండి ఎనిమిది తరగతుల నూతన తెలుగు బాలభారతి సంపుటిని 2013–14 విద్యా సంవత్సరం నుండి అంచెలంచెలుగా ప్రచురించుచున్నది. ఈ సంపుటిలోని ఆరవ తరగతి పాఠ్యపుస్తకాన్ని మీకు అందించుచున్నందులకు మాకు మిక్కిలి ఆనందముగానున్నది.

విద్యార్థులలో భాషాకౌశల్యాలు క్రింది తరగతులలోనే పెంపొందించబడినవి. వాటిని మరింత పటిష్టపరచుటకై జ్ఞాన నిర్మితి వాదము (constructivism) మరియు సామర్థ్య విధానము ననుసరించి విద్యార్థి కేంద్రముగా ఈ పాఠ్యపుస్తకము రూపొందించబడినది.

విద్యార్థి వివిధ విషయములను నేర్చుకొనుటలో భాషకు అత్యంత ప్రాధాన్యత కలదు. ఈ భాషను ఇల్లు–పాఠశాల–పరిసరముల నుండి అభివృద్ధిపరచుకొనుచున్నాడు. బోధనాధ్యయనములు పాఠశాలలో అత్యంత ప్రభావితముగా ఉండుటకై కృత్యాధార పద్ధతిని స్వీకరించడమైనది. ఈ పద్ధతి విద్యార్థులలోని భాషాకౌశల్యాలను పెంపొందించుటయేగాక ఆత్మవిశ్వాసమును, అభివ్యక్తీకరణను పెంపొందించును. ఎంతో ఆనందదాయకమైన ఈ పద్ధతిలో విద్యార్థిలో దాగిన సృజనాత్మకత, పరిశోధన, అన్వేషణలను నిర్భయంగా, స్వేచ్ఛగా వ్యక్తపరచగలుగుతాడు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మార్గదర్శకంగా **'ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు...'** శీర్షికలో పాఠ్యపుస్తక రూపకల్పనా భూమిక వివరింపబడినది. పాఠ్యపుస్తకంలో ఆవశ్యకమైన సూచనలు ఆయాపుటలపై ఇవ్వబడినవి. తరగతిలో అధ్యయన–అధ్యాపన ప్రక్రియలో ఈ సూచనలు ఉపయోగపడతాయని ఆకాంక్షిస్తున్నాము.

ఈ పాఠ్యపుస్తకం దోషరహితంగా, ప్రామాణికంగా ఉండుట కొరకు మహారాష్ట్రలోని అన్ని ప్రాంతాల తెలుగు ఉపాధ్యాయులు, విద్యానిపుణులు, విషయ నిపుణులచేత సమీక్షింపబడినది. వారి సూచనలు, అభిప్రాయాలను పరిశీలించి, తగిన సవరణలు గావించి తెలుగు భాషా సమితి, అధ్యయన మండలి ఈ పాఠ్యపుస్తకానికి తుది స్వరూపము నిచ్చినారు. పాఠ్యపుస్తక సంస్థ, తెలుగు భాషా సమితి, అధ్యయన మండలి మరియు చిత్రకారుల కృషి ఫలితంగా ఈ పుస్తకం రూపొందినది. వీరందరికి మరియు సమీక్షకులకు సంస్థ తరపున మనఃపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ పుస్తకమును ఆదరిస్తారని ఆశిస్తున్నాము.

(డా॥ సునిల్ మగర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–4

స్థలం : పుణె
తేది : 9 మే 2016
అక్షయ తృతీయ

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

# 6వ తరగతి – తెలుగు అధ్యయన ఫలితాలు

## అధ్యయన – ఆధ్యాపన ప్రక్రియ

**విద్యార్థులందరికి (అనగా భిన్న రూపాలలో సమర్థులైన పిల్లలతోసహా వ్యక్తిగత, సామూహిక రూపంలో అవకాశం, ప్రోత్సాహం ఇవ్వాలి, వారికి–**

- తమ భాషలో మాట్లాడుటకు, చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- ప్రయోగించే భాషలోని సూక్ష్మ భేదాలపై చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- క్రియాత్మకంగా మరియు జాగ్రత్తగా ఉండుటకు తయారు చేయబడే సాహిత్యం (ఉదా – వార్తాపత్రికలు, పత్రికలు, సినిమాలు, ఆడియో – వీడియో సాహిత్యాలు మొదలగునవి) చూచుటకు, వినుటకు, రాయుటకు మరియు చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- సమూహంలో పనిచేయుచున్నపుడు మరియు ఒకరినొకరి పనుల గురించి చర్చించుట, అభిప్రాయాన్ని వ్యక్తపరచుట, గ్రహించుట, ప్రశ్నలు అడుగుటకు స్వేచ్ఛ నివ్వాలి.
- తెలుగుతో బాటు తమ భాషలోని సాహిత్యాన్ని చదువుటకు, రాయుటకు అవకాశం మరియు వాటిపై చర్చించుటకు స్వేచ్ఛ నివ్వాలి.
- తమ పరిసరాలు, కాలం మరియు సమాజంతో సంబంధం కలిగిన వివిధ సాహిత్యాలను చదువుటకు మరియు వాటిని గురించి చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- తమ భాషను చదువునపుడు, వ్రాయునపుడు పదకేళి. గడినుడి మొదలగు ఉపక్రమాలు నిర్వహించండి.
- తెలుగు భాషలోని సందర్భాలననుసరించి భాషను విశ్లేషణ (వ్యాకరణం, వాక్యరచన, విరామ చిహ్నాలు మొదలగునవి) చేయుటకు అవకాశం కల్పించాలి.
- ఊహాశక్తి మరియు సృజనాత్మకత అభివృద్ధిపరచు ఉపక్రమాలు ఉదా– అభినయము, మూకాభినయం, కవితలు, పాఠాలు, సృజనాత్మక లేఖనం, వివిధ పరిస్థితులలోని సంభాషణ మొదలగునవి ఏర్పాటు చేయాలి మరియు వాటి తయారికి సంబంధించిన లిఖిత సాహిత్యం మరియు నివేదిక లేఖనం చేయు అవకాశం కల్పించాలి.
- సాహిత్యం మరియు సాహిత్య తత్వాల అవగాహనను పెంచుటకు అవకాశం ఇవ్వాలి.
- నిఘంటువును ఉపయోగించుటకు ప్రోత్సహించాలి.
- సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంలో పాడే వివిధ జానపద గేయాలను సేకరించుటకు అలాగే వాటిని లయబద్ధంగా పాడి ప్రదర్శించుటకు అవకాశం కల్పించాలి.
- భాషా సమృద్ధి కొరకు బాలసాహిత్యంతో బాటు ఇతర సాహిత్యాలను సేకరించుట, ప్రదర్శించుటకు అవకాశం కల్పించాలి.
- భాషా సమృద్ధి కొరకు బాల సాహిత్యంతోబాటు ఇతర సాహిత్యాలనూ సేకరించుట, ప్రదర్శించుటకు అవకాశం కల్పించాలి.

## అధ్యయన ఫలితాలు

**పిల్లలు –**

06.08.01 భిన్న రకాల ధ్వనులు (ఉదా – వర్షం, రైల్వే, బస్సు, వీధుల్లో అమ్మేవారు) విన్న అనుభవం, వివిధ పదార్థముల రుచి (ఉదా. తీపి, పులుపు, చేదు) మొదలగు అనుభవాలు తమదైన పద్ధతిలో మౌఖిక/సాంకేతిక భాషలో చెబుతారు.

06.08.02 చూసిన మరియు విన్న సంఘటనల (ఉదా – స్థానిక, సామాజిక సంఘటనలు, కార్యక్రమాలు) గురించి తడబడకుండా చెబుతారు, ప్రశ్నిస్తారు, అభిప్రాయాన్ని వెలిబుచ్చుతారు.

06.08.03 చూసిన, విన్న కథలు/సంఘటనలు/అంశాలు మొదలగు వాటిని తమ భాషలో కథనం చేస్తారు, రాస్తారు. ఉదా– అస పూర్ణ కథను పూర్తిచేయటం. సంఘటనలను వర్ణిస్తారు.

06.08.04 రేడియో, దూరదర్శిని, వార్తాపత్రికలు, ఇంటర్‌నెట్ మొదలగు వాటి ద్వారా చూసినవి, విన్న సంఘటనలు తమ మాటలలో తెలుపుతారు.

06.08.05 భిన్న సమయాలలో, విభిన్న సందర్భాలలో ఇతరులు చెప్పిన కథలు/విషయాలు అర్థం చేసుకొంటారు, తమ శైలిలో చెబుతారు, వ్రాస్తారు.

06.08.06 తమ పరిసరాలలోని విభిన్న జానపద కథలు, జానపదగీతాలు మాండలిక భాషలు తెలుసుకొని వాటి గురించి చర్చిస్తారు, సమాచారాన్ని సేకరించి ఆస్వాదిస్తారు.

06.08.07 తమ భాషకన్న భిన్నంగా ఉన్న భాష, ఆహార నివాస అలవాట్లు మొదలగు వాటిలోని వైవిధ్యాన్ని గూర్చి చర్చిస్తారు.

06.08.08 పాఠ్యంశాలను సూక్ష్మంగా చదివి అందులోని ప్రత్యేక అంశాలను గ్రహిస్తారు. నిర్ణయ, నిర్ధారణలు చేస్తారు.

06.08.09 తెలుగు భాషలోని వివిధ సాహిత్య రకాలను (వార్తలు, దినపత్రికలు, కథలు, సమాచారాన్ని ఇచ్చే సాహిత్యం, ఇంటర్‌నెట్‌లో లభించే సాహిత్యం) అవగాహన సహితంగా చదివి సొంత ఇష్టాయిష్టాలు చెబుతారు, అభిప్రాయం చెబుతారు, సూచనలిస్తారు.

06.08.10 తెలుగు భాషలోని ప్రత్యేకతలు తెలుసుకొని ఆనందిస్తారు. ఉదా – కవితాపఠనం, కథలోని /వ్యాసాలలోని జాతీయాలు, సామెతలు, సూక్తులు మొదలగునవి.

06.08.11 విభిన్న సాహిత్య ప్రక్రియల లేఖన సాహిత్యాన్ని ఆరోహ అవరోహణలు, పాటిస్తు సరియైన వేగంతో పఠనం, చేస్తారు.

06.08.12 కొత్త పదాల పట్ల జిజ్ఞాస వ్యక్తపరచి ఆ పదాల అర్థాన్ని తెలుసుకొనుటకు నిఘంటువును ఉపయోగిస్తారు. తమదైన లఘునిఘంటువును తయారు చేస్తారు.

06.08.13 వివిధ కళలు, ఉదా – హస్తకళ, వాస్తుకళ, కృషికళ, చిత్రకళ మరియు నృత్యకళ మొదలగు వాటితో సంబంధం కలిగిన భాషల గురించి జిజ్ఞాస వ్యక్తపరుస్తారు మరియు వాటిని ఆనందిస్తారు.

06.08.14 ఇతరులు చెప్పిన అనుభవాలను అవసరానుగుణంగా రాస్తారు. ఉదా – కూడలి, బస్ స్టాండ్, మొదలగు సార్వజనిక ప్రదేశాలలో విన్న కథలు/అనుభవాలు సంఘటనలు.

06.08.15 వివిధ విషయాలకై, విభిన్న ఉద్దేశాలకై విరామ చిహ్నాలను సరిగా ఉపయోగించి లేఖనం చేస్తారు.

06.08.16 వేర్వేరు పరిస్థితులలో వేర్వేరు ఉద్దేశాలనుసారం రాయునపుడు పదాలు, వాక్యాలు, జాతీయాలు, సామెతలు మొదలగు వాటిని సరియైన విధంగా ఉపయోగిస్తారు.

## ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు.......

- ➢ పాఠాలను బోధన-అధ్యయనాలకు ముందు పాఠ్యభాగ ఉద్దేశ్యాలను, సాధించాల్సిన సామర్థ్యాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలి.
- ➢ పాఠాల స్వభావాన్నిబట్టి బోధనావ్యూహాలు ఎంపిక చేసుకోవాలి. విద్యార్థులకు ప్రశ్నించే అవకాశం కల్పించాలి. అందరూ భాగస్వామ్యం తీసుకొనేలా పాఠాలు బోధించేటప్పుడు కథలో కొంత భాగాన్ని చెప్పి మిగతా అంశం విద్యార్థులే తెలుసుకొనేలా ఆసక్తి కలిగించి మిగిలినది వారిచేత చదివించాలి. కొన్ని ప్రశ్నల విషయంలో ఒకే ప్రశ్నకు అనేక రకాల సమాధానాలు కూడా అంగీకరించాలి.
- ➢ పాఠ్యాంశ అధ్యయన సమయంలో సందర్భానుసారంగా నైతిక, మానవీయ విలువలు, కళలు, సంస్కృతి, సమానత్వం, శాస్త్రీయ దృక్పథం, సమానత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రత్యేకావసరాలు గల పిల్లలపట్ల సహానుభూతి మొదలగు అంశాలు చర్చించాలి. పిల్లలకు తెలియచెప్పాలి. వారిలో పరివర్తన కోసం ప్రయత్నించాలి. ఆచరించేలా చూడాలి.
- ➢ విద్యార్థులు పద్యాలు, గేయాలు స్వీయశైలితో రాగ, భావయుక్తంగా చదివేలా చూడాలి. ఉదా. మంచిమాట.
- ➢ పాఠాలపైన, పద్యాలపైన విద్యార్థులు తమ సొంత అభిప్రాయాలు ప్రకటించే అవకాశం కల్పించాలి. వారి భావాలను ఖండించడం, విభేదించడం చేయరాదు. విద్యార్థులు విషయాన్ని బహుకోణాల్లో ఆలోచించి విశ్లేషించేలా అవకాశం కల్పించాలి. ఆ సందర్భంలో వారంతా ఏం చేస్తారో చెప్పమనాలి.
- ➢ పదజాలం పెంపొందించుకొనుటకు, కొత్త పదాలకు అర్థాలు తెలుసుకోవడానికి, నిఘంటువును ఉపయోగించేలా చూడాలి.
- ➢ చదవండి, ఆలోచించండి, రాయండి: అభ్యాసాలను జట్లుగా వైయక్తికంగా/వ్యక్తిగతంగా ప్రయత్నించే అవకాశం కల్పించి సొంతమాటల్లో సమాధానాలు రాసేటట్లుగా చూడాలి.
- ➢ భాషావగాహన: భాషావగాహనకు ఎక్కువగా ఉదాహరణలిచ్చి అభ్యాసాలు చేయుగలిగేటట్లు ప్రోత్సహించాలి.
- ➢ అధ్యయన నైపుణ్యాలు: ఈ తరగతి పూర్తయ్యేసరికి లేఖనా సామర్థ్యం, అంతర్జాలం ద్వారా ప్రామాణికమైన సమాచారాన్ని గ్రహించి ఉపయోగించడం, నిఘంటువును ఉపయోగించడం మొదలగు విషయాల్లో నైపుణ్యాన్ని సంపాదించేటట్లు ప్రోత్సహించాలి.



- సూచన: ఈ పాఠ్యపుస్తకంలోని కొన్ని పాఠాల రచయితల/కవుల/కాపీరైట్ హక్కుదారుల వివరములు లభ్యం కాలేదు. వాటికై ప్రయత్నములు కొనసాగుచున్నవి. వివరములు/చిరునామ తెలిసినచో ''తెలుగు సెక్షన్, మహారాష్ట్ర స్టేట్ టెక్స్ట్ బుక్ బ్యూరో, బాలభారతి, సేనాపతి బాపట్ రోడ్, పుణె, మహారాష్ట్ర''కు తెలియజేయమనవి.

**అధ్యయన అధ్యాపనలు అత్యంత ప్రతిభావంతంగా సాగాలి, విద్యార్థి స్వయంగా జ్ఞానాన్ని నిర్మించుకోవాలి అనే దృష్టితో పాఠ్యపుస్తకంలో సమావేశ పరచిన అంశాలను గమనించగలరు.**



**నేపథ్యం:**

ఏ పనైనా చక్కగా నెరవేరాలంటే ఆ పనిని గురించి అవగాహన, ఉత్సాహం పెంపొందాలి. ఆ దృష్టితోనే ప్రతిపాఠానికి ముందు వైవిధ్యంతో కూడిన నేపథ్యాలు ఇవ్వడం జరిగింది. ఉదా: 'ఆత్మ కథ' పాఠం ప్రారంభించడానికి ముందు కరెన్సీ నోటు, పుస్తకం, చార్మినార్లను వ్యక్తిరూప చిత్రాలుగా చూపి, అవి తమను గురించి మాట్లాడుకుంటే ఏమంటాయో ఊహించి చెప్పమని అనియత చర్చ జరిపి, తరువాత పాఠంలోకి ప్రవేశించాలి.



**సృజనాత్మకత:**

సృజనాత్మక రేఖానికి అవకాశం ఇచ్చే దృష్టితో ఈ శీర్షిక కింద కొన్ని అంశాలను ఆత్మవిశ్వాసంతో భాషనుపయోగించి పటుత్వం సాధించే రీతిలో ఉపయోగించుకోవలెను.

ఉదా: • పాఠాన్ని జాతీయాలనుపయోగిస్తూ సొంత మాటలలో రాయటం. • స్వయంగా గేయం రాయటం • ప్రారంభం/ ముగింపు ఆధారంగా కథలను, చెణుకుల్ని రాయటం.



**గ్రంథాలయ సమయం:**

అదనపు పఠనం ద్వారా, పఠనాభిలాషను పెంపొందించుటకు, స్వీయ పఠనాన్ని అలవాటు చేయుటకు స్థానిక పరిస్థితుల, అవకాశాల అనుసారం కొంత సమయాన్ని కేటాయించి, అందుబాటులోని మంచి పుస్తకాలను, వార్తాపత్రికలను తరగతిలోనే చదివించవచ్చు. ఇందులో భాగంగా గ్రంథాలయ సందర్శనాలు చేయించవచ్చును.



**విద్యార్థుల ప్రత్యక్ష భాగస్వామ్యం:**

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ పాఠాన్ని ఒక అట్టపెట్టెను దూరదర్శినిలా తయారుచేసి, పిల్లలు వ్యాఖ్యాత, మల్లికల పాత్రలు పోషిస్తూ జట్లు జట్లుగా టి.వి. వ్యాఖ్యానం వలె చేయుట ద్వారా ఉత్సాహంగా పాల్గొని ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం నేర్చుకుంటారు.



**నేనివి నేర్చుకున్నా ! తెలుసుకున్నా !**

విద్యార్థి తాను సాధించిన అధ్యయన ఫలితాలను తానే నిర్ధారించుకొనుటకు పాఠం చివర ఈ శీర్షిక ఇవ్వడం జరిగింది.



**సమాచార ఖజానా తెరుద్దాం:**

ఈ శీర్షిక కింద సందర్భానుసారంగా ఇచ్చిన అదనపు సమాచారాన్ని చదివి అవసరమైనచోట్ల ప్రతిభావంతంగా ఉపయోగించుకుంటారు.



**సమాచారపేటిక తెరుద్దాం:**

అంతర్జాలం ద్వారా ప్రామాణికము, యదార్థము అయిన అదనపు సమాచారాన్ని గ్రహించడం, సందర్భానుసారంగా ఉపయోగించడం నేర్చుకుంటారు.



**నిత్యజీవితంలో భాషోపయోగం:**

గోడ పత్రికలు, సూచనా ఫలకాలు చదవడం, ఉత్తరాలు రాయటం మొదలగునవి భాషా కౌశల్యాలు పెంపొందుటకు ఆయా సందర్భాలలో నిత్యజీవితంలో ఉపయోగించుకొనుటకు ఇవ్వబడ్డాయి.




**సమీక్ష:**

తాము చదివిన కథను/సమాచారాన్ని సంఘటనలు, పాత్రల స్వభావం, చిత్రాలు, భాష మొదలగు అంశాల దృష్ట్యా సమంజసంగా ఉన్నవా, లేవా అని సమీక్ష చేస్తారు. తమ అభిప్రాయాలను వ్యక్తీకరిస్తారు.

**ప్రవాహ/అనుసంధాన ఆకృతులు: (ఫ్లోచార్ట్/వెబ్)**

అంచెలంచెలుగా సమాచారాన్ని విస్తరించడం, ఒక అంశానికి వివిధ అంశాలతో గల సంబంధాన్ని తెలిసికొని విస్తరింపజేయడం మొదలగునవి నేర్చుకోవడం వీటి ప్రధాన ఉద్దేశ్యం.





# విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠం/గేయం | కవి/రచయిత | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | జాతీయ జెండా | శ్రీ గురజాడ రాఘవశర్మ | 1 |
| 2. | గాడిద తెలివి | శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి | 5 |
| 3. | ఆత్మకథ | | 11 |
| 4. | స్నేహగీతి | డా॥ దాశరథి | 17 |
| 5. | జాబు | | 21 |
| * | రైలు ప్రయాణం – నియమాలు | | 24 |
| 6. | డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ | | 26 |
| 7. | పొదుపు చేద్దాం | డా॥ వడ్డేపల్లి కృష్ణ | 29 |
| 8. | వినాయక చవితి | | 33 |
| * | మరమరాల పులిహోర | | 40 |
| 9. | చిన్నారి చుస్కిట్ | | 41 |
| 10. | పర్యావరణ పరిరక్షణ | శ్రీ బొడ్డు శంకర్ | 47 |
| * | ఇంటికోచెట్టు – ఊరికో వనం (హరితసైన్యం) | | 51 |
| 11. | ఆ ఏనుగే కావాలి | | 52 |
| * | ఉల్లి లొల్లి | శ్రీ పెండెం జగదీశ్వర్ | 58 |
| 12. | రాణి రుద్రమదేవి | | 60 |
| 13. | ప్రకృతి వైపరీత్యాలు | | 65 |
| * | సాహసబాలుడు | | 73 |
| 14. | మంచిమాటలు | శ్రీ గండూరి లక్ష్మీనారాయణ, కీ.శే. బద్ది నాగేశ్వరరావు | 74 |
| 15. | స్వేచ్ఛ | శ్రీమతి సి. వరలక్ష్మి | 78 |
| 16. | పరమవీర చక్ర | | 83 |
| 17. | గాడిచర్ల హరిసర్వోత్తమరావు | కీ.శే. జానమద్ది హనుమచ్ఛాస్త్రి | 86 |
| 18. | అర్హత | శ్రీ కె. శ్రీమన్నారాయణ | 90 |
| 19. | బుద్ధి హీనత | శ్రీ దూబగుంట నారాయణ కవి | 96 |
| * | లఘునిఘంటువు | | 101 |
| * | వ్యాకరణం | | 103 |

# 1 జాతీయ జెండా

– శ్రీ గురజాడ రాఘవశర్మ

**నేపథ్యం:**



సమాచార పేటిక తెరుద్దాం.

- భారత జాతీయ జెండా – పింగళి వెంకయ్య పాత్ర.
- మొదట చరఖాతో – తరువాత అశోక చక్రంతో
- భారత జాతీయ జెండా............ తారీఖు నుండి ఎగురవేయబడుచున్నది.

అంతర్జాలం (ఇంటర్‌నెట్) నుండి ప్రామాణికమైన సమాచారం సేకరిద్దాం.
జెండాను గురించి తెలుసుకుందాం.




విహరింపనిమ్మా ! విహరింపనిమ్మా !
స్వాతంత్ర్య విను వీధి జాతీయ జెండా ! ॥ విహ ॥

విశ్వవిఖ్యాతిగా – విజయనాదాలతో
విశ్వమోహనముగా – వెలిసిన జెండా
వీర భారతజాతి – వెలిగిన జెండా ! ॥ విహ ॥



మూడు రంగులతోడి – ముచ్చట గూడి
తోడు నీడయి – ధర్మచక్రమ్ము కూడి
క్రీడించనీయండి – ప్రియమైన జెండా ! ॥ విహ ॥

సాహసత్యాగాలు – శాంతి సత్యాలు
ఆత్మవిశ్వాసాలు – ఔదార్యభావాలు
చక్కగా పాలించు జాతీయ జెండా ! ॥ విహ ॥



సేతు శీతాచల స్థిర భరత జాతి
ఖ్యాతి నిల్పిన యట్టి జాతీయ జెండా
స్వాతంత్ర్య భారత జాతీయ జెండా!

విహరింపనిమ్మా ! విహరింపనిమ్మా !
స్వాతంత్ర్య విను వీధి జాతీయ జెండా !

"ఏ దేశమేగినా ఎందు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని"

రాయప్రోలు సుబ్బారావు

## I. వినండి-సంభాషించండి.

1) జాతీయ జెండా ఏయే సందర్భాలలో ఎగురవేస్తారు ?
2) మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు లభించింది?
3) ఆంగ్లేయుల నెదిరించి పోరాడిన కొందరు దేశ నాయకుల గురించి చెప్పండి.

## II. పదజాలం పెంపొందించుకుందాం.

వినువీధి = ఆకాశమార్గం; నాదము = ధ్వని;
మోహనముగా = అందముగా;
వెలిసిన = ప్రకాశించిన; క్రీడించు = ఆడు;
శీతాచలము = మంచుకొండ

**భావము తెలుసుకుందాం:**

మన జాతీయ జెండాను స్వాతంత్ర్యము అనెడి ఆకాశవీధిలో విహరింపనీయండి. మనం సాధించిన విజయం ప్రపంచానికి తెలియునట్లు ఈ జెండా అందంగా రూపొందినది.
మూడు రంగులతో ముచ్చటైనదీ జెండా. సాహసము, త్యాగము, శాంతి, సత్యము, ఆత్మవిశ్వాసము, ఔదార్యభావము కలిగిన మనలను చక్కగా పాలించునట్టిదీ జాతీయ జెండా. హిందూ మహాసముద్రం నుండి హిమగిరి వరకు స్థిరమై నిలచిన భారత జాతి పేరు ప్రఖ్యాతులను నిల్పిన జెండా మన స్వతంత్ర భారత జాతీయ జెండా. దీనిని వినువీధియందు విహరింపనిమ్ము.

## III. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) సమాధానాలు రాయండి.

1) జెండా ఎట్లు వెలిసెనని కవి తెలిపెను ?
2) మూడు రంగులకు తోడునీడగా జెండాలో నిలిచినదేది ?
3) భారతజాతి ఎచటనుండి ఎచటివరకు స్థిరత్వాన్ని పొందినది ?

ఆ) ఖాళీలను పూరించండి.

1) స్వాతంత్ర్య ___________ జాతీయ జెండా.
2) ఆత్మవిశ్వాసాలు ___________ భావాలు.
3) సేతుశీతాచల ___________ భరత జాతి.

**IV. భాషావగాహన**

జతపరచండి :

1) శాంతియును, సత్యమును   అ) సాహసత్యాగాలు
2) సాహసమును, త్యాగమును   ఆ) శాంతి సత్యాలు

**V. సృజనాత్మకత :**

అ) మీ తోటి విద్యార్థితో చర్చించి క్రింది వాటిని గురించి 10-15 వాక్యాలు రాయండి.

1) మీ పాఠశాలలో జరుపుకున్న స్వాతంత్ర్య దినోత్సవం.
2) మన జెండా విశిష్టత.
3) స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న తెలుగువారు.

ఆ) మీకు తెలిసిన ఒక దేశభక్తి గేయాన్ని రాయండి.

**VI. నీకివి తెలుసా!**

1) కాషాయరంగు - ధైర్యానికిప్రతీక
2) తెలుపు - శాంతికి
3) ఆకుపచ్చ - పైరు పంటలకు

క్రియలు :

కింది వాక్యాలను చదవండి.

| | |
|---|---|
| అ) సీత పూలను కోసి<br>సీత పూలను కోసింది. | అ) రాముడు పాఠశాలకు వెళ్ళి<br>రాముడు పాఠశాలకు వెళ్ళాడు. |

ఉపా : గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలు?

రమణి : క్రియలు

ఉపా : 'కోసి, కోసింది; వెళ్ళి, వెళ్ళాడు' - ఈ క్రియాపదాలలో భేదం ఏంటి.

వాసు : 'కోసి, వెళ్ళి' అనే క్రియా పదాలు వాక్యం యొక్క పూర్తి అర్థం ఇవ్వడంలేదు. 'కోసింది, వెళ్ళాడు,' అనే క్రియా పదాలు వాక్యం యొక్క పూర్తి అర్థాన్ని ఇస్తున్నాయి.

ఉపా : 'కోసి, వెళ్ళి, - ఈ రకమైన క్రియలను 'అసమాపక క్రియలు' అంటారు. 'కోసింది, వెళ్ళాడు', ఈ రకమైన క్రియలను 'సమాపక క్రియలు' అంటారు.

సమాసము :

మన జెండా మూడు రంగుల జెండా. అది సాహసత్యాగాలు, శాంతి సత్యాలకు నిలయము.

ఉపా: మూడు రంగులు, సాహసత్యాగాలు, శాంతి సత్యాలు - ఈ పదాలు ఏ విధంగా ఏర్పడ్డాయి.

వనజ : మూడగు రంగులు - మూడు రంగులు, సాహసమును, త్యాగమును - సాహసత్యాగాలు. శాంతియును, సత్యమును - శాంతిసత్యాలు - ఈ విధంగా రెండు పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడ్డాయి.

ఉపా : అటువంటి వాటిని సమాసము అంటారు. దీంట్లో మొదటి పదాన్ని పూర్వపదమని, రెండవ పదాన్ని ఉత్తరపదమని అంటారు. సమాసములో ఆ పదములకున్న ప్రాధాన్యతను బట్టి సమాసములు 4 విధములుగా విభజింపబడినవి. అవి **1) అవ్యయీభావ సమాసము 2) తత్పురుష సమాసము 3) ద్వంద్వ సమాసము 4) బహువ్రీహి సమాసము**

ఉ.సూ : జాతీయ దినోత్సవాల సందర్భంగా పరిసరాలలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించండి.

**జట్టుపని:**

**హస్తకళ – పూర్వ తయారీ:**

- ముందుగా మూడు కాగితపు లేదా గుడ్డ సంచులను తీసుకోవాలి.
- ఒక్కొక్క సంచిలో కింది వస్తువులను వుంచాలి.
  - ఒక కాషాయరంగుకాగితపు పట్టీ
  - ఒక ఆకుపచ్చరంగు కాగితపు పట్టీ
  - ఒక దీర్ఘ చతురస్రాకారపు తెల్లకాగితం
  - ఒక గుండ్రని నీలిరంగు అశోకచక్రం చిత్రించిన కాగితం
  - ఒక చిన్న కర్రపుల్ల
  - ఒక చిన్న జిగురుడబ్బా

**కృత్యం:**

విద్యార్థులను మూడు జట్లుగా చేయాలి. ఒక్కో జట్టుకు ఒక్కో సంచిని ఇవ్వాలి. జట్టులోని వారు సంచిలోని సామాగ్రితో ఒక ఆకారాన్ని తయారు చేయాలి. ఏ జట్టు ముందుగా ఆకారాన్ని తయారు చేస్తుందో ఆ జట్టు ఆకారాన్ని చేతిలో పట్టుకొని నిలబడాలి. దానికి సంబంధించిన ఒక నినాదాన్ని చెప్పాలి.

ఉదా. :- **జాతీయ జెండాకు జేజేలు**

ఈ కృత్యానికి మూడు నిమిషాలు సమయం మాత్రమే ఇవ్వబడిందని ప్రకటించాలి.


JU4I81



# ౨ గాడిద తెలివి

– శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి

నేపథ్యం :–



- చిత్రాలను చూసి కథలు చెప్పండి. • రెండు కథలకు గల భేదమేంటి ?
- పై కథల్లో చివరగా ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. • ఎలా చేయడం మేలు? • మీ సమస్యలను మీరు ఎలా పరిష్కరించుకుంటారు? **ప్రస్తుత పాఠ్యభాగములో గాడిద తన తెలివి తేటలతో ఏంచేసిందో చూద్దాం.**

అనగా అనగా ఒక ఊరు. ఆ ఊరిలో ఒక రైతు ఉన్నాడు. అతనికి ఒక గాడిద ఉంది. అది చాలా తెలివిగలది.

ఒక రోజు యజమాని గాడిదకు తిండి ఆలస్యంగా పెట్టాడు. గాడిదకు యజమాని మీద కోపం వచ్చింది. అది ఊరు విడిచి వెళ్ళిపోయింది. అలా పోయి పోయి ఒక అడవిలో ప్రవేశించింది.

గాడిదను ఒక సింహం చూసింది. దానికి చాలా ఆకలిగా ఉంది. గాడిదను ఇంతకుముందు ఎప్పుడు చూడలేదు. దాని బలం గురించి సింహానికి తెలియదు. ఎదురుగా నిలబడ్డ సింహాన్ని చూడగానే గాడిదకు చాలా భయం వేసింది.



''ఎవరు నువ్వు'' సింహం గర్జించింది. నేను సింహాలకు రాజును అంది గాడిద. ''సింహాల రాజువా?'' ''అయితే నాతో స్నేహం చేస్తావా?'' అడిగింది సింహం. ఓ అలాగే పద అంటూ గాడిద, సింహం నడక సాగించాయి. దారిలో ఒక చిన్న కాలువ అడ్డం వచ్చింది. సింహం గబగబా కాలువ దాటింది. గాడిద ఆలస్యంగా ఒడ్డు చేరింది. సింహానికి గాడిద మీద అనుమానం వచ్చింది. ''ఇంత ఆలస్యం అయిందేం?'' అని అడిగింది సింహం. ''మొసలి పిల్ల ఒకటి నాతోక పట్టుకుంది. దాన్ని ఒడ్డుకు లాక్కురావాలని అనుకున్నాను. కాని ఆలస్యం అవడంవల్ల వదిలేశాను'' అంది గాడిద.

సింహం, గాడిద ముందుకు నడుస్తున్నాయి. నడవగా నడవగా ఒక గోడ వచ్చింది. సింహం ఒక్క సారిగా గోడ అవతలికి దూకేసింది. గాడిద ప్రయత్నించింది. గోడ మీద అడ్డంగా పడిపోయింది. ''దూకలేవా?'' సింహం అడిగింది. ''ఎందుకు దూకలేనూ?'' అంది గాడిద. ''మరి అలా గోడ మీద వేలాడుతున్నావేం?'' ''ముందు భాగం బరువు ఎక్కువో, వెనుకభాగం బరువు ఎక్కువో చూసుకుంటున్నాను. నీది ఒట్టి మట్టి బుర్ర. ఈ మాత్రం కూడా తెలుసుకోలేవు'' అంది గాడిద. అతి కష్టం మీద గోడ మీద నుంచి దూకింది. దాదాపు కింద పడిపోయింది. ''నీకు బలం లేదు. నీవు సింహాలకు రాజువు కాదు. నిన్ను చంపి తినేస్తాను'' అంది సింహం. ''నన్ను చంపి తింటావా? అంత బలవంతుడివి అనుకుంటున్నావా? సరే! రా! నేను తయారు'' అంటూ నేల మీద వెనుక కాళ్ళు దువ్వింది గాడిద.

''ఎందుకైనా మంచిది. దీని బలం ఎంతో ముందు తెలుసుకోవాలి'' అనుకుంది సింహం.


''ఈ గోడను నేను పడగొడతాను!'' అంది సింహం. ''నాకు ఈ గోడ ఒక లెక్క కాదు. ఇంతకంటే పెద్ద పెద్ద గోడలే పడగొట్టాను'' అంది గాడిద. ''అయితే పడగొట్టు'' అంది సింహం. ''పందెం పెట్టింది నీవు. ముందు నీవే ప్రయత్నించు'' అంది గాడిద.


సింహానికి రోషం వచ్చింది. పంజాలు విప్పింది. గోడకేసి కొట్టసాగింది. గోళ్ళతో సున్నం గీరింది. సింహం గోళ్ళు విరిగిపోయాయి. పంజాలు చిట్లి రక్తం కారసాగింది. బాధతో సింహం కూలబడిపోయింది.

గాడిద సింహం అవస్థ చూసి నవ్వింది. గోడను చూసింది. సున్నం రాలిపోయి ఇటుకలు కనిపిస్తున్నాయి. వెనక్కు తిరిగి కాళ్ళు విసిరింది బలంగా. ఇటుకలు జలజలా రాలి పోయాయి.

''ఒక్క దెబ్బతో పడేశాను చూడు. నీవు చేతులతో చెయ్యలేని పనిని నేను కాళ్ళతో చేసేశాను. ఇప్పుడు తెలిసిందా నా బలం ఎంతో?''

''నిజంగా నీవు సింహాల రాజువే. వెళదాం





పద!" అంది సింహం. "ఎక్కడికి?" "అని అడిగింది గాడిద. మా వాళ్ళ దగ్గరకు, ఈ రోజు నుంచి నీవు మా రాజువు" అంది సింహం.

"నేను మీ రాజును. మీ వాళ్ళే వచ్చి నన్ను ఆహ్వానించి తీసుకెళ్ళాలి" అంది గర్వంగా గాడిద.

"అలాగే రాజా! నేను ఇప్పుడే వాళ్ళనందరినీ పిలుచుకువస్తాను" అని సింహం వెళ్ళి పోయింది.

సింహం వెళ్ళగానే గాడిద పరుగు లంకించుకుంది. యజమాని ఇంటి ముందుకు వచ్చి 'బ్రతుకు జీవుడా' అని పడిపోయింది.

**"దేహబలం కంటే బుద్ధిబలం గొప్పది."**

## I. వినండి-సంభాషించండి.

1) అడవి జంతువుల పేర్లను కొన్నింటిని చెప్పండి.

2) పెంపుడు జంతువులు అని వేటిని అంటారు?

3) మీ ఇంట్లో పెంపుడు జంతువులేవైనా ఉన్నాయా?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) సరైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1) అడవిలో గాడిద స్నేహాన్ని కోరిన జంతువు.

(అ) పులి (ఆ) సింహం

(ఇ) ఏనుగు (ఈ) జింక

2) గాడిద అడ్డంగా పడిపోయినది.

(అ) కాలువలో (ఆ) చెఱువులో

(ఇ) గోడమీద (ఈ) రోడ్డుమీద

3) గాడిద వెనక్కి తిరిగి కాళ్ళు విసిరితే రాలినవి.

(అ) ఆకులు (ఆ) సున్నము

(ఇ) పండ్లు (ఈ) ఇటుకలు

### ఆ) సమాధానాలు రాయండి.

1) గాడిదకు యజమాని మీద కోపం ఎందుకు వచ్చింది?

2) సింహానిది మట్టి బుఱ్ఱ అని గాడిద ఎందుకు అన్నది?

3) సింహం ఎందుకు బాధతో కూలబడింది?

4) గాడిద తిరిగి తన యజమాని ఇంటికి ఎందుకు చేరుకుంది?

### ఇ) ఎవరు, ఎవరితో అనిరి.

1) నన్ను చంపి తింటావా?

2) ఈ గోడను నేను పడగొడతాను.

3) పందెం పెట్టింది నీవు.

## III. భాషావగాహన

### అ) సొంత వాక్యాల్లో ఉపయోగించండి.

(1) కాలుదువ్వుట (2) జలజలా రాలు
(3) ఆహ్వానించు (4) పరుగులంకించుకొనుట

### ఆ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) యజమాని గాడిదకు తిండి ఆలస్యంగా పెట్టాడు.
2) గోడ మీద నుంచి దూకింది.
3) సింహం అవతలకు దూకేసింది.

### ఇ) కింది వాక్యాలను చదివి సమాస పదాలను రాయండి.

ఉదా. తల్లిదండ్రులను గౌరవించవలెను = తల్లిదండ్రులు

1) అక్క బజారు వెళ్ళి కూరగాయలు తెచ్చింది.
2) భారతీయులందరు అన్నదమ్ముల వలె మెలగాలి.
3) రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట వెళ్ళిరి.
4) కాళ్ళు చేతులు కడుక్కొని భోజనం చేయాలి.

### ఈ) గీతగీసిన ప్రత్యయాలు ఏ విభక్తులకు చెందినవో రాయండి.

1) దాని బలం గురించి సింహానికి తెలియదు.
2) నాతో స్నేహం చేస్తావా?
3) ఈ గోడను నేను పడగొడతాను.

### ఉ) సకర్మక, అకర్మక వాక్యాలు గుర్తించండి.

1) గాడిద చాలా తెలివైనది.
2) సింహం గాడిదను ప్రశ్నించింది.
3) గాడిద సింహం అవస్థ చూసి నవ్వింది.

### ఊ) నానార్థములు :-

1) బలం = వాసన, సత్తువ, సేన.
2) రాజు = ప్రభువు, క్షత్రియుడు, యక్షుడు, ఇంద్రుడు, చంద్రుడు.

### ఎ) కింది పదాలకు వ్యతిరేక పదాలను పాఠ్య భాగం నుండి గుర్తించి రాయండి.

1) తొందరగా X ____ 4) బలహీనుడు X ____
2) తెలుసు X ____ 5) వచ్చుట X ____
3) తేలిక X ____ 6) ముందుకు X ____

## IV. చెప్పుకోండి చూద్దాం :

1) చదువు నేర్పునతడు: గురువు
2) తటాకానికి మరోపేరు : __రువు
3) అధికంగా తింటే పెరిగేది: __రువు
4) చెట్టుకు మరోపేరు: __రువు
5) ఇది వేస్తే పంటలకు బలం: __రువు
6) అప్పుకు మరోపేరు: __రువు
7) చెడ్డపని చేస్తే పోయేది: __రువు
8) అనావృష్టి వలన వచ్చేది: __రువు

## V. సృజనాత్మకత :-

**1) పాఠ్యాంశములో వచ్చిన కొత్త పదాలను రాసి స్పష్టంగా, బిగ్గరగా పలకండి. పాఠంలో ఆ పదాలున్న వాక్యాలు తిరిగి రాయండి.**


ప్రవేశించుట, ఆలస్యము, ప్రయత్నించు, రోషం, పంజా, రక్తం, జలజలారాలుట, గర్వము, ఆహ్వానించు, పరుగులంకించు కొనుట.

**2) కింది జాతీయాలనుపయోగించి గాడిద తెలివి పాఠాన్ని మీ సొంత మాటలలో చెప్పండి.**

1) అరికాలి మంట నెత్తికెక్కింది.
2) కాకులు దూరని కారడవి.
3) గుండె రాయి చేసుకొని.
4) కాలికి బుద్ధి చెప్పు.


**3) కింది అనుసంధాన ఆకృతి అల్లిక (వెబ్) ఆధారంగా పరిచ్ఛేదం రాయండి.**

ఉదా : ఏనుగు



ఏనుగు మిక్కిలి పెద్ద జంతువు. ఇది అరణ్యాలలో నివసిస్తుంది. ఆకులు, పండ్లు తింటుంది. ఏనుగు చెవులు చేటలవలె ఉంటాయి. ఏనుగు పిల్లను 'గున్న' అంటారు. ఏనుగును నడిపేవాడిని 'మావటి'వాడు అంటారు.

**1) జంటలుగా ఏర్పడి కింది అనుసంధాన ఆకృతి ఆధారంగా (సింహాన్ని గురించి) పరిచ్ఛేదాన్ని రాయండి. కానీ ఒకరు వాక్యంలో కొంత భాగం రాస్తే రెండో వారు దాన్ని పూరించాలి.**






**4) సమీక్ష**

- పాఠానికున్న శీర్షిక తగినట్లుగా ఉన్నదా? లేకుంటే మీరేమైనా సూచించగలరా?
- కథలోని సంఘటనలు క్రమబద్ధంగా ఉన్నాయా?
- కథ సహజంగా ఉన్నదా?
- కథలోని పాత్రల స్వభావం ఆయాపాత్రలకు తగినట్లుగా ఉన్నదా?
- పాఠంలోని చిత్రాలు తగిన విధంగా చిత్రించబడ్డాయా?
- కథలోని భాష మీ తరగతిలోని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉన్నదా?
- పై విషయాలన్నీ మీ జట్టులోని వారితో కూలంకషంగా చర్చించి ఆ పాఠానికి సమీక్షరాయండి.

**సంశ్లిష్టవాక్యము :-**

ఉపా: రాము! రమా ! మీరు కింది వాక్యాలను చదవండి.

1) నీవు పాలు తాగి పడుకో

2) నీవు పూలు కోసి, దండ గుచ్చి, దేవుని పటానికి వెయ్యి.

రాము : నీవు పాలు తాగి పడుకో.

రమ : నీవు పూలు కోసి, దండగుచ్చి, దేవుని పటానికి వెయ్యి.

ఉపా : లతా! మొదటి వాక్యంలోని, సమాపక, అసమాపక క్రియ లేవి?

లత : "పాలు తాగి" అన్నది అసమాపక క్రియ. పడుకో - సమాపక క్రియ

ఉపా : సరిగా చెప్పావు. రాధా! నువ్వు చెప్పు. రెండవ వాక్యంలోని సమాపక, అసమాపక క్రియలు ఏవి?

రాధ : పూలు కోసి, దండ గుచ్చి - అసమాపక క్రియ. పటానికి వెయ్యి - సమాపక క్రియ

ఉపా : అవును. వాక్యం సమాపక క్రియతోనే పూర్తి అవుతుంది. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అసమాపక క్రియలు వుండి ఒక సమాపక క్రియతో వాక్యం పూర్తి అర్థాన్ని ఇచ్చినట్లైతే దానిని సంశ్లిష్ట వాక్యం అంటారు.

**కింది వాక్యాలు సామాన్య, సంయుక్త, సంశ్లిష్ట వాక్యములలో ఏరకమునకు చెందినవో రాయండి.**

ఉపా : 1. నేను ఉద్యానవనమునకు వెళ్ళి, పూలు కోసితిని.

2. వేణు పాఠము చదివి నిద్రించెను.

3. నాకు ఈ గోడ ఒక లెక్క కాదు ఇంత కంటే పెద్ద గోడలే పడగొట్టాను.

**విభక్తి ప్రత్యయములు:**

వాక్యములోని పదములకు పరస్పర సంబంధము కలిగించునవి విభక్తులు. ఆ విభక్తులను తెలుపునవి ప్రత్యయములు.

| ప్రత్యయములు | విభక్తులు |
|---|---|
| డు, ము, వు, లు | ప్రథమా విభక్తి |
| నిన్, నున్, లన్, కూర్చి, గురించి | ద్వితీయా విభక్తి |
| చేతన్, చేన్, తోడన్, తోన్ | తృతీయా విభక్తి |
| కొఱకున్, కై | చతుర్థీ విభక్తి |
| వలనన్, కంటెన్, పట్టి | పంచమీ విభక్తి |
| కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ | షష్ఠీ విభక్తి |
| అందున్, నన్ | సప్తమీ విభక్తి |
| ఓ, ఓయి, ఓరి, ఓసి. | సంబోధన ప్రథమా విభక్తి |

**జట్టుపని**

- ముందుగా నాలుగు పాత్రలలో నీటిని పోసి వాటిని వరుసగా కాస్త ఎడమెడంగా ఉంచాలి.
- వాటికి ఎదురుగా నాలుగు/ఐదు ఖాళీ గాజుగ్లాసులను కాస్త ఎడమెడంగా ఉంచాలి.
- విద్యార్థులను నాలుగు జట్లుగా చేసి పాత్రలు – గాజుగ్లాసులు మధ్య వరుసలలో నిలబెట్టాలి.
- ప్రతి ఒక్క విద్యార్థికి ఒక చిన్న సీసా మూతను ఇవ్వాలి.
- ప్రతి జట్టులో నీటి పాత్రకు దగ్గర గల విద్యార్థులు ముందుగా తమ వద్దనున్న మూతతో నీటిని ముంచి చిందకుండా తమ జట్టులోని పక్క విద్యార్థి ఖాళీమూతలో పోయాలి. ఆ విద్యార్థి/విద్యార్థిని తన పక్క విద్యార్థి మూతలోపోయాలి. అలా గొలుసులా పక్కవారి మూతలో పోస్తూ చివరనున్నవారు మూతలోని నీటిని గాజుగ్లాసులోపోయాలి.
- నీటిని చిందకుండా జాగ్రత్తగా పోస్తూ గాజుగ్లాసులో ఎక్కువ నీరు ఎవరు పోస్తారో ఆ జట్టును విజేతగా ప్రకటించాలి.



- **నేనివి నేర్చుకున్నా.**
- ఉపాయంతో అపాయాన్ని తప్పించుకోవచ్చు. • సమయస్ఫూర్తిగా మాట్లాడటం.
- ప్రమాదం సంభవించినపుడు కంగారు పడరాదు.

JUDE9N

# 3 ఆత్మకథ

**నేపథ్యం:**



చిత్రాలను పరిశీలిద్దాం – తెలుసుకుందాం.

- పై చిత్రాల్లో కరెన్సీ నోటు, పుస్తకం, చార్మినార్ తమ గురించి స్వయంగా మాట్లాడుకుంటే ఏమంటాయి? ఊహించి చెప్పండి.
- ఏదైనా వస్తువు, స్థలం, వ్యక్తి, స్మారకం మొదలగునవి తనను గురించి తానే చెప్పడాన్ని ఆత్మకథ అంటారు.




నేను భారతదేశములో గంగ, సింధు, బ్రహ్మపుత్ర జీవనదుల తరువాత పేర్కొనదగిన పెద్ద నదిని. నన్ను దక్షిణ గంగానది అని కూడా అభివర్ణిస్తారు. నేను ఏ నదినో నా పేరు చెప్పగలరా? ఆc.... మీరన్నట్లుగా నేను గోదావరి నదినే.

మీకు నా పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకోవాలని ఉందా? అయితే వినండి. నేను మహారాష్ట్రలోని నాసిక్ దగ్గర త్ర్యంబకంలో జన్మించాను. అక్కడ నుండి దక్షిణ మధ్య భారతదేశం నుంచి ప్రవహించి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించాను. ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశించి తూర్పు గోదావరి మరియు పశ్చిమ గోదావరి జిల్లాల మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో సంగమిస్తున్నాను. నా ఒడ్డున చాలా ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు మరియు పట్టణాలు ఉన్నాయి. వాటిలో నా జన్మ స్థలమైన త్ర్యంబకంలో (నాసిక్) త్ర్యంబకేశ్వర్ అనే పురాతన దేవాలయం ఉంది. ఇది శివుని పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటిగా వెలుగొందింది. అలాగే తెలంగాణ రాష్ట్రం భద్రాచలంలోని శ్రీ సీతారామస్వామి ఆలయం ప్రసిద్ధిగాంచినది. దీనిని రామదాసు అను భక్తుడు నిర్మించాడు. పన్నెండు సంవత్సరాల కొకమారు జరిగే పుష్కరాలు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జరుగుతాయి. దేశవిదేశాల నుండి భక్త జనం అక్కడికి విచ్చేసి నాలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు.

అంతేకాదు 1853వ సంవత్సరంలో సర్ ఆర్థర్ కాటన్ ఆధ్వర్యంలో ధవళేశ్వరం వద్ద నాపై ఆనకట్ట కట్టబడింది. తద్వారా ఈనాటికీ దాదాపుగా పది లక్షల ఎకరాల భూమికి సాగునీటిని సరఫరా చేస్తూ మీ అందరికి ఆహారాన్ని అందిస్తున్నాను. నా పరీవాహక ప్రాంతాలను మీరు పరిశుభ్రంగా ఉంచితే ఆరోగ్యకరమైన నీటిని అందించగలుగుతాను.


*సంగమించుట = కలియుట; వెలుగొందుట = ప్రసిద్ధిపొందుట; ఆచరించుట = చేయుట*



**భద్రాచలం : శ్రీ సీతారామ స్వామి దేవాలయం. (తెలంగాణ రాష్ట్రం)**

నా వరదలతో అప్పుడప్పుడు మిమ్మల్ని బాధిస్తూ ఉంటాను కూడా. క్షమించండి.

పాపికొండల మధ్య నా ప్రవాహం సరిగమపదనిసలతో సాగుతుంది. ఇందులో లాంచీ ప్రయాణం ఎంతో ఆహ్లాదాన్ని కల్గిస్తుంది. అక్కడ ప్రకృతి సౌందర్యానికి మారుపేరుగా నిలిచాను. నా అందచందాలను నేను చెప్పుకోవడం ఏంటీ! కీ.శే. అడవి బాపిరాజుగారు నా గురించి రాసిన గేయం చదవండి. మీకే తెలుస్తుంది.



ఉప్పొంగి పోయింది గోదావరి తాను
తెప్పున్న యెగసింది గోదావరి
కొండల్లో ఉరికింది కోనల్లు నిండింది
ఆకాశగంగతో హస్తాలు కలిపింది
ఉప్పొంగి పోయింది గోదావరి!!

అడవి చెట్లన్నీ జడలోన తురిమింది
ఊళ్ళుదండలు గుచ్చి మెళ్ళోన తాల్చింది
ఉప్పొంగి పోయింది గోదావరి!!

వడులలో సుడులలో గరువాల నదులలో
పరువళ్ళు త్రొక్కుతూ ప్రవహించి వచ్చింది
ఉప్పొంగి పోయింది గోదావరి!!

శంఖాలు పూరించి కిన్నెర్లు మీటించి
శంకరాభరణ రాగాలాప కంఠియై
ఉప్పొంగి పోయింది గోదావరి!!

నరమానవుడి పనులు శిరమొగ్గి వణికాయి
కరమెత్తి దీవించి కడలికే నడిచింది

ఉప్పొంగి పోయింది గోదావరి!!

*తెప్పున్న = వెంటనే; ఆలపించుట = పాడుట; కరము = చేయి.*

నాకొక పురాణచరిత కూడా ఉందండోయ్.

ఒకప్పుడు దేశంలో క్షామం ఏర్పడినపుడు గౌతమ మహర్షి తన తపస్సుతో శివుని మెప్పించి గంగను భూమి మీదకు తెప్పించాడు. ఆ గంగయే నేను. అందుకే నన్ను 'గౌతమి' అని కూడా అంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో ధవళేశ్వరం దగ్గర నేను ఏడుపాయలుగా చీలిపోయాను. ఈ పాయలు సప్తర్షుల పేర్లతో పిలువబడుతున్నాయి. అవి గౌతమి, వశిష్ఠ, వైనతేయ, ఆత్రేయ, భరద్వాజ, తుల్యభాగ మరియు కశ్యప. ఇందులో గౌతమి, వశిష్ఠ, వైనతేయలు మాత్రమే ప్రవహించే నదులు. మిగిలినవి అంతర్వాహినులు.

మహారాష్ట్రలో నేను ప్రవహించే జయకవాడి ప్రాంతంలో ఒక పక్షుల వలస కేంద్రం ఉంది. అంతేగాక నాపేర భారత నౌకాదళంవారి 'ఐ.ఎన్.ఎస్. గోదావరి' అనే నౌక కూడ ఉంది. నేను నిర్మలంగా ప్రవహిస్తూ సదా మీ సేవలో ఉండాలని కోరుకుంటున్నాను. నన్ను మీరు కలుషితం చేయకుండా కాపాడుకుంటూ ఉపయోగాన్ని పొందండి.

## నీటి కాలుష్యాన్ని అరికడదాం

### I. వినండి-సంభాషించండి.

1) మీకు తెలిసిన కొన్ని నదుల పేర్లు తెలపండి.
2) జీవనదులు అంటే ఏమిటి?
3) నదులలోని నీటిని నిలువ చేయుటకు ఏం చేస్తారు?
4) ఆత్మకథ అనగా ఏమి?
5) నదులు ఉప్పొంగినపుడు కలుగు నష్టాలేవి?

### II. చదవండి-ఆలోచించండి-రాయండి.

#### అ) సరైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1) దక్షిణ గంగానది అని పేరు కలది.
   (అ) కావేరి (ఆ) గోదావరి
   (ఇ) కృష్ణ (ఈ) గంగ

2) భద్రాచలంలో ఉన్న దేవుడు.
   (అ) ఈశ్వరుడు (ఆ) కృష్ణుడు
   (ఇ) రాముడు (ఈ) వేంకటేశ్వరుడు

3) గోదావరి నదిపై గేయం రాసిన కవి.
   (అ) అడవి బాపిరాజు (ఆ) రామరాజు
   (ఇ) కొమర్రాజు (ఈ) బూదరాజు

4) మహారాష్ట్రలో పక్షుల వలస కేంద్రం ఇక్కడ ఉన్నది.
   అ. జయకవాడి ఆ. బాలవాడి
   ఇ. కురుడ్‌వాడి ఈ. వాడి

#### ఆ) సమాధానాలు రాయండి.

1) గోదావరి నది ఎచట జన్మించినది?
2) పుష్కరాలు ఎన్ని సంవత్సరాల కొకసారి వస్తాయి?
3) గోదావరి నదిపై నిర్మించిన ఆనకట్ట ఏది?
4) త్ర్యంబకేశ్వర్ ఆలయాన్ని గురించి రాయండి.



5) "నేనే చెట్టునైతే", నేనే గొడుగునైతే అనే అంశాలను గురించి 10 వాక్యాలు రాయండి.

#### ఇ) ఖాళీలను పూరించండి.

1) గోదావరి నాసిక్ దగ్గర __________ లో జన్మించింది.

పాతకం- పాపము; అంతర్వాహిని = బయటకు కనిపించని ప్రవాహము

2) త్ర్యంబకంలో __________ అనే పురాతన దేవాలయం ఉంది.

3) __________ ఆధ్వర్యంలో ధవళేశ్వరం వద్ద ఆనకట్ట కట్టబడింది.

## III భాషావగాహన

### అ) సమాపక, అసమాపక క్రియలను గుర్తించి రాయండి.

1) నేను త్ర్యంబకంలో జన్మించాను.
2) భక్త జనం అక్కడికి విచ్చేసి.
3) మీ అందరికి ఆహారం అందిస్తున్నాను.

### ఆ) కింది వాక్యాలు సామాన్య, సంయుక్త వాక్యాలలో ఏ రకానికి చెందినవో రాయండి.

1) నా ఒడ్డున చాలా పుణ్యక్షేత్రాలున్నాయి.
2) భద్రాచలం, రాజమండ్రి ప్రసిద్ధిగాంచిన పుణ్యనగరులు.
3) నాకొక పురాణ చరిత కూడా ఉంది.

### ఇ) భాషాభాగాలలో సరైన సమాధానం గుర్తించి రాయండి.

1) మీ అందరికి ఆహారాన్ని అందిస్తున్నాను.
(అ) నామవాచకం (ఆ) సర్వనామం
(ఇ) క్రియ

2) శివుని మెప్పించి గంగను భూమిమీదకు తెప్పించాడు.
(అ) క్రియ (ఆ) అవ్యయం
(ఇ) నామవాచకం

3) అక్కడ ప్రకృతి సౌందర్యానికి మారుపేరుగా నిలిచాను.
(అ) సర్వనామం (ఆ) అవ్యయం
(ఇ) విశేషణం

### ఈ) పదాలను విడదీసి రాయండి.

(1) మీరన్నట్లు (2) జన్మస్థలమైన
(3) బాధిస్తుంటాను (4) శిరమొగ్గి

### ఉ) కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాయండి.

(1) దేశవిదేశాలు
(2) అన్నపానాలు
(3) అందచందాలు

### ఊ) నానార్థములు:-

(1) సంగమము = స్నేహము, సమీపించుట, నదులు కలియుచోటు.
(2) ప్రకృతి = ప్రాణి, పరమాత్మ, తల్లి

#### నామవాచక భేదాలు

ఒకనాడు కణ్వ మహర్షి తన శిష్యులతో కలిసి అరణ్యప్రాంతం గుండా ప్రయాణం చేస్తున్నారు. అప్పుడు ఒక పసిబిడ్డ ఏడుపు విని పించింది. దగ్గరగా వెళ్ళి చూశాడు. అక్కడ శాకుంత పక్షులచే ఎంతో ప్రేమగా సంరక్షింపబడుతున్న పాపను చూశారు. పాపను తమవెంట ఆశ్రమానికి తీసుకొని వచ్చారు. ఆ పాపకు శకుంతల అని మంచి పేరు పెట్టారు.

ఉపా : కింది తరగతిలో నామవాచకం గురించి మీరు తెలుసుకున్నారు. ఇప్పుడు పై గద్యంలోని 'శకుంతల, కణ్వుడు' అన్న పదాలు వేనిని తెలియజేస్తున్నాయి. క్రాంతి?

క్రాంతి: 'శకుంతల, కణ్వుడు' అన్న పదాలు పేర్లను తెలుపు తున్నాయి.

ఉపా : అవును క్రాంతి ఇలా పేర్లను తెలుపు నామవాచకములను 'సంజ్ఞా నామవాచకాలు' అంటారు. 'శిష్యులు, పక్షులు, బిడ్డ' అను పదాలు వేటికి సంబంధించినవో తెలుపగలరా?

లత : 'శిష్యులు, బిడ్డ, పక్షులు' అన్నపదాలు జాతికి సంబంధించినవి.

ఉపా : సరిగా చెప్పావు. ఇవి జాతికి సంబంధించినవి కనుక వీటిని 'జాతి నామవాచకాలు' అంటారు. అట్లే "ప్రేమ, మంచి" అన్న పదాలు దేనిని తెలియజేస్తున్నాయ్ వరుణ్.

వరుణ్: 'ప్రేమ, మంచి' అన్న పదాలు ఒక భావాన్ని తెలియజేస్తున్నాయి సర్.

ఉపా : అవును, బాగా చెప్పావు. ఇలా వ్యక్తుల, వస్తువుల గుణములను, భావములను తెలిపే పదాలను 'భావనామ వాచకాలు' అంటారు. అలాగే "ప్రయాణం చేయుట, వినుట, పెట్టుట" అన్న పదాలు దేనిని తెలియజేస్తున్నాయి? పీటర్.

పీటర్ : "ప్రయాణం చేయుట, వినుట, పెట్టుట" అన్నపదాలు క్రియలను తెలియజేస్తున్నాయి.

ఉపా : అవును, పీటర్ చక్కగా గ్రహించావు. ఇట్టి పదాలను క్రియానామవాచకాలు' అంటారు.

కింది పదాలు ఏ రకమునకు చెందిన నామవాచకములో రాయండి.

(1) ఎలుక (2) వెళ్ళుట (3) పుస్తకము (4) భయము (5) భరతుడు
(6) స్త్రీ (7) తెలుపు (8) నడక

## IV. సృజనాత్మకత

**జట్టుపని :-**

నదీ పరీవాహక ప్రాంతాలలోగల కొన్ని పుణ్యక్షేత్రాల చిత్రాలను సేకరించి ఆల్బమ్‌లో అంటించి వాటి గురించి ఐదేసి వాక్యాలు రాద్దాం.

JUNA8B

| నది | పుణ్యక్షేత్రం | విశేషాలు |
|---|---|---|
| 1. గోదావరి | బాసర | ఇచ్చట సరస్వతీదేవి ఆలయం కలదు. పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసం చేయించడం సంప్రదాయం |
| 2. గంగ | కాశీ | |
| 3. కృష్ణా | విజయవాడ | |

**ఉ.సూ :** స్పష్టమైన ఉచ్చారణ, స్వరంలో హెచ్చుతగ్గులు పాటిస్తూ ఇచ్చిన అంశాన్ని సొంత మాటలలో వ్యక్తపరిచే అవకాశం కల్పించండి.


# చీమ - పావురము

ఒక నది ఒడ్డున ఉన్న మర్రిచెట్టుపై ఒక పావురము ఉంది. దానికి నదిలోని నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న ఒక చీమ కనబడినది. 'ఆ చీమను ఎలాగయినా కాపాడాలి' అనుకున్నది పావురము.

వెంటనే ఒక మర్రి ఆకును కోసి చీమకు దగ్గరగా నీళ్ళలో వేసింది పావురము. ఆ ఆకుపై చీమ ఎక్కి కూర్చుంది. తేలుతున్న ఆ ఆకు ఒడ్డుకు చేరడంతో చీమ భూమిపైకి వచ్చింది. పావురమును చూసి అది చేసిన సహాయానికి తన ధన్యవాదాలను తెలియజేసింది చీమ.

చీమ కొంత దూరం ప్రయాణం చేస్తూ విల్లమ్ములతో అటువైపు వస్తున్న ఒక వేటగాణ్ణి చూసింది. ఆ వేటగాడు పక్షులకోసం నాలుగు వైపుల గాలించడం, చెట్టు కొమ్మపై కూర్చుని తినడంలో నిమగ్నమైన పావురాన్ని చూడటం చీమ కూడ గమనించింది.

ఒక్క క్షణంలో వేటగాడు చెట్టు వెనుక దాక్కొని బాణం ఎక్కు పెట్టి పావురానికి గురి పెట్టాడు. ఇది గమనించిన చీమ పరుగు పరుగున వేటగాడిని సమీపించింది. బాణం వదిలే సమయం చూసి వేటగాణ్ణి కుట్టింది. వేటగాడు బాధతో అరవగా బాణం గురి తప్పి దూసుకుంటూ వెళ్ళిపోయింది.



పావురము అక్కడి నుండి మరోచోటుకు ఎగిరిపోయింది. తాను ఎలా రక్షింపబడ్డానన్న సంగతి పావురానికి తెలియలేదు. కానీ చీమకు మాత్రం తాను పొందిన ఉపకారానికి ప్రత్యుపకారం చేసినందుకు సంతోషంగా ఉంది. మంచివారికి తెలియకుండానే ఉపకారం జరుగుతుంది.

### పై కథను చదివి, కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) 'చీమ వేటగాణ్ణి కుట్టింది –
ఈ వాక్యంలోని వాక్యాంగాలను రాయండి.

2) పావురము చీమ ప్రాణాలను
ఎలా రక్షించింది ?

3) పై కథను చదివి మీరు గ్రహించిన నీతిని
రాయండి.

4) కింది పదాలకు అర్థాలను రాయండి.

| | |
|---|---|
| (అ) గాలించుట | (ఆ) నిమగ్నమగుట |
| (ఇ) గమనించుట | (ఈ) ప్రత్యుపకారం |

**నేనిది నేర్చుకున్నా:**

- ఆనకట్టల ప్రాముఖ్యత.


# 4 స్నేహగీతి

– డా॥ దాశరథి


**నేపథ్యం:–**

• ఆడుకుందాం, ప్రశంసిద్దాం, ఆత్మవిశ్వాసం పెంచుకుందాం. ప్రతి విద్యార్థి / విద్యార్థిని వీపుపై ఒక కాగితాన్ని అతికించాలి. మిగితా విద్యార్థులు ఆ విద్యార్థి / విద్యార్థిని వీపు మీద కాగితంపైన ఆ విద్యార్థిలోని మంచిగుణాలు, నైపుణ్యాలు రాయాలి. అలా అందరూ అందరికి రాయాలి. చివరలో ఆ కాగితాన్ని తీసుకొని వారిలోని మంచిగుణాలు తెలుసుకోవాలి.

ఉదా : శ్రీనివాస్




**''సృష్టిలో తీయనిది స్నేహమే''. మరి ఆ స్నేహం విలువ గురించి దాశరథిగారు ఏం చెప్పారో తెలుసుకుందాం.**




1) తైలాలు లేకుండ వెలిగేటి దీపం
విద్యుత్తు లేకుండ వెలిగేటి దీపం
హృదయాలలో ఎపుడు నిలచేటి దీపం
నిజమైన దీపం మా స్నేహ దీపం
మనసులో దీపం, మలిపితే పాపం

2) వర్ణాలు, వర్గాలు వదిలితే స్నేహం
వేషాలు, రోషాలు మానితే స్నేహం
ప్రాణాల నర్పించ గలిగితే స్నేహం
కష్టాల నష్టాల నోర్చితే స్నేహం
మనసులో దీపం, మలిపితే పాపం



3) నిరుపేద అయితేమి? ఎవడైతె ఏమి?
అందాలు చందాలు లేకుంటె ఏమి?
నిన్ను కాచిన వాడె నిజమైన నేస్తం
మనసులో దీపం, మలిపితే పాపం

4) దోస్తిని మించింది లేదు లోకాన
రత్నాల కంటె అది మిన్న తూకాన
మిత్రుడే కావాలి సుఖమున, శోకాన
అతడు లేకున్నచో నరకమే కాన
మనసులో దీపం, మలిపితే పాపం



5) చీకట్లలో దారి చూపేది నేస్తం
కళ్ళు తలకెక్కితే దింపేది నేస్తం
మనలోని లోపాలు తెలిపేది నేస్తం
నిజమైన మనిషిగా నిలిపేది నేస్తం
మనసులో దీపం, మలిపితే పాపం

**సృష్టిలో తీయనిది స్నేహం**

## I. వినండి-సంభాషించండి.

1) స్నేహాన్ని గురించి చర్చించండి.
2) "కృష్ణుడు - కుచేలుడు" వీరి స్నేహాన్ని గురించి సంభాషించండి.

## II. పదజాలం పెంపొందించుకుందాం.

తైలం = చమురు, నూనె; వెలిసేటి = వెలిగేటి;
మలుపు = ఆర్పు; రోషం = కోపం;
ఓర్చిన = సహించిన; అర్పించు = ఇచ్చు;
కాచినవాడు = కాపాడినవాడు; దోస్తి = స్నేహం;
కళ్ళు తలకెక్కితే = మిక్కిలి గర్వించిన;
దింపేది = తగ్గించేది; లోపాలు = తప్పులు

## III. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) కింది వాక్యాలను చదివి అంగీకరించేది/లేనిది ✓ మార్కుచేయండి.

| వాక్యము | అంగీకరిస్తాను | వ్యతిరేకిస్తాను |
|---|---|---|
| 1) తైలం లేకుండా దీపం వెలుగును | | ✓ |
| 2) స్నేహానికి ఆడ, మగ భేదం లేదు. | | |
| 3) స్నేహితునికి అవసరమొచ్చినపుడు సహాయపడాలి. | | |
| 4) స్నేహానికి గొప్ప బీద తారతమ్యం చూడాలి. | | |
| 5) సుఖాన్ని దుఃఖాన్ని పంచు కొన్నవాడే నిజమైన మిత్రుడు. | | |

### ఆ) సమాధానాలు రాయండి.

1) నిజమైన దీపం ఏది?
2) వేటిని వదిలితే స్నేహం ఏర్పడుతుంది?
3) స్నేహాన్ని ఎలా ఏర్పరచుకోవచ్చు?
4) నేస్తం చేసే పనులేవి?
5) పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదివి మిత్రులసాయంతో పద్యంలోని ప్రాస పదాలు రాయండి.

ఉదా: <u>వెలిగేటి</u> - <u>నిలిచేటి</u>

### ఇ) ఖాళీలను పూరించండి.

1) మనసులో దీపం ____________ పాపం.
2) ____________ మించినది లేదు లోకాన.
3) నిజమైన ____________ నిలిపేది నేస్తం.

## IV భాషావగాహన.

### అ) సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

(1) ప్రాణాలనర్పించుట (2) కళ్ళు తలకెక్కుట
(3) దారిచూపు

### ఆ) క్రింది అర్థానికి సరిపడే గేయంలోని పంక్తులను తెలపండి.

ఉదా : రత్నాలకంటే విలువైనది స్నేహం - రత్నాల కంటె అది మిన్నతూకాన

1) గర్వం తలకెక్కితే తొలగించేవాడు మిత్రుడు
2) మనసులోని స్నేహదీపాన్ని ఆర్పితే పాపము

### ఇ) నానార్థములు:-

1) ప్రాణము = గాలి, బలము, ఆయువు.
2) శోకము = శిఖరము, కరుణరసం, దుఃఖము.

### ఈ) సకర్మక, అకర్మక వాక్యాలు గుర్తించండి.

1) స్నేహదీపాన్ని వెలిగించండి.
2) నిజమైన నేస్తం రక్షిస్తాడు.
3) నేస్తం చీకటిలో దారిచూపుతుంది.

## V. సృజనాత్మకత

1) 'దీపం' మీద గేయం రాయండి.

కాంతి నిచ్చేది దీపం
దోవ చూపేది దీపం
____________
____________
____________

2. సామెత తెలుసుకుందాం/ఉపయోగిద్దాం.
"దీపమున్నపుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి."
ఈ సామెత సమయపాలనను గురించి తెలియచేస్తుంది. సమయాన్ని వృధా చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని ఈ సామెతకు అర్థం.

మరికొన్ని సామెతలను, వాటి అర్థాలను రాయండి.

3. కింది అంశాల ఆధారంగా కథను పూర్తి చేయండి.

ఒక అడవిలో కాకి, జింక స్నేహంగా ______ ఒకనాడు రైతు తన ______ పాడు చేస్తున్న జింక కోసం ______ వేసి ఉంచాడు. జింక ఆ వలలో చిక్కుకుంది. కాకి ______ కొరకు వెదుకుతూ అడవి అంతా తిరుగుతుంది. కాకి వలలో చిక్కిన జింకను చూసి దానికొక ______ చెప్పింది. రైతు వచ్చినప్పుడు నీవు చనిపోయినట్లు ______ ఉండు. అతను వలతీయగానే నేను ______ అని అరుస్తాను. అది వినగానే నీవు ______ అంది. జింక అలా ______ కాకి సాయంతో ______ నుంచి బయట పడింది. (కాకా, ఉపాయం, పడి, నటించి, పరిగెత్తు, అపాయం, ఉండేవి, వల, పొలం, జింక)

- **నేనివి నేర్చుకున్నా:**
  1) స్నేహం గొప్పదనం.
  2) మంచి మిత్రుని లక్షణం.

**ఉకారసంధి :-**

**కింది పదాన్ని పరిశీలించండి.**

**రాముడతడు**

ఉపా : తరుణ్ '**రాముడతడు**' అన్న పదము ఎన్ని పదాల కలయిక?
తరుణ్ : రెండు పదాలు
ఉపా : అవి ఏమిటో చెప్పగలవా?
తరుణ్ : రాముడు – అతడు
ఉపా : రాముడు అన్నది మొదటి పదం కదా. దీన్ని వ్యాకరణ భాషలో "**పూర్వపదం**" అంటారు.
కమల : సర్! మరి రెండవ పదాన్ని ఏమంటారు?
ఉపా : రెండవ పదాన్ని "**పరపదం**" అని అంటారు.
కరుణా! ఇప్పుడు నువ్వు చెప్పు. రాముడు అనే పదంలోని చివరి అచ్చు ఏది?
కరుణ : 'డు'లోని అచ్చు 'డ్ + ఉ = డు' కనుక రాముడులోని చివరి అచ్చు 'ఉ'.
ఉపా : అవును సరిగా చెప్పావు. ఈ పూర్వపదంలోని చివరి అచ్చు 'ఉ' కారం. దీన్ని పూర్వస్వరము అంటారు. మరి రెండవ పదంలోని మొదటి అచ్చు ఏది? సరితా!
సరిత : రెండవ పదంలోని మొదటి అచ్చు 'అ'
ఉపా : దీనిని "పరస్వరము" అంటారు. రెండు పదాలు కలసి ఒకటిగా ఏర్పడునపుడు పూర్వపదంలోని 'ఉకారం తొలగిపోయి, రెండవ పదంలోని 'అ' కారంతో కలుస్తుంది.
రాముడు + అతడు = రాముడ్ + ఉ + అతడు 'డ్' తర్వాత 'ఉ' కారం లోపించి రాముడ్ + అతడు = రాముడతడు అను రూపం ఏర్పడుతుంది. ఇలా 'ఉ' కారం తరువాత స్వరం ఉన్నట్లయితే సంధి తప్పక జరుగుతుంది. దీనిలో 'ఉ' కారం లోపిస్తున్నది. కనుక ఉకారసంధి లేక ఉత్వ సంధి అంటారు.
సూత్రము : ఉత్తునకు అచ్చుపరమగునపుడు సంధియగు.
కింది పదాలను విడదీసి రాయండి.
**1) అవమానమేల** **2) అనుమానమేల**

ఉ.సూ : ఇదే పద్ధతిలో అన్ని రకాల సంధులు, సమాసాలు, విద్యార్థుల నుండి జవాబులను రాబట్టి వారికి ఆయా సూత్రములను తులనాత్మకంగా వివరించాలి.

# 5 జాబు

నేపథ్యం



కావేరి,
ఇంటి నెం : 1009,
శివాలయం రోడ్,
అంబర్‌నాథ్ (తూ),
ఠాణే (జిల్లా),
తేది :

ప్రియమైన మిత్రురాలు శ్వేతకి,

నీవు రాసిన ఉత్తరం చేరింది. తిరిగి వెంటనే జాబు రాయలేకపోయాను. కారణం మా పాఠశాల నుండి విహారయాత్రకై సోలాపూర్ వెళ్ళి వచ్చాను. అక్కడి విశేషాలు నీతో పంచుకోవాలని ఈ ఉత్తరం రాస్తున్నాను.

మా పాఠశాలలోని ఉపాధ్యాయులు, మా తరగతి ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరం కలిసి దాదాపు 250 మంది దాకా సోలాపూర్‌ను సందర్శించడానికి వెళ్ళాము. మహారాష్ట్రలోని సోలాపూర్ పట్టణము విభిన్న భాషలకు, సంస్కృతులకు నిలయము. ఆ పట్టణంలో మొఘలాయి చక్రవర్తుల కాలం నాటి కోటను (బూయీ కిల్లా) చూశాము. దానికి సమీపంలోనే శ్రీ సిద్ధేశ్వర దేవాలయం ఉంది. ఇది సరస్సు మధ్య చాలా అందంగా నిర్మించబడినది. సోలాపూర్ పట్టణానికి స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రత్యేక స్థానం వుంది. కాబట్టి దీనిని 'అమరవీరుల పట్టణం' అని పిలుస్తారట.

మహారాష్ట్రలోని పుణ్యక్షేత్రాలయిన పంఢరీపూర్, తుల్జాపూర్, అక్కల్ కోట వంటి దర్శనీయ స్థలాలు సోలాపూర్‌కు సమీపంలోనే ఉన్నాయి. మేమంతా ఆయాప్రాంతాలకు వెళ్ళి వచ్చాము. పండరీపురంలోని విఠలాలయం చూస్తూ ఎంతో భక్తి పారవశ్యాన్ని పొందాము.

ఇటీవల సోలాపూర్‌లో నిర్మించిన విజ్ఞాన కేంద్రం (సైన్స్ సెంటర్)ను కూడా చూశాము. సోలాపూర్‌లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన దుప్పట్లు, తువ్వాళ్ళు మొదలగు వాటిని నేయటం కూడా చూశాము. చాలా తక్కువ ధరల్లో లభించటం చేత చాలా మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా వాటిని కొన్నారు.

మా విహారయాత్ర వారం రోజులూ ఎంతో సరదాగా గడిచింది. నీవు కూడా వీలైతే సోలాపూర్ పట్టణాన్ని సందర్శిస్తావని తలుస్తాను. మీ అమ్మా నాన్న గార్లకు నా నమస్కారములు తెలియజేయవలసినది. ఇంతటితో ఈ ఉత్తరం ముగిస్తున్నాను. నీ జాబు కొరకు ఎదురు చూస్తూ ఉంటాను. వీలైనంత త్వరలో జాబు రాయవలసినది.

ఇట్లు,
నీ మిత్రురాలు,
కావేరి.

చిరునామా.
శ్వేత,
ఇంటి నెం. 129,
సాయి శ్రద్ధ,
గోవండి, ముంబయి.



*సందర్శించు = చూచు; విభిన్న = వివిధములైన, రకరకాల; పారవశ్యం = ఆనందం; నిలయము = స్థానము; దర్శనీయము = చూడదగినది.*

## I. వినండి-సంభాషించండి.

1) నీవు ఏయే భాషలలో మాట్లాడగలవు?
2) మాతృభాష అని దేనిని అంటారు?
3) నీవు సందర్శించిన పుణ్యక్షేత్రాలు ఏవి?
4) స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కొందరు మహనీయుల పేర్లను తెలపండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) సరైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1) సోలాపూర్ పట్టణమున్న రాష్ట్రం ______
   (అ) ఒరిస్సా (ఆ) మధ్య ప్రదేశ్
   (ఇ) మహారాష్ట్ర (ఈ) ఆంధ్రప్రదేశ్
2) అమర వీరుల పట్టణం అని దీనిని పిలుస్తారు ______
   (అ) కాశీ పట్టణం (ఆ) విశాఖపట్టణం
   (ఇ) మచిలీపట్టణం (ఈ) సోలాపూర్ పట్టణం

### ఆ) సమాధానాలు రాయండి.

1) మొగలాయి చక్రవర్తుల కాలం నాటి కోట ఏది?
2) ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏమేం కొన్నారు?

## III. భాషావగాహన

### అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) <u>నీవు</u> రాసిన ఉత్తరం చేరింది.
2) <u>మేమంతా</u> ఆయాప్రాంతాలకు వెళ్ళి వచ్చాము.
3) విహారయాత్ర ఎంతో <u>సరదాగా</u> గడిచింది.

### ఆ) కింది వాక్యాలు సామాన్య, సంయుక్త వాక్యాలలో ఏ రకానికి చెందినవో రాయండి.

1) నేను విహారయాత్రకై సోలాపూర్ వెళ్ళాను.
2) సోలాపూర్ పట్టణం విభిన్న భాషలకు, సంస్కృతులకు నిలయం.
3) మొగలాయి చక్రవర్తుల నాటి కోట చూశాము.

### ఇ) సంధి చేసి రాయండి.

(1) వీలు + ఐతే (2) మేము + అంత
(3) పంచుకోవాలి + అని (4) విరల + ఆలయము

### ఈ) కింది పదాలను విగ్రహవాక్యాలతో జతపరచండి.

(1) భక్తి పారవశ్యం – ప్రపంచమందు ప్రసిద్ధి
(2) స్వాతంత్ర్య పోరాటం – భక్తి చేతపారవశ్యం
(3) ప్రపంచ ప్రసిద్ధి – స్వాతంత్ర్యం కొరకు పోరాటం

### ఉ) పర్యాయ పదాలు.

1) ఉత్తరం = జాబు, లేఖ.
2) క్షేత్రం = పొలము, భూమి.

### ఊ) సమాపక, అసమాపక క్రియలు రాయండి.

1) మేమంతా ఆయాప్రాంతాలకువెళ్ళి
2) నేను సోలాపూర్ సందర్శించడానికి వెళ్ళాను.
3) విద్యార్థులందరూ విజ్ఞాన కేంద్రం చూశారు.

## IV. సృజనాత్మకత :

1) "భిన్నత్వంలో ఏకత్వం" అనే అంశంపై చర్చించండి. ఆలోచించిరాయండి.

| రాష్ట్రం | భాష | ప్రత్యేక వంటకం |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | | |
| తెలంగాణ | | |
| మహారాష్ట్ర | | |
| ఒరిస్సా | ఒరియా | |
| కేరళ | | అవియల్ |
| కర్ణాటక | | |
| తమిళనాడు | | |

2) అవయవాల పేర్లతో జాతీయాలను పూరించుట.

1) తలలో ☐☐☐
2) ☐☐ లో పూవు
3) పప్పులో ☐☐ వేయటం
4) ☐☐ రాయి చేసుకోవడం

3) మీ ఊరి పరిసర ప్రాంతాలలోని దర్శనీయ స్థలాల గురించి పది వాక్యాలు రాయండి.

4) రాజూ – మీనా తమ సెలవులను ఎలా గడపాలో ముందుగా ప్రణాళిక ఏర్పరచుకున్నారు. వాటిలో కొన్ని కింద ఇవ్వబడ్డాయి మీరు మీ సెలవులను ఎలా గడుపుతారో ప్రణాళిక వేయండి.

| స్థలం | ఉదయం | మధ్యాహ్నం | సాయంత్రం |
|---|---|---|---|
| • అమ్మమ్మ గారి ఊరు | • తాతయ్యతో పొలానికెళతాం. • అమ్మమ్మతో సర్వపిండి చేయించుకుంటాం. • కథలు చెప్పించుకుంటాం. | • ఇంట్లో వారితో వామన గుంటలు ఆడుకుంటాం. | • బయట ఆవరణలో ఇరుగుపొరుగు పిల్లలతో ఆడుకుంటాం. |
| • నాన్నమ్మ గారి ఊరు | • నాన్నమ్మతో సంతకు వెళతాం. • తాతయ్య వద్ద ఈత నేర్చుకుంటాం | • తాతయ్యతో చదరంగం ఆడతాం. | • అత్త వద్ద తోట పనులు నేర్చుకుంటాం. |
| • సొంత ఊరు | • యోగా సాధన చేస్తాం. • పక్కింటి బామ్మకు చదువు నేర్పుతాం. | • చిత్రకళ తరగతులకు వెళతాం • వైకుంఠపాళి ఆడుకుంటాం. | • పాఠశాల ప్రాజెక్టు పని చేస్తాం. • దూరదర్శన్ చూస్తాం. |

## అపరిచిత గద్యం

చంద్రపూర్‌కు సుమారు 40 కి.మీల దూరంలో తాడోబా జాతీయ ఉద్యానవనం ఉంది. అంధారీ వన్యమృగ సంరక్షణ కేంద్రాన్ని దీన్ని కలిపి 'తాడోబా–అంధారీ' పులుల సంరక్షణ కేంద్రం అంటారు. స్థానిక గిరిజనుల దేవతయైన తాడోబా లేదా 'తరు' మరియు 'అంధారీ, నది పేర్ల మీదుగా ఈ జాతీయ పార్కుకు ఆపేరు వచ్చింది. ఇక్కడ పులులు, జింకలు, ఎలుగు బంట్లు, అడవి పందులు, లేళ్ళు, ముళ్ళపందులు మొదలగు జంతువులు ఎక్కువగా సంచరిస్తూ వుంటాయి. సమీపంలోని చంద్రాపూర్‌లో మహాకాళి మందిరం, రామాడా తలాబ్, సి.టి.పి–యస్ విద్యుత్ కేంద్రం కలవు.

ప్రశ్నలు:–

అ) కింది పదాలను వాటి అర్థాలతో జత చెయ్యండి.

| | |
|---|---|
| (1) ఉద్యానవనం | (అ) తిరుగుట |
| (2) సంచరించుట | (ఆ) దగ్గర |
| (3) సమీపము | (ఇ) దాదాపు |
| (4) సుమారు | (ఈ) తోట |

కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఆ) తాడోబా ఉద్యానవనం ఎచట కలదు?

ఇ) స్థానిక గిరిజనుల దేవత పేరేమి?

ఈ) వన్యమృగాలు అని వేటిని అంటారు?

# రైలు ప్రయాణం - నియమాలు

(దీపావళి సెలవులలో ప్రణవి, శ్రీరామ్ వాళ్ళ మేనత్త ఊరు వెళ్ళడానికై అమ్మా నాన్నలతో రైల్వే స్టేషన్ చేరుకున్నారు.)

ప్రణవి : నాన్నా! ఏమిటీ! ఆ.... అంకుల్ వాళ్ళ సామాన్లు పోలీసు వాళ్ళు తనిఖీ చేస్తున్నారు?

శ్రీరామ్ : మన సామాన్లు కూడా అలా తనిఖీ చేస్తారా?

నాన్న : పోలీసు వాళ్ళకి అనుమానంగా ఉంటే ఎవరి సామాన్లు అయినా తనిఖీ చేయవచ్చును.

శ్రీరామ్ : దేని గురించి అనుమానం వస్తుంది?

నాన్న : ప్రమాదకరమైన మరియు ప్రేలుడు పదార్థాలు ఏమైనా తీసుకెళ్తున్నారేమోనని తనిఖీ చేస్తారు.

ప్రణవి : ప్రేలుడు పదార్థాలంటే ఏమిటి?

నాన్న : కిరోసిన్, గ్యాస్ సిలెండర్, గన్ పౌడర్, స్టవ్, పెట్రోలు మరియు టపాకాయలు ఇవన్నీ ప్రేలుడు పదార్థాలు. వీటి వలన అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. అంతేకాదు శిక్షార్హమైన నేరం కూడా.

శ్రీరామ్ : అందుకేనా నాన్నా! నేను ఇక్కడ నుండే టపాకాయలు అత్తయ్య వాళ్ళ ఊరు తీసుకెళ్దామంటే వద్దన్నారు. అక్కడికి వెళ్ళిన తర్వాత కొనుక్కోవచ్చులే అని అన్నారు.


నాన్న : అవును. ప్రయాణీకులు కొందరు తెలియక, మరికొందరు తెలిసినా ఏం కాదులే అనే నిర్లక్ష్యంతో ప్రేలుడు పదార్థాలు పట్టుకెళ్తారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఆ రైలులోని ప్రయాణీకులందరికీ ప్రాణాపాయమే కదా!!

ప్రణవి : అవునవును. నాన్నా! ఆ వచ్చే రైలు బండి మనదేనా?

నాన్న : అవును. పదండి. ఎక్కి కూర్చుందాం.

అమ్మ : రైలులో అంటించి ఉన్న సూచన హెచ్చరిక ఫలకాలను చదవండి (అని చూపించింది)

(ప్రణవి, శ్రీరామ్ : ఆ ఫలకాలను చూచి చదువుతారు)



ప్రణవి : అరే! శ్రీరామ్! మనం ఈ సూచనా ఫలకాల గురించి మన తరగతిలోని వారందరికి చెప్పాలి.

నాన్న : అంతేకాదు... ఏమైనా అనుమానాస్పద వస్తుసామాగ్రి ఎక్కడయినా కనబడితే వాటిని తాకకుండా రైల్వే పోలీసులకు తెలియజేయాలి సుమా!

శ్రీరామ్ : రైల్వే పోలీసు నెంబర్లు మనకెలా తెలుస్తాయి?

అమ్మ : అదిగో! అటు చూడండి. ఆ సూచనా ఫలకం మీద ఉన్నాయిగా.

ప్రణవి, శ్రీరామ్ : అవునవును. ఈరోజు ఎంతో ముఖ్యమైన విషయాలు తెలుసుకున్నాము.

నాన్న : సరే సామాన్లు అన్ని సరిగా సర్దుకొని కూర్చోండి, రైలు బయల్దేరే సమయం అయింది.



**అనుమానాస్పద వస్తు సామాగ్రి ఎక్కడయినా కనబడితే వాటిని తాకకుండా రైల్వే పోలీసులకు తెలియజేయండి.**

✆ **1322 మరియు 182**

**అపరిచిత ప్రయాణీకులు ఇచ్చిన ఆహార పదార్థములను తినరాదు.**



**ఉమ్మివేయరాదు**

**చెత్తను చెత్తబుట్టలోనే వేయండి.**
**లేనిచో జరిమానా విధించబడును**




**ఉపాధ్యాయులకు సూచన :**

- అనుమానాస్పదమైన వస్తువుల, వ్యక్తుల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు.
- స్వీయరక్షణ
- "రైలు ప్రయాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలు" మొదలైన విషయాల గురించి చర్చావేదిక నిర్వహించి అందులో పిల్లలందరూ పాల్గొనేలా చూడండి. ఈ వేదికను అప్పుడప్పుడు ఇవే విషయాలపై నిర్వహించండి.

**ఉ.సూ :** పరిసరాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, సార్వజనిక స్థలాలలో అతికించబడిన వివిధ పోస్టర్లను సందర్శించే అవకాశం కల్పించి, వాటిని చదువునట్లు ప్రోత్సహించండి.

**వి.సూ :** పరిసరాలలోని వివిధ అంశాలకు సంబంధించిన పోస్టర్లు మొదలగువాని నమూనాలను తెచ్చి, చర్చించి, తోటి విద్యార్థుల సహాయంతో తయారు చేయండి.

# 6 డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్




వ్యాఖ్యాత :- ఈ రోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆరవ తరగతి నుండి చి॥ మల్లిక తన ఆలోచనలను మనతో పంచుకోవాలనుకుంటోంది.

మల్లిక : దూరదర్శన్ ప్రేక్షకులకు, ఉపాధ్యాయులకు నా నమస్కారములు నా తోటి విద్యార్థులకు అభివందనాలు.

ఈ రోజు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినమైన సెప్టెంబరు 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. రాధాకృష్ణన్‌గారు స్వతంత్ర భారతదేశానికి రెండుసార్లు ఉపరాష్ట్రపతి పదవిని నిర్వహించారు. తదనంతరం భారతదేశ రెండవ రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డారు. వీరు 1954 సంవత్సరం నుండి 1967 సంవత్సరం వరకు దేశానికి ఎనలేని సేవలందించారు. వీరు గొప్ప తత్త్వవేత్త, నిరాడంబర జీవి. చెన్నైలోని తిరుత్తనిలో సెప్టెంబరు 5వ తేది 1888 సంవత్సరంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సీతమ్మ, వీరస్వామి.

స్వాతంత్ర్యోద్యమ సందర్భంలో వీరు చేసిన ప్రసంగాలు ప్రజలనందరిని ఎంతగానో ఉత్తేజపరచాయి. వీరు ఉపాధ్యాయులందరి ఉన్నతి కొరకు చాలా కృషి చేశారు. అందువలననే ఈయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. 1954లో భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా దేశంలోని అత్యుత్తమ పురస్కారం 'భారతరత్న'ను డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి బహూకరించింది. వీరు 1975 ఏప్రిల్ 17వ తేదీన పరమపదించారు.

**ఇంతటి మహనీయుని గురించి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మాట్లాడే సదవకాశాన్ని నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెల్పుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.**

**"ఆచార్య దేవోభవ".**

**I. వినండి-సంభాషించండి.**

**భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి ఫులే.**

**II. వినండి-ఆలోచించండి-రాయండి.**

**అ) మీ పాఠ్యభాగంలోని రెండవ పేరా చదివి ఏవేని ఐదు ప్రశ్నలు తయారు చేయండి.**

**ఆ) జతపరచండి.**

(1) రాధాకృష్ణన్ గారి జననం (అ) 1975
(2) భారతరత్న పురస్కారం (ఆ) 1888
(3) రాధాకృష్ణన్ గారి మరణం (ఇ) 1954

**ఇ) కలిపి రాయండి.**

1) దేశ + అధ్యక్షులు =
2) దిన + ఉత్సవం =
3) సేవలు + అందించారు =
4) దినము + ఐన =

**ఈ) పాఠ్యభాగంలోని రెండవ పరిచ్ఛేదంలో గల క్రియలను పట్టికగా రాయండి.**

**ఉ) సమాపకక్రియలు, అసమాపక క్రియలు రాయండి.**

1) సర్వేపల్లి రెండుసార్లు ఉపరాష్ట్రపతి పదవిని నిర్వహించారు.
2) ఈ సదవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెల్పుకుంటూ
3) ఈయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు.

**ఊ) ఏ విభక్తి ప్రత్యయాలో గుర్తించండి.**

1) ఉపాధ్యాయులందరి ఉన్నతి కొరకు కృషిచేశారు.
(అ) చతుర్థీ విభక్తి (ఆ) పంచమీ విభక్తి
(ఇ) షష్ఠీ విభక్తి

2) వీరు దేశానికి ఎనలేని సేవలందించారు.
(అ) సప్తమీ విభక్తి (ఆ) షష్ఠీ విభక్తి
(ఇ) ద్వితీయా విభక్తి

- కింది ప్రవాహ ఆకృతి (ఫ్లో చార్ట్) ఆధారంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ గురించి ఒక పరిచ్ఛేదాన్ని రాయండి.



మౌలానా అబుల్ కలాం ఆజాద్
→ అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్
→ జననం - 1888 నవంబరు - 11 మక్కా
→ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు
→ స్వతంత్ర భారతదేశ విద్యాశాఖామంత్రి
→ కలం పేరు ఆజాద్
→ భారతరత్న అవార్డు గ్రహీత
→ నవంబరు - 11 జాతీయ విద్యా దినోత్సవం

ఎ) నిఘంటువు ఉపయోగించి అర్థాలు రాసి, "నా నిఘంటువు"ను తయారు చేయండి.

(1) జన్మదినము (2) పురస్కారం
(3) నిరాడంబరం (4) బహుకరించు

**నా నిఘంటువు**

(1) జన్మదినము (2) నిరాడంబరత
(3) పురస్కారం (4) బహుకరించు

ఏ) కింది పదాలను అకారాది క్రమంలో అమర్చండి.

(1) బిరుదు (2) అత్యుత్తమ
(3) ఉన్నత (4) ఎనలేని
(5) రెండవ (6) తత్త్వవేత్త

JVEXG9

# సింహం - చిట్టెలుక



ఒక అడవిలో ఒక సింహం, చిట్టెలుక ఉండేవి. ఒక రోజు సింహం చెట్టు కింద నిద్రపోతోంది. అందుకని చిట్టెలుక తన కన్నంలో నుండి బయటికి వచ్చింది. అటు ఇటు పరిగెడుతూ ఆడుకోవడం మొదలుపెట్టింది. పొరపాటున సింహం కాలుకి తగిలింది. సింహం ఒక్కసారి పంజా విదిలించి చిట్టెలుకను అదిమిపట్టింది. చిట్టెలుక గజగజ వణుకుతూ "మృగరాజా! నన్ను విడిచిపెట్టు అవసరమైనపుడు నీకు సహాయం చేస్తాను" అంది. అందుకు సింహం పెద్దగా నవ్వి "ఈ అడవికి రాజును నేనెక్కడ? కన్నంలో దాక్కునే నీవెక్కడ? నాకు ఉపకారం చేస్తావా? సరేలే పో" అని విడిచి పెట్టింది. చిట్టెలుక బతుకు జీవుడా అని పారిపోయింది.

**ఆ తర్వాత సింహానికి చిట్టెలుక ఏ విధంగా సహాయం చేసి ఉంటుందో ఊహించి రాయండి.**

# 7 పొదుపు చేద్దాం

– డా॥ వడ్డేపల్లి కృష్ణ

**నేపథ్యం:**

- మీరు పైసల్ని ఎందులో దాచుకుంటారు?
- దాచుకున్న పైసలు ఎలా ఉపయోగపడుతున్నాయి?
- ఇంకా వేటి వేటిని పొదుపు చేస్తారు?
- నీటి పొదుపును గురించిన ఈ ప్రభుత్వ ప్రకటనను చూడండి.



ఇలా చేయడం వల్ల దాదాపు 60 లీటర్ల నీరు వృథా అవుతుంది.



కారే కుళాయిని వెంటనే ఆపండి. లేదా మరమ్మత్తు చేయించండి.



స్వచ్ఛమైన త్రాగు నీటికి బదులు కూరగాయలు, బియ్యం కడిగిన నీటిని చెట్లకు పోయడం వల్ల నీటిని పొదుపు చేయవచ్చు.



ఇలా చేయడంవల్ల 200 లీ. మించిన నీరు వృథా అవుతుంది.

ఇప్పుడు పాఠంలో పొదుపు గురించి ఏమేం చెప్పారో చదివి తెలుసుకొందాం. పాటిద్దాం.

పొందికగా మసలుకో
పొదుపనేది నేర్చుకో





అలసత్వం అణచుకో
శ్రమతత్వం పెంచుకో
రేబవలు కష్టించి
రేపటికై దాచుకో

ఉన్ననాడు ఉన్నదంతా
'స్వాహా' గావించకు
లేనినాడు వేదనతో
అయ్యో! యని ఏడ్వకు



నేటి పొదుపు మరునాటికి
అవుతుందొక మంచి మదుపు
అడుగడుగున జీవితాన
కలుగుతుంది నీకు గెలుపు

పొదుపు చేయు ఇంధనం
అది ప్రకృతి మూలధనం
నిలువలన్ని అడుగంటిన
నివాసమే దుర్భరం



బొగ్గు, గ్యాసు, విద్యుత్తు
తాగే నీటిని సైతం
పొదుపుగా వాడాలి
పొందికగా మసలాలి



మైలు దూరానికైన
కాలినడకయే మేలు
సత్వర ప్రయాణానికి
సైకిలుంటే చాలు



**"దీపముండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి".**

## I. వినండి-సంభాషించండి.

1) సైకిలు తొక్కటం నీకు వచ్చా? దానివల్ల ప్రయోజనాలేంటి?

2) ఇంధనాల పొదుపు ఆవశ్యకత గురించి చర్చించండి.

## II. పదజాలం పెంపొందించుకుందాం

పొందికగా = తగిన విధంగా, జాగ్రత్తగా; మసలుకో = నడచుకో; అలసత్వం = సోమరితనం; అణచుకో = నశింపజేసుకో; స్వాహాగావించకు = ఖర్చుపెట్టవద్దు; రేబవలు = రాత్రి పగలు; వేదనతో = బాధతో; మదుపు = పెట్టుబడి; ఇంధనంమండించే = శక్తి కలిగించే; దుర్భరం = భరింపశక్యంకానిది.

**భావం :** జాగ్రత్తగా ఖర్చు చేస్తూ పొదుపు చేయటం నేర్చుకోవాలి. సోమరితనం పోగొట్టుకొని శ్రమపడి జీవించటం అలవాటు చేసుకోవాలి. రాత్రింబవళ్ళు కష్టపడి రేపటి కోసం పొదుపుగా దాచుకోవాలి. సంపాదించినదంతా ఖర్చు చేయక పొదుపు చేయాలి. ధనం లేనినాడు విచారంతో చింతిస్తూ వుండరాదు. ఈరోజు మనం చేసే పొదుపే రేపటికి మనకి మంచి పెట్టుబడి అవుతుంది. ఇంధనాన్ని పొదుపుగా వాడుకుంటే అది ప్రకృతి మూలధనంగా రూపొందుతుంది. అది అడుగంటితే జీవితమే దుర్భరంగా మారుతుంది. బొగ్గు, గ్యాసు, విద్యుత్తే కాకుండా నీటిని కూడా పొదుపుగా (ఎంత అవసరమో అంతే) వాడాలి. ఎంత దూరం వెళ్ళాలన్నా కాలినడకన వెళ్ళటయే మేలు. త్వరగా చేరాలంటే సైకిలు ప్రయాణం మేలు. ఎన్ని రకాల వాహనాలను మనం ప్రయాణం కోసం ఉపయోగిస్తామో అంత పర్యావరణం కలుషితమవుతుంది.

## III. వినండి-ఆలోచించండి-రాయండి.

### అ) సమాధానాలు రాయండి.

1) పొదుపు అంటే ఏమిటి?

2) ప్రకృతి మూలధనం ఏది?

3) విలువలను పాటించకున్న ఏమగును?

4) పొదుపు విశిష్టతను కవి ఏ విధంగా తెలియచేశాడు ?

5) "పొందికగా మసలుకో ____________ ____________ అయ్యో! యని ఏడ్వకు" వరకు ప్రకాశపఠనం చేసి దాని భావాన్ని రాయండి.

### ఆ) ఖాళీలను పూరించండి.

1) లేనినాడు ____________ అయ్యో! యని ఏడ్వకు.

2) విలువలన్ని అడుగంటిన ____________ దుర్భరం.

## IV. భాషావగాహన

### అ) పదాలను విడదీసి సంధి కార్యాన్ని రాయండి.

(1) పొదుపనేది (2) నిలువలన్ని

(3) ఉన్నదంతా (4) దూరానికైనా

### ఆ) విగ్రహ వాక్యాలతో జతపరచండి.

(1) దుర్భరం – సత్వరమైన ప్రయాణం

(2) రేబవలు – భరింపరానిది

(3) సత్వరప్రయాణం – రేయియును, పగలును

### ఇ) నానార్థములు :-

1) శ్రమ = అలసట, ప్రయాస, తపస్సు,

2) ధనం = విత్తము, ఆస్తి

### ఈ) సకర్మక, అకర్మక వాక్యాలు గుర్తించండి.

1) నీవు ఇంధనమును పొదుపు చేయుము.


2) ఉన్ననాడు స్వాహాగావించకు.

3) నీవు తాగే నీటినిసైతం పొదుపుగా వాడాలి.

**సృజనాత్మకత :**

1) పరిసరాల్ని కలుషితం చేయకుండా, ఇంధనం అవసరం లేకుండా, నడిపే ఒక వాహనం గురించి రాయండి.

2) బాణం గుర్తుల ఆధారంగా వాక్యాలు తయారు చేయండి. సంకల్పన (concept)ను ఇంకా విపులీకరించండి.




1) అన్నిరకాల పొదుపులు అవసరమే.

2)

3)

4)

## సమాచార పేటిక తెరుద్దాం.



- సౌర శక్తి అంటే ఏమిటి?
- సౌరశక్తితో పనిచేసే సాధనాలు ఏవి?

వీటిని గురించి అంతర్జాలం (ఇంటర్‌నెట్) ద్వారా ప్రామాణికమైన సమాచారాన్ని తెలుసుకోండి. ఉపయోగించండి.

- **నేనివి తెలుసుకున్నా.**

  1) సోమరి తనం వీడాలి, శ్రమపడటం నేర్వాలి.

  2) నేడు దాచినది రేపటికి ఉపయోగపడుతుంది.

  3) కాలినడక, సైకిలు ప్రయాణం మేలు.



**ఇకారసంధి :-**

ఎత్తిరి + అవలీల = ఎత్తిరవలీల ఈ ఉదాహరణలో ఈ మొదటి పదము నందలి చివరి అచ్చు అయిన హ్రస్వ 'ఇ' కారము లోపించి దీని స్థానమున రెండవ పదము మొదటి అచ్చు పలుకబడుచున్నది. హ్రస్వ ఇకారము లోపించి రెండవ పదము అచ్చునిలుచుటను 'ఇకార సంధి' అందురు.

సూత్రము :- ఏమ్యాదుల ఇకారమునకు సంధి వైకల్పికముగానగును.

వికల్పము : ఒకప్పుడు సంధి జరుగుట, ఒకప్పుడు సంధి జరగకుండుట.

ఉదా: ఏమి + అంటివి = ఏమంటివి, ఏమియంటివి.


# 8 వినాయక చవితి

నేపథ్యం :-

చిత్రాల్ని పరిశీలిద్దాం ● ఏ పండుగకు తయారీ చేస్తున్నారో తెలుసుకుందాం.










హిందువులు జరుపుకునే పండుగలలో ఉగాది, దసర, దీపావళి, సంక్రాంతి, వినాయక చవితి ముఖ్యమైనవి. ఈ పండుగలన్నీ ప్రజల్లో స్నేహ భావాన్ని పెంపొందింపజేస్తాయి. అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకునే వేడుకలే ఈ పండుగలు. మన ప్రాచీన సంప్రదాయాన్ని, సంస్కృతిని ఈ పండుగలు ప్రతిబింబింపజేస్తాయి.


మనం ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా మొదటిగా జరుపుకునేది విఘ్నేశ్వరుని పూజ. ఈ విఘ్నేశ్వరునకు గణాధిపత్యాన్ని ఒసంగిన దినమే వినాయక చవితి.

ఈ వినాయక చవితిని భాద్రపద శుద్ధ చవితి నాడు జరుపుకుంటారు. ఈరోజు వేకువ జాముననే లేచి అభ్యంగన స్నానం చేస్తారు. గడపలను పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. గుమ్మాలకు మామిడి ఆకులతో తోరణాలు కడతారు. పూజా మందిరాన్ని అరటి స్తంభాలతో రకరకాల పూలతో అందంగా అలంకరిస్తారు. అందులో పాలవెల్లిని కట్టి దానికి కలువపూలు, మొక్కజొన్న పొత్తులు, ఉమ్మెత్త కాయలు, రకరకాల పండ్లను వేలాడదీస్తారు. అలంకరింపబడిన

ఒసంగుట = ఇచ్చుట; వేకువజామున = తెల్లవారు జామున; ప్రతిమ = బొమ్మ



పూజా మందిరంలోని పాలవెల్లి కింద గణపతి ప్రతిమను ఉంచి పూజిస్తారు. పూర్వం మట్టితో వినాయకుని ప్రతిమను తయారు చేసి పూజించేవారు. ఇప్పుడు రకరకాల రసాయన పూరిత రంగుల్లో వినాయకుని విగ్రహాలను తెచ్చి పూజిస్తున్నారు. తరువాత వీటిని నీటిలో నిమజ్జనం చేస్తున్నారు. ఈ రసాయన రంగులు సముద్ర జీవులకు హానికరం అంతే కాక వాతావరణమును కూడా కలుషితం చేస్తాయి. ఈ రంగు విగ్రహాలవలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. కాబట్టి మట్టి వినాయకులను పూజించడమే శ్రేష్టము.



వినాయకుని పూజించేటప్పుడు...

**నేరేడు, మారేడు, నెలవంక మామిడి,**
**దూర్వార, చెంగల్వ, ఉత్తరేణు,**
**వేరు వేరుగ దెచ్చి, వేడ్క పూజింతు,**
**పర్వమున దేవ గణపతికి నిపుడు ...**

అంటూ 21 రకాల పత్రిని తెచ్చి, పూజ చేస్తారు.



ఈరోజు వినాయకునికి అత్యంత ప్రీతి పాత్రమైన ఉండ్రాళ్ళను నైవేద్యంగా అర్పిస్తారు. విద్యార్థులు తమ పుస్తకాలను పూజలో ఉంచి తమకు విద్యాబుద్ధులు ప్రసాదించమని గణపతిని వేడుకుంటారు. తాము తలపెట్టిన కార్యాలన్నీ ఎలాంటి విఘ్నాలూ లేకుండా నెరవేరాలని కోరుకుంటారు.

పట్టణాలలోను, పల్లెలలోను కూడా ఎత్తైన విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. ఈ పండుగను చవితి నుండి అనంత చతుర్థి వరకు పది రోజులపాటు జరుపుతారు. పదకొండవ రోజున విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తారు. ఈ పండుగ పది రోజులు హరికథలు, నాటకాలు, సంగీత కచేరీలు ఏర్పాటు చేస్తారు.

మహారాష్ట్రలో ఈ పండుగను సామూహికంగా జరుపుకుంటారు. ఈ ఉత్సవాలను మొదట ప్రారంభించిన వారు లోకమాన్య బాల గంగాధర్ తిలక్. నిలువెత్తు గణపతి విగ్రహాలను కూడలిలో నిలుపుతారు. ఇప్పుడు ఈ సామూహిక ఉత్సవాలు దేశంలోని పలుప్రాంతాల్లో జరుపుతున్నారు. "గణపతి బప్పా మోర్యా" అంటూ అనంత చతుర్థి వరకు ప్రజలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతిని పూజిస్తారు. "పుఢ్చ్యా వర్షీ లౌకర్యా" – అంటే వచ్చే సంవత్సరం త్వరగా రమ్మని గణపతిని ప్రార్థిస్తూ నీటిలో విగ్రహాలను నిమజ్జనం చేస్తారు.

**ఓ! బొజ్జ గణపయ్య! నీ బంటు నేనయ్య!**

సామూహికంగా = అందరూకలిసి, విఘ్నాలు = ఆటంకాలు/అడ్డంకులు, నిమజ్జనం = నీటిలో కలుపుట

## I. వినండి-సంభాషించండి.

1) మీరు జరుపుకునే కొన్ని ముఖ్య పండుగల పేర్లను చెప్పండి.
2) వినాయకునికి గల వివిధ పేర్లను తెల్పండి.
3) జాతీయ పండుగలని వేటిని అంటారు? అవి ఎలా జరుపుకుంటాము ?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1) వినాయకునికి అత్యంత ప్రీతి పాత్రమైనది.
(అ) పరమాన్నం (ఆ) పండ్లు
(ఇ) ఉండ్రాళ్లు (ఈ) నారికేళం
2) సామూహిక గణపతి ఉత్సవాలను ప్రారంభించినవారు.
(అ) అబ్దుల్ కలాం (ఆ) లోకమాన్య తిలక్
(ఇ) టంగుటూరి ప్రకాశం (ఈ) ఇందిరాగాంధీ

### ఆ) సమాధానాలు రాయండి.

1) పండుగలు వేటిని ప్రతిబింబింపజేస్తాయి?
2) వినాయక చవితి పండుగను ఎప్పుడు జరుపుకుంటారు?
3) పండుగలను ఎందుకు జరుపుకుంటారు?
4) వినాయక చవితినాడు పూజా మందిరాన్ని ఎలా అలంకరిస్తారు?

## III. భాషావగాహన

### అ) సొంత వాక్యాల్లో ఉపయోగించండి.

(1) స్నేహభావం (2) ప్రతిష్ఠించుట
(3) నిమజ్జనం (4) సామూహికంగా

### ఆ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) గుమ్మాలకు తోరణాలు <u>కడతారు.</u>
2) విద్యార్థులు <u>తమ</u> పుస్తకాలను పూజలో ఉంచుతారు.
3) <u>ఎత్తైన</u> విగ్రహాలను కూడళ్ళలో ప్రతిష్ఠిస్తారు.

### ఇ) సామాన్య, సంయుక్త, సంశ్లిష్ట వాక్యాలలో ఏ రకానికి చెందినవో రాయండి.

1) పండుగలు మన ప్రాచీన సంప్రదాయాన్ని, సంస్కృతిని ప్రతిబింబింపజేస్తాయి.
2) గడపలను పసుపు, కుంకాలతో అలంకరిస్తారు.
3) తమకు విద్యాబుద్ధులు ప్రసాదించమని గణపతిని వేడుకుంటారు.
4) లోకమాన్య తిలక్ సామూహిక గణపతి ఉత్సవాలను ప్రారంభించారు.

### ఈ) దిగువనిచ్చిన వాక్యాల్లో లోపించిన విభక్తి ప్రత్యయాలు రాయండి.

1) గడపలను పసుపు కుంకుమల ___________ అలంకరిస్తారు.
2) రకరకాల పండ్ల ___________ పాలవెల్లికి వేలాడదీస్తారు.
3) మట్టి ___________ వినాయక ప్రతిమ ___________ తయారు చేస్తారు.
4) పూజా మందిరము ___________ అరటి స్తంభాల ___________ అలంకరిస్తారు.

### ఉ) పదాన్ని విడదీసి, సంధి కార్యాన్ని తెల్పండి.

(1) ముఖ్యమైనవి (2) పండుగలన్ని
(2) కార్యాలన్నీ (4) ప్రజలంతా

### ఊ) కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాయండి.

(1) పూజా మందిరం (2) గణాధిపత్యము

**నేనివి నేర్చుకున్నా:**

1) వివిధ ప్రాంతాల పండుగలు, సంస్కృతులు.
2) పర్యావరణ కాలుష్యం కలిగించని మట్టి విగ్రహాలను పూజించాలి.
3) పాలవెల్లి తయారీ, విశిష్టత.

**జట్టు పని :-**

వివిధ పండుగలకు సంబంధించిన శుభాకాంక్షల పత్రిక (గ్రీటింగ్ కార్డ్స్)లను తయారు చేయండి. ఎలా తయారు చేశారో ఆ పద్ధతిని అంచెలవారిగా రాయండి.



**సృజనాత్మకత:-**





1) విద్యార్థులను 4 జట్లుగా చేసి ఏదో ఒక పండుగ గురించి చిన్న చిన్న గేయాలు సొంత మాటల్లో రాయమనండి. కవితలు రాసేలా ప్రోత్సహించండి.

2) కింది పట్టిక పూరించండి.

| పండుగ | మాసము (నెల) | జరుపుకొను విధానం | సందేశం |
|---|---|---|---|
| దీపావళి | ఆశ్వయుజ | దీపాలు వెలిగిస్తారు | చెడు మీద మంచికి గెలుపు |
| బతుకమ్మ | | | |
| క్రిస్మస్ | | | |
| రంజాన్ | | | |

కింది చిత్రాల సహాయంతో ముగింపు ఆధారంగా కథను ప్రారంభించి రాయండి. కథకు పేరు పెట్టండి.





________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

____________________ నక్క తనను విందుకు పిలిచి మోసగించిన విధం కొంగకు చాలా కోపం తెప్పించింది. అది ఒకనాడు నక్కను విందుకు ఆహ్వానించింది. ఒక పొడుగాటి కూజాలో పాయసం పోసి తినమని నక్క ఎదుటపెట్టింది. ఎగిరి ఎగిరి కూజాలోని పాయసం తిందామని ఎంతప్రయత్నించినా నక్కకు సాధ్యం కాలేదు. అయ్యో! పాయసం తినటం రావటం లేదా! ఇదో ఇలా తినాలి అంటూ కూజాలోని పాయసం అంతా కొంగ తిని వేసింది. ఈ విధంగా తనని విందుకు పిలిచి అవమానించిన నక్కకు బుద్ధి చెప్పింది కొంగ.

**నీతి : –** ________________________________

## సమాచార ఖజానా తెరుద్దాం –

### 60 తెలుగు సంవత్సరాల పేర్లు తెలుసుకుందాం.

1) ప్రభవ (1987– 88)
2) విభవ (1988 –89)
3) శుక్ల (1989–90)
4) ప్రమోధూత (1990 –91)
5) ప్రజాపతి (1991–92)
6) అంగీరస (1992–93)
7) శ్రీముఖ (1993–94)
8) భవ (1994–95)
9) యువ (1995–96)
10) ధాతృ (1996–97)
11) ఈశ్వర (1997–98)
12) బహుధాన్యక (1998–99)
13) ప్రమాధీచ (1999–00)
14) విక్రమ (2000–01)
15) వృష (2001–02)
16) చిత్రభాను (2002–03)
17) స్వభాను (2003–04)
18) తారణ (2004–05)
19) పార్థివ (2005–06)
20) వ్యయ (2006–07)
21) సర్వజిత్ (2007–08)
22) సర్వధారి (2008–09)
23) విరోధి (2009–10)
24) వికృతి (2010–11)
25) ఖర (2011–12)
26) నందన (2012–13)
27) విజయ (2013–14)
28) జయ (2014–15)
29) మన్మథ (2015–16)
30) దుర్ముఖి (2016–17)
31) హేవలంబి (2017–18)
32) విళంబి (2018–19)
33) వికారి (2019–20)
34) శార్వరి (2020–21)
35) ప్లవ (2021–22)
36) శుభకృత్ (2022–23)
37) శోభకృత్ (2023–24)
38) క్రోధి (2024–25)
39) విశ్వావసు (2025–26)
40) పరాభవ (2026–27)
41) ప్లవంగ (2027–28)
42) కీలక (2028–29)
43) సౌమ్య (2029–30)
44) సాధారణ (2030–31)
45) విరోధికృత్ (2031–32)
46) పరీధావి (2032–33)
47) ప్రమాదీచ (2033–34)
48) ఆనంద (2034–35)
49) రాక్షస (2035–36)
50) నల (2036–37)
51) పింగళ (2037–38)
52) కాలయుక్తి (2038–39)
53) సిద్ధార్థి (2039–40)
54) రౌద్రి (2040–41)
55) దుర్మతి (2041–42)
56) దుందుభి (2042–43)
57) రుధిరోద్గారి (2043–44)
58) రక్తాక్షి (2044–45)
59) క్రోధన (2045–46
60) క్షయ (2046–47)

**జాము:** జాము అనగా ఏడున్నర ఘడియలు. ఒక ఘడియకు 24 నిమిషములు కావున జాము అనగా 3 గంటల కాలమని అర్థము.

**ఉ.సూ :** భారతీయులు జరుపుకునే క్రిస్మస్, రంజాన్, పతేతి మొదలగు పండుగలను గూర్చి విద్యార్థులచే చర్చ జరిపించండి.

# మరమరాల పులిహోర

**కావలసిన పదార్థాలు :**

మరమరాలు – 1 కిలో

పుట్నాలు, – 50 గ్రా. (పొడి చేసుకోవాలి)

చింతపండు – నిమ్మ కాయంత

(నానబెట్టి చిక్కని పులుసు తీసుకోవాలి)

ఆవాలు + జీలకర్ర – 1 టీ స్పూను.

కరివేపాకు – 3 రెబ్బలు,

ఉల్లిపాయలు – 2 (తరుగుకోవాలి)

కొత్తిమీర – ఒక చిన్న కట్ట,

పచ్చి మిరపకాయలు – 4 (ముక్కలు చేసుకోవాలి)

టమాట – 1 (చిన్న ముక్కలుగా కోయాలి)


నూనె – 150 గ్రా.

పసుపు – అర టీ స్పూను.

ఉప్పు – తగినంత

**తయారు చేయు విధానం :–**

మరమరాలను నీటిలో వేసి తీసి ఆరబెట్టాలి. బాణలిలో నూనె వేసి ఆవాలు, జీలకర్ర వేసి వేగిన తర్వాత ఉల్లిపాయలు, పచ్చి మిరప తరుగు, కరివేపాకు, టమాటా ముక్కలు వేసి వేయించాలి. కొద్దిగా పసుపు, ఉప్పు వేసి చింతపులుసు వేయాలి. ఉడికిన తర్వాత నీటి నుండి తీసి ఆరబెట్టిన మరమరాలు వేసి కలియబెట్టాలి. పుట్నాల పొడి చల్లాలి. మరొకసారి కలియబెట్టాలి. మీద కొత్తిమీర ఆకులను వేయాలి. ఇక అంతే వేడివేడి మరమరాల పులిహోర తయారైంది. ఎంచక్కా వేడివేడిగా ఆరగించండి. దీనిని కొన్ని ప్రాంతాలలో 'ఉగ్గాణి' అని కూడా అంటారు.



వి.సూ : ఇంట్లో పెద్దల సహాయంతో మరమరాల పులిహోర తయారు చేసి, అందరితో పంచుకొని తినండి, ఆనందించండి.

# 9 చిన్నారి చుస్కిట్

**నేపథ్యం:**

పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఎనలేని ఆత్మవిశ్వాసం, పట్టుదల, చదువుకోవాలనే ఆకాంక్ష, తల్లిదండ్రుల సహకారం కారణంగా కాలితోనే పదవ తరగతి పరీక్ష వ్రాసి ఉత్తీర్ణురాలైన కుమారి లక్ష్మీ శిందే (సోలాపూర్) గురించి యుట్యూబ్‌లో చూడండి. మనకున్న లోటుపాట్లని లెక్క చేయకుండా ముందుకెళ్ళాలనిపిస్తోంది కదూ! అలాగే ప్రత్యేక అవసరాలు కలవారికి సహాయపడటం కూడా మన బాధ్యత. ఈ పాఠంలో అబ్దుల్ ఏం చేశాడో చూద్దాం మరి!

---

ఆ రోజు చుస్కిట్ చాలా పెందలకడనే లేచింది. చుస్కిట్ జీవితంలో ఆ రోజు ఎంతో విశేషమైన రోజు. అందుకే రాత్రి ఆమెకు సరిగా నిద్ర పట్ట లేదు కూడా. ఆ మంచం పక్కనే ఉన్న కిటికీలో నుంచి ఆతృతతో బయటకు చూసింది. అది లడక్ (టిబెట్)లో వసంత కాలం. ఏప్రికాట్ చెట్లనిండా పూలు పూశాయి. అమాలే (అమ్మ) కూడా లేచినట్లు ఆమె చేస్తున్న 'గుర్-గుర్ టీ' శబ్దం వల్ల తెలుస్తోంది చుస్కిట్‌కి.

అప్పటికే చుస్కిట్ నిద్రలేచి గంటసేపు అవుతోంది. ఆ రోజు చుస్కిట్ ఎన్నో ఏళ్ళ నుండి ఎదురు చూసిన రోజు. ఆ రోజు విశేషమేమంటే తొమ్మిదేళ్ళ ప్రాయంలో ఆమె మొట్ట మొదటి సారిగా బడికి వెళ్ళే రోజు.

ఆ పాఠశాల ఆమె ఇంటికి మరీ అంత దూరంలో ఏమీ లేదు. అక్కడికి వెళ్ళాలంటే మెయిన్ రోడ్డు వరకు వెళ్ళి ప్రేయర్ వీల్ (చక్రం) కంటే ముందు ఎడమవైపు నేరుగా అలా వెళ్ళామంటే చిన్న కాలువ పారుతూ ఉంటుంది. పాప్‌లర్ చెట్ల వద్ద పెద్ద పెద్ద రాళ్ళపై నుండి దూకుకుంటూ కాలువ దాటేసి దిగువవైపు వెళ్ళామంటే బడి వచ్చేస్తుంది. చుస్కిట్ గ్రామం 'స్కిట్‌పోయుల్'లోని పిల్లలంతా ఆ పాఠశాలకు ప్రతి రోజూ చాలా సులువుగా వెళ్ళేవారు ఒక్క చుస్కిట్ తప్ప. ఎందుకంటే ఆమె నడవలేదు.


మెయిన్ రోడ్డు = ప్రధాన రహదారి

'అయితే ఏమైంది? ఏం ఫరవాలేదు. నీవు వాళ్ళందరి కన్నా చాలా బాగా కుడతావు. చాలా బాగా బొమ్మలేస్తావు అని అబా-లే (నాన్న) ప్రోత్సహిస్తుం డేవాడు. ఆమెకు 'లే' టౌన్ నుండి తరచుగా రంగు పెన్సిళ్ళు తెచ్చిస్తూండే వాడు.

చుస్కిట్ ప్రతి రోజు వంటింటి కిటికీ దగ్గర కూర్చుని కిటికీలో నుండి చూడగలిగిన వాటినన్నిటిని బొమ్మలుగా గీసేది. ఇంటికి వచ్చేవారు అల్లంత దూరాన ఉండగానే వారి రాకను ఇంట్లో వాళ్ళకు తెలియజేసేది.

మొట్టమొదటి సారి అబా-లే చక్రాల కుర్చీని తెచ్చినపుడు ఇంటిలో అందరూ సంతోషించారు. "నే నెక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళొచ్చు" అని సంతోషంతో అరిచింది చుస్కిట్.





చుస్కిట్ చక్రాల కుర్చీ వాడటం నేర్చుకుంది. రోజూ సాయంత్రం చక్రాల కుర్చీలో ఇంటి బయట కూర్చోబెట్టమని తల్లిని అడిగేది. అందులో కూర్చొని బడి నుండి జట్లు జట్లుగా నవ్వుకుంటూ, అల్లరి చేస్తూ ఇంటికి వచ్చే పిల్లలను చూస్తుండేది.

ఓ సాయంత్రం చుస్కిట్ తాతతో ఇంటి బయట కూర్చొని ఉండగా ఒక అబ్బాయి ఉత్తరంతో వచ్చాడు. జుల్లే! (నమస్కారం) ఈ ఉత్తరాన్ని బస్‌డ్రైవరు మీకిమ్మన్నాడు అన్నాడు. చుస్కిట్ వైపు తిరిగి, నా పేరు అబ్దుల్. నేను ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి చదువుచున్నాను. నేననేక సార్లు నీవు బడికెందుకు రావడం లేదని ఆలోచిస్తుంటాను అన్నాడు. దానికి చుస్కిట్, అబ్దుల్! 'నేనెప్పుడు బడికి వెళ్ళలేదు. బడికి వెళ్ళేదారి ఎగుడు దిగుడు రాళ్ళదారి. చక్రాల కుర్చీ ఇరుక్కుపోతుంది. బడికి దగ్గరలో చిన్న కాలువను కూడా దాటలేను. నన్ను బడికి తీసుకెళ్ళడం, తిరిగి ఇంటికి తేవడం మా తల్లిదండ్రులకు కూడా సాధ్యం కాదు' అంది.

'ఐతే నీకు బడికి రావడం ఇష్టమేనా?' అని అడిగాడు అబ్దుల్. ''మరీ! చాలా ఇష్టం'' సమాధానం చెప్పింది చుస్కిట్. నాకు కూడా మీ అందరిలాగే చదువుకోవాలని, స్నేహితులతో ఆడుకోవాలని, యూనిఫామ్ వేసుకోవాలని, పరీక్షలు రాయాలని చాలా ఆశ. నీవు నమ్మక పోవచ్చు కానీ! కొన్ని సార్లు స్కూల్ బ్యాగ్, టిఫిన్ బాక్సు తీసుకొని బడికి వెళుతున్నట్లు కలలు కూడా వస్తాయి అంది చుస్కిట్. మా అమ్మ నా కోసం ఎదురు చూస్తుంటుంది మళ్ళీ వస్తా అని అబ్దుల్ వెళ్ళిపోయాడు.

మరుసటి రోజు ప్రార్థన తర్వాత అబ్దుల్ నేరుగా ప్రధానోపాధ్యాయుడి గదికి వెళ్ళి 'జులే అజ్ హాంగ్ లే (నమస్కారం సార్) మన ఊరిలో బడికి వెళ్ళలేని ఒక బాలిక చుస్కిట్ గురించి మీతో మాట్లాడడానికి వచ్చాను అన్నాడు.


ఔనౌను! ఆ అమ్మాయి నాకు తెలుసు. ఆమె నడవలేదు ఔనా! అని అడిగారు ప్రధానోపాధ్యాయుడు.

ఔను ఆమె చక్రాల కుర్చీలోనే తిరుగుతుంది కానీ బడిదారి సరిగా లేనందున ఆమె బడికి రాలేక పోతుంది. ఆమె కోసం మనమేమైనా చేయగలమా! అని ఆలోచించాను. మనమంతా కలసి బడి దారిని చదును చేసి కాలువకడ్డంగా ఒక చిన్న వంతెనను కూడా కట్టవచ్చు కదా?

''మంచి ఆలోచన, అబ్దుల్'' అన్నాడు. ప్రధానోపాధ్యాయుడు. ఐనా! చుస్కిట్ గురించి ఆమె సమస్యను గురించి ఎలా ఆలోచించ గలిగావు?


'అజ్ హాంగ్ లే'! పోయిన వారం పౌరశాస్త్రం క్లాసులో ప్రాథమిక హక్కులను గురించి నేర్చుకొన్నాం. పిల్లలందరికి చదువుకొనే హక్కు వుంది. మరి ఆ పిల్లలలో చుస్కిట్ కూడా ఒకతె.

'ఔను! నీ మాట నిజమే, నేను ఈ విషయము గురించి ఇతర ఉపాధ్యాయులతో చర్చిస్తాను. అని ప్రధానోపాధ్యాయుడన్నాడు.



మరుసటి రోజు ప్రధానోపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులనందరిని సమావేశపరిచాడు. అబ్దుల్ ఆలోచనలను గురించి వివరించి మీరేమను కుంటున్నారు? అని అడిగారు. అందులోని ఒకరు 'ఇది సాధ్యం కానిపని. ఆమె మిగతా పిల్లల్లాగా అన్ని పనులు చేసుకోలేదు గదా! అని అన్నాడు. ఆ....... అదే దాని గురించే మనం ఆలోచించి ఏదైనా చెయ్యాలి అన్నాడు ప్రధానోపాధ్యాయుడు.

రెండు వారాల తర్వాత ప్రభుత్వ పాఠశాలలో ఉత్సాహపూరితమైన విషయం జరిగింది. పిల్లలందరూ ఆట స్థలంలోకి చేరారు. ఆ రోజు వాళ్ళు తమ తమ స్కూల్ బ్యాగులు లేకుండానే స్కూల్‌కి వచ్చారు. ఎందుకంటే ఆ రోజు తరగతిలో పాఠాలేమి జరగవు. ఉపాధ్యాయులు పిల్లలందరిని జట్ల వారిగా విభజించారు. ఒక జట్టు చుస్కిట్ ఇంటి ముందు పని చేయడానికి, ఇంకొక జట్టు కాలువ వెంబడి బాటపని చేయడానికి, కొంచెం పెద్ద పిల్లల్తో కూడిన మూడవ జట్టు కాలువపై బలమైన చెక్క వంతెన నిర్మించడానికి ఉపాధ్యాయులకు సాయం చేయడానికి విభజింపబడ్డారు.



ప్రధానోపాధ్యాయుడు పని సాగుచున్నదా! లేదా? అని అన్ని జట్ల వద్దకు వెళ్తూ పరిశీలిస్తూ వుండేవాడు. వాళ్ళందరికి చుస్కిట్ తల్లిదండ్రులు వేడివేడి టీ, బిస్కెట్లు ఇచ్చారు. చుస్కిట్ తాతయ్య కాలువ పక్కన ఉన్న విల్లో చెట్టు కింద కూర్చుని తీరిక లేకుండా నిర్విరామంగా పని చేస్తున్న బడి పిల్లలను చూస్తూ 'ఇలాంటి రోజు వస్తుందని నేను ఎప్పుడు కలలో కూడా ఊహించుకోలేదు' అని తనలో తాను అనుకొంటూ తన చెక్కిలిపై జారిన ఆనంద భాష్పాలను తుడుచుకున్నాడు. ఆ సాయంత్రానికి అలసిపోయినా కూడా అన్ని జట్ల విద్యార్థులు ఆనందంగా ఇంటి దారి పట్టారు. ఇప్పుడు చుస్కిట్ ఇంటి నుంచి బడికి చక్కని బాట సిద్ధమైంది.

చుస్కిట్ తన జీవితంలో మొట్ట మొదటి సారిగా స్కూల్‌కి వెళుతుంది. అందుకే ఆమె చాలా ఉత్సాహంగా వుంది.

**ప్రత్యేకావసరాలు కలిగిన వారిపట్ల "సహానుభూతి కలిగి వుందాం".**

## I. వినండి-సంభాషించండి.

1) ఈ రోజు నీవు పాఠశాలకు వచ్చేటప్పుడు దారిలో గమనించిన అంశాలేవి?

2) నీ వెప్పుడైనా, ఎవరికైనా సహాయం చేసావా? ఏ విధంగా?

3) ప్రత్యేక పాఠశాలలు ఎవరెవరి కోసం ఉంటాయో నీకు తెలుసా?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

**అ) పాఠ్యాంశాన్ని చదివి దిగువనీయబడిన అంశాలు సరియైనవో/కావో గుర్తించండి.**

1) చుస్కిట్‌కు బడికి వెళ్ళటం ఇష్టంలేదు. ( )

2) అబాలే చక్రాల కుర్చీ తెచ్చాడు. ( )

3) పిల్లలకు చదువుకునే హక్కులేదు. ( )

4) బడికి వెళ్ళేదారి రాళ్ళదారి. ( )

5) విద్యార్థులు అలసిపోయినా ఆనందంగా ఇంటిదారిపట్టారు. ( )

**ఆ) కింది పదాలకు సరియైన అర్థాలను మీ స్నేహితులతో చర్చించి రాయండి.**

| | |
|---|---|
| (1) ప్రాయము | (2) ఆతృత |
| (3) పాఠశాల | (4) ప్రోత్సహించుట |
| (5) పౌరశాస్త్రం | (6) చర్చించుట |
| (7) నిర్మించుట | (8) పరిశీలించుట |
| (9) నిర్విరామం | (10) భాష్పాలు |

**ఇ) పాఠశాలకు వెళ్ళేటప్పుడు ఏయే వస్తువులు మీకు అవసరమవుతాయో రాసి వాటి ఉపయోగాలు రాయండి.**

ఉదా:- స్కూలు బ్యాగు, : పుస్తకాలు, పెన్నులు, టిఫిన్‌బాక్సు పెట్టుకోవడానికి ఉపయోగపడుతుంది.

1)

2)

3)

4)

5)

**ఈ) సమాధానాలు రాయండి.**

1) చుస్కిట్ పాఠశాలకు ఎందుకు వెళ్ళలేదు?

2) చుస్కిట్‌కి ఎలాంటి కలలు వస్తుండేవి?

3) అబ్దుల్ పౌరశాస్త్రం క్లాసులో ఏమి నేర్చుకున్నాడు?

4) దారి వేస్తున్న వారికి చుస్కిట్ తల్లిదండ్రులు ఏమి ఇచ్చారు?

5) అబ్దుల్ ప్రధానోపాధ్యాయునితో చెప్పిన పరిష్కారమేమిటి?

నిర్విరామంగా = విశ్రాంతిలేకుండా; బాట = దారి

6) చుస్కిట్ ఎందుకు ఉత్సాహంగా ఉంది?

**ఉ) క్రింది అంశాలకు గల కారణాన్ని పాఠ్యభాగం ఆధారంగా పూరించండి.**

1) చుస్కిట్ జీవితంలో ఆరోజు విశేషమైన రోజు ఎందుకంటే __________

2) అబా–లే చక్రాలకుర్చీ తెచ్చాడు. ఎందుకంటే __________

3) ప్రధానోపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులను సమావేశపరచాడు. కారణం __________

4) చుస్కిట్ తాతగారు ఆనందబాష్పాలు తుడుచుకున్న కారణం __________

**ఊ) పాఠ్యాంశం చక్కగా చదివి కింది సంఘటనలను వరుసక్రమంలో అమర్చండి.**

1) ప్రధానోపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులను సమావేశపరిచాడు.

2) చుస్కిట్ తల్లిదండ్రులు అందరికీ వేడివేడి టీ, బిస్కట్లు ఇచ్చారు.

3) చుస్కిట్ చక్రాలకుర్చీ వాడటం నేర్చుకుంది.

4) ఆ రోజు విశేషమేమంటే తొమ్మిదేళ్ళ ప్రాయంలోనే మొదటిసారిగా చుస్కిట్ బడికి వెళ్ళే రోజు.

5) మనమంతా కలిసి బడి దారి చదును చేసి కాలువకడ్డంగా చిన్నవంతెన కట్టచ్చుకదా? అన్నాడు అబ్దుల్ ప్రధానోపాధ్యాయునితో

**ఎ) పై గద్యభాగాన్ని చదివి తగిన ప్రశ్నలు రాయండి.**

**ఏ) పాఠంలోని చివరి రెండు పరిచ్ఛేదాలను చదివి తగినప్రశ్నలు రాయండి.**

## III. భాషావగాహన

**అ) సొంత వాక్యాల్లో ఉపయోగించండి.**

(1) ప్రోత్సహించు (2) సాధ్యం

(3) సమావేశము (4) ఉత్సాహపూరితం

**ఆ) పదాన్ని విడదీసి సంధి కార్యం రాయండి.**

(1) విశేషమైన (2) వెళ్ళామంటే

(3) రాయాలని (4) మనమేమైనా

**ఇ) కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాయండి.**

(1) వంటింటి కిటికీ (2) ఎగుడు దిగుడు

(3) ఆటస్థలం (4) చెక్కవంతెన

**ఈ) ఎవరు ఎవరితో అన్నారు.**

1) "చాలా బాగా బొమ్మ లేస్తారు."

2) "నీకు బడికి రావడం ఇష్టమేనా?"

3) "ఆమె కోసం మనమేమైనా చేయగలమా?"

**ఉ) సమాపక, అసమాపక క్రియలు రాయండి.**

1) చుస్కిట్ చాలా పెందలకడనే లేచింది.

2) అబాలే చక్రాల కుర్చీని తెచ్చినపుడు.

3) మనమంతా కలిసి బడిదారిని చదునుచేసి

4) పిల్లలందరూ ఆటస్థలంలోకి చేరారు.

## IV. సృజనాత్మకత

1) మీ స్నేహితుల ఫోటోలను అంటించి ఆల్బమ్ తయారుచేయండి. అందులో వారి కలలను, అభిరుచులను తెలిసికొని రాయండి.

ఉదా:



ప్రసూన

**కల :–** నాకు స్కూల్ బ్యాగ్, టిఫిన్ బాక్స్ తీసి కొని పాఠశాలకు వెళ్ళినట్లు కల వచ్చింది. అంతే కాదు పెద్ద ఉపాధ్యాయురాలినై పిల్లలకు పాఠాలను బోధించాలని కూడా కలలు కంటున్నాను.

**అభిరుచి :–** నాట్యం చేయుట, పాటలు వినుట.

JH7KL7

2) దిగువనీయబడిన అనుసంధాన ఆకృతిని (వెబ్‌ను) పూరించండి.

తొమ్మిదేళ్ళ ప్రాయంలో మొదటిసారి చుస్కిట్ ఆనందంగా బడికెళ్ళేరోజది. అదెలా సాధ్యం అయ్యిందంటే

3) చుస్కిట్ భాష తెలుసుకుందామా?

అమాలే =

అబా–లే =

జుల్లె =

అజ్‌హాంగ్‌లే =

మరికొన్ని పదాలు తెలుసుకొని రాద్దాం

____________

____________

**సమాచార పేటిక తెరుద్దాం.**



- మన చిన్నారి చుస్కిట్ గ్రామం – స్కిట్ పోయల్ 'లే' టౌన్ అచ్చటి ఏప్రికాట్, పాప్‌లర్, విల్లో చెట్లు, ప్రేయర్‌వీల్, వాళ్ళమ్మ చేసే 'సర్–గుర్ టీ'ల చిత్రాలు, సమాచారం అంతర్జాలంలోని ప్రామాణిక సంకేత స్థలాల నుండి సేకరిద్దాం. ప్రాజెక్టు చేద్దాం. లడక్ ప్రాంతపు భౌగోళిక పరిస్థితులు గురించి తెలుసుకుందాం.

**యడాగమ సంధి :–**

సంధిలేని చోట స్వరంబు కంటె పరంబయిన స్వరంబునకు యడాగమంబగు.

**ఆగమము :–** రెండు అచ్చుల మధ్య వేరొక అక్షరము మిత్రుని వలె వచ్చుట.

కింది పదాలను గమనించండి.

**మా + అమ్మ – మామ్మ** అని సంధి జరుగదు.

పై ఉదాహరణలో సంధి కార్యము జరుగలేదు.

రెండు అచ్చుల మధ్య సంధి జరుగనప్పుడు **'యట్'** (య) ఆగమముగా వచ్చును. **మా + య్ + అమ్మ – మాయమ్మ** అనియగును. దీనినే యడాగమము అందురు.

**మీ + ఇల్లు = మీల్లు** అని కాదు

**మీ + య్ + ఇల్లు = మీ యిల్లు**

మొదటి పదము చివరి అచ్చునకు రెండవ పదము మొదటి అచ్చునకు సంధి జరుగుట లేదు. కావున 'యట్' ఆగమముగా వచ్చి **"మీ యిల్లు"** అను రూపము ఏర్పడినది.


- **నేనివి తెలుసుకున్నా:**
- ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని ప్రోత్సహించాలి. వారికి సహాయ సహకారాలను అందించాలి.
- లడక్ లోని భౌగోళిక పరిస్థితి, ఆహారపు అలవాట్లు.

# 10 పర్యావరణ పరిరక్షణ

– శ్రీ బొడ్డు శంకర్

**నేపథ్యం :–**


కింది చిత్రాలను పరిశీలించండి. చర్చించండి. గేయాన్ని చదివి పర్యావరణ పరిరక్షణకు మీ వంతు కృషి చేయండి.



రాఖీ కడతాం. రక్షిస్తాం.







చేయి చేయి కలుపుదాం
పర్యావరణ పరిరక్షణ చేపట్టుదాం


పదం పదం పాడుదాం
ప్రకృతి సమతుల్యాన్ని సాధించుదాం

పైరు పచ్చ నేలలు అంతరించుచున్నవి
అడవులను పెంచుదాం, నేలకోతనాపుదాం

నీటి కొరత తీరును, సాగునీరు పారును
నీటిని పొదుపు చేద్దాం, జల నిలువలు పెంచుదాం

బొగ్గుపులుసు వాయువు, తగ్గించును ఆయువు
చెట్టు చేమ పెంచుదాం, ప్రాణ వాయువు పంచుదాం





చెత్త చెదారాలను తడి పొడి రీతిగా
వేరు వేరు చేద్దాం ఎరువులుగా వాడుదాం

ప్లాస్టిక్కుల వాడుక తగ్గించుము నేడిక
నేల తల్లి కలుషితం కాకుండా ఆపుదాం

## I. వినండి-సంభాషించండి.

### అ) వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేయండి.

1) పరిశుభ్రతను పాటించడం ఆరోగ్యకరం.
2) వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి.
3) ప్రకృతి సమతుల్యతను కాపాడాలి. దానికి నీవేం చేయదలచుకున్నావు?
4) తడి, పొడి చెత్త ఏ విధంగా వేరు చేస్తారు?
5) చెత్త నుండి ఎరువు ఏ విధంగా తయారు చేస్తారు?

## II. శబ్ద సంపత్తి పెంపొందించుకుందాం.

పర్యావరణం = పరిసర ప్రాంతంలోని వాతావరణం;
పరిరక్షణ = కాపాడుట;
ప్రకృతి = సహజ స్వరూపము;
సమతుల్యత = సమానత;
అంతరించుట = కనుమరుగగుట;
ఆయువు = జీవితకాలం;
కలుషితము = మలినము

## III. వినండి-ఆలోచించండి-రాయండి.

**అ) సమాధానాలు రాయండి.**

1) చేయి చేయి కలిపి దేనిని చేపట్టుదాం?
2) పైరుపచ్చ నేలలు అంతరించకుండా వుండాలంటే ఏం చెయ్యాలి?
3) ఆయువు దేనివల్ల తగ్గిపోవును?
4) 'పర్యావరణ పరిరక్షణ' కొఱకు నీవేమి చేయుదువు?
5) పర్యావరణ కాలుష్యము వలన కలుగు నష్టము లేవి?

**ఆ) గేయాన్ని చదివి అర్థం చేసుకుని కింది పట్టికను పూరించండి.**

| చెట్లను పెంచుట వలన కలుగు లాభాలు | చెట్లు కొట్టి వేయుట వలన కలుగు నష్టాలు |
|---|---|
| • నేలకోతను ఆపవచ్చు | • నీటి కొరత ఏర్పడును |
| • | • |
| • | • |
| • | • |

## IV. భాషావగాహన

**అ) కింది పదాలను వాటికి సరైన అర్థాలతో జత చేయండి.**

| | |
|---|---|
| (1) సమతుల్యత | (అ) కనిపించకపోవుట |
| (2) కలుషితము | (ఆ) పాడగుట |
| (3) అంతరించుట | (ఇ) సమానత |
| (4) ప్రాణవాయువు | (ఈ) ఆక్సిజన్ |

**ఆ) మీ పాఠ్యభాగం ఆధారంగా సమానార్థక పదాలతో వాక్యాన్ని తిరిగి రాయండి.**

1) <u>నీటి</u> నిలువలు పెంచుదాం
2) <u>అరణ్యాలను</u> పెంచుదాం
3) <u>కరం కరం</u> కలుపుదాం

**ఇ) కింది గేయపంక్తి ద్వారా కవి చెప్పదలచిన భావాన్ని విశదీకరించండి.**

**నీటికొరత తీరును, సాగు నీరు పారును.**

**ఈ) కింది అంశాలను గూర్చి చర్చించండి.**


1) చెట్లు మనకందించే వాయువు
2) మనకు హాని కలిగించే వాయువు

## V. సృజనాత్మకత

1) పర్యావరణ పరిరక్షణ విషయమై వివిధ కర పత్రాలను తయారు చేయండి.
2) హోళీ | దీపావళి | వినాయక చవితి

పై పండుగలు ప్రకృతి పర్యావరణంతో ముడిపడి వున్నవని మీకు తెలుసు. కాబట్టి పర్యావరణం కలుషితం కాకుండా జరుపుకొనే విధానం ఒక్కొక్క పరిచ్ఛేదంగా రాయండి.

3) పర్యావరణం అనగానే మీకు గుర్తుకువచ్చే పేర్లను మీ స్నేహితునితో చర్చించి రాయండి.




**• నేనివి నేర్చుకున్నా:**

పోస్టర్లు, ప్రకటనలు, బ్యానర్లు, కరపత్రాలు తయారుచేయు విధం.

**తత్పురుష సమాసం:-**

**శ్రీరాముడు తండ్రి ఆనతి మీరని వినయశీలి. ప్రజలను కన్న బిడ్డల వలె పాలించెను. రామరాజ్యములో ప్రజలు సుఖశాంతులతో, భోగ భాగ్యాలతో జీవించేవారు. నాడు చోరభయం వుండేది కాదు. రాజ్యపాలనలో రామునికి అన్నదమ్ములు చేదోడు వాదోడుగా నుండిరి.**

**ఉపా :** కరుణా! "**రామరాజ్యము**" అన్న సమాసానికి విగ్రహవాక్యం చెప్పి దాన్నిబట్టి ఆ సమాసం పేరు చెప్పు.

**కరుణ :** రాముని యొక్క రాజ్యము ఇక్కడ 'యొక్క' అను షష్ఠీ విభక్తి ప్రత్యయం వచ్చింది. అందువలన ఇది షష్ఠీ తత్పురుష సమాసము అవుతుంది మాస్టారు.

**ఉపా :** అవును. విగ్రహవాక్యం చెప్పినపుడు మనం ఏ విభక్తి ప్రత్యయాన్ని ఉపయోగిస్తామో అది ఆ తత్పురుష సమాసము అవుతుంది. కమలా! నువ్వు, "చోరభయము" అన్న పదానికి విగ్రహవాక్యం ఏదో చెప్పగలవా?

**కమల :** "చోర భయము" అనగా చోరుని వలన భయము అని అర్థము. "వలన" అను విభక్తి ప్రత్యయాన్ని ఇక్కడ ఉపయోగించాము. కనుక ఇది పంచమీ తత్పురుష సమాసం అవుతుంది మాస్టారు.

**ఉపా :** సరిగా చెప్పావు. ఇప్పుడు మీరు గ్రహించి ఉంటారు కదా. ఈ తత్పురుష సమాసం ఉత్తరపద ప్రాధాన్యత కలది. ప్రథమా తత్పురుష నుంచి సప్తమీ తత్పురుష వరకు విభక్తి ప్రత్యయాలను ఇప్పుడు మీరు కింది పట్టిక ద్వారా తెలుసుకోండి.

పూర్వకాయము - కాయము యొక్క పూర్వభాగము - ప్రథమా తత్పురుష సమాసము
నెలతాల్పు - నెలను ధరించిన వాడు - ద్వితీయా తత్పురుష సమాసము.
బుద్ధిహీనుడు - బుద్ధిచే హీనుడు - తృతీయా తత్పురుష సమాసము.
గ్రంథాలయము - గ్రంథముల కొఱకు ఆలయము - చతుర్థీ తత్పురుష సమాసము.
దొంగభయము - దొంగవలన భయము - పంచమీ తత్పురుష సమాసము.
రాజకుమారుడు - రాజు యొక్క కుమారుడు - షష్ఠీ తత్పురుష సమాసము.
గృహ కృత్యములు - గృహమందలి కృత్యములు - సప్తమీ తత్పురుష సమాసము.
అసత్యము - సత్యము కానిది - నఞ్ తత్పురుష సమాసము.
(నఞ్ తత్పురుష సమాసమున పదమునకు ముందు 'న' కానీ, 'అ' కానీ ఉండును).

**కింది సమాసాలను జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1) | రామరాజ్యం | అ) నఞ్ తత్పురుష సమాసము |
| 2) | చోరభయం | ఆ) తృతీయా తత్పురుష సమాసము |
| 3) | కాలినడక | ఇ) షష్ఠీ తత్పురుష సమాసము |
| 5) | అసత్యము | ఈ) పంచమీ తత్పురుష సమాసము. |

# ఇంటికో చెట్టు - ఊరికో వనం (హరితసైన్యం)

**కృష్ణ** : తాతయ్య! నానమ్మా! మీరు ఎక్కడికి వెళుతున్నారు?

**తాతయ్య** : సాయంకాలం కదా, నడవడానికై తోట దగ్గరకు వెళ్తున్నాముర!

**నానమ్మ** : ఏమిట్రా! మీరు మా వెంట వస్తారా?

**గాయత్రి** : వస్తాం నానమ్మా!

**నానమ్మ** : సరే పదండి. (తోటకు వెళ్తారు. అక్కడ పిల్లలు ఆడుకుంటారు.)

**గాయత్రి** : తాతయ్యా! చూడండి. కృష్ణ, సీతాకోకచిలుక వెంటపడుతున్నాడు. దాన్ని పట్టుకుంటాడట.


**తాతయ్య** : అరే! కృష్ణా! ఆ సీతాకోకచిలుకను పట్టుకోకు నాయనా. ఆ పూలలోని తేనెను త్రాగనియ్యరా! దానితో నీవూ అటు ఇటు ఎగురుతూ ఆడుకో.

**కృష్ణ** : సరే తాతయ్యా!

**గాయత్రి** : తాతయ్య! ఇక్కడ ఎంత అందమైన పూలు ఉన్నాయి. మంచి చల్లని గాలి వస్తోంది కదూ!

**తాతయ్య** : అవునమ్మా. ఈ చెట్ల గాలి మన ఆరోగ్యానికెంతో మంచిది. అవి మనకు ప్రాణవాయువును ఇస్తున్నాయి. అందుకే "ఇంటికో చెట్టు - ఊరికో వనం" అన్నారు పెద్దలు.

**నానమ్మ** : మీరూ హరితసైన్యంలో చేరండి. పర్యావరణ పరిరక్షణకు మీ వంతు సహాయం చేయండి.





"చెట్లే ప్రగతికి మెట్లు"

# 11 ఆ ఏనుగే కావాలి

**నేపథ్యం:**

మొండి పట్టుదల పట్టావంటే
మొదటికే మోసం వస్తుంది
పది మందిలో మెలిగే వాడికి
పట్టూ విడుపూ ఉండాలి.

- పై పద్యం యొక్క అర్థం ఏమిటి? • ఎవరైన మొండి పట్టుదల పట్టడం చూశావా? అప్పుడు నీకేమనిపించింది?
- ప్రస్తుత పాఠ్యభాగంలో మొండి పట్టుదలవల్ల కలిగిన పర్యవసానం ఏంటో తెలుసుకుందాం.



ఒక ఊళ్ళో మాధవయ్య అని ఒకాయన ఉన్నాడు. ఆయనకి లేకలేక ఒక కొడుకు పుట్టాడు. అతని పేరు చెన్నయ్య. కొడుకు పెరిగి పెద్దవాడయ్యాక మాధవయ్య మంచి సంబంధం వెతికి చాలా వైభవంగా పెళ్ళి చేశాడు. పెళ్ళికి వచ్చిన చుట్టాలందరూ పెళ్ళికొడుకునీ, పెళ్ళి కూతుర్నీ ఏనుగు మీద ఊరేగించాలని పట్టుబట్టారు. మాధవయ్య వాళ్ళ మాట కాదనలేక సరేనన్నాడు.


ఆ ఊళ్ళోనే భూమయ్య అని ఒక ధనవంతుడున్నాడు. అతని దగ్గర ఒక ఏనుగు ఉండేది. మాధవయ్య భూమయ్య ఇంటికి వెళ్ళి రోజుకి నూరు రూపాయలు కిరాయి చెల్లిస్తానని చెప్పి ఏనుగుని అద్దెకి తెచ్చాడు. పెళ్ళి ఊరేగింపు మహావైభవంగా జరిగింది. కాని అకస్మాత్తుగా ఆ ఏనుగు చనిపోయింది.



*వైభవంగా = గొప్పగా; విచారించాడు = బాధ పడ్డాడు; అకస్మాత్తుగా = ఉన్నట్టుండి.*

మాధవయ్య జరిగిన దానికి చాలా విచారించాడు. భూమయ్యకి క్షమాపణ చెప్పుకొని ఏనుగు ఖరీదు చెల్లిద్దామని అతని ఇంటికి వెళ్ళాడు మాధవయ్య. కాని భూమయ్య, మాధవయ్య చెప్పేది వినిపించుకోకుండా అతని మీద మండిపడ్డాడు. ''ఏనుగెత్తు రూపాయలు కుప్ప పోసినా అక్కరలేదు. నాకు ఆ ఏనుగే కావాలి'' అని మొండి పట్టుపట్టాడు భూమయ్య. ''చనిపోయిన ఏనుగే ఎలా వస్తుందండీ? మీకు కావలసినంత డబ్బు తీసుకోండి. మమ్మల్ని క్షమించండి'' అని బతిమాలాడు ఏర్పాటు చేస్తాను. రేపు తెల్లవారు జామున నువ్వే ముందుగా మాధవయ్య ఇంటికి వెళ్ళి అతన్ని పిలువు. అతను బదులు పలకకపోతే నువ్వే తలుపులు తోసుకొని లోపలికి చొరబడు. ఇద్దరూ కలసి ఇక్కడికి రండి'' అని చెప్పి పంపించాడు.

భూమయ్య వెళ్ళిపోయాక రామన్న గారు మాధవయ్యతో ''నువ్వేం భయపడకు మాధవయ్యా. రాత్రి మీరందరూ భోజనాలు చేశాక నిద్రపోయే ముందు వాకిలి తలుపులు గడియ వెయ్యకుండా



మాధవయ్య. అయినా భూమయ్య వినలేదు.

చివరికి మాధవయ్య, భూమయ్య ఇద్దరూ రామన్నగారి సలహా కోసం రాజ సభకి వెళ్ళారు. ఎన్ని విధాల నచ్చ చెప్పినా వినని మొండివాణ్ణి రామన్నగారు మాత్రం ఏం చెయ్యగలరు. అయినా ఏదో ఉపాయం ఆలోచించి భూమయ్యని పక్కకి పిలిచి రహస్యంగా ''భూమయ్యా నువ్వు కోరినట్లు ఆ ఏనుగునే ఇప్పించే ఊరికే చేరవేసి వాటి దగ్గరగా కొత్త కుండలు దొంతరగా ఒక దాని మీద ఒకటి పేర్చి ఉంచండి. తరువాత సంగతి నేను చూసుకుంటాను.'' అన్నాడు. మాధవయ్య సరేనని ఇంటికి వెళ్ళిపోయాడు. రామన్నగారి సలహా ప్రకారం రాత్రి అందరి భోజనాలు అయ్యాక వాకిలి తలుపులు దగ్గరగా చేరవేసి, వాటి దగ్గరే కుండల దొంతి ఉంచాడు. తెల్లవారు జామున భూమయ్య మాధవయ్య ఇంటికి వెళ్ళి తలుపు తట్టి పిలిచాడు.

*మండిపడుట = కోపించుట;*

ఎంత సేపు పిలిచినా ఎవరు పలుకలేదు. భూమయ్యకి కోపం వచ్చి తలుపుల్ని విసురుగా ఒక్క తోపు తోశాడు అంతే దభీమని తలుపులు తెరుచుకోగానే కుండల దొంతులన్నీ పడిపోయి పగిలిపోయాయి.

'ఆకుండలే కావాలనీ' భూమయ్య చేత ఎలాగైనా అవే ఇప్పించమనీ అడిగాడు. "ఆ కుండలే కావాలి అంటే ఎలా మాధవయ్యా? పగిలిపోయిన కుండలు నేను ఎక్కణ్ణించి తేగలను" అన్నాడు భూమయ్య దిగులుగా.



మాధవయ్య లేచి వచ్చి భూమయ్య మీద కసురుకున్నాడు. "నిక్షేపంగా ఉన్న నా కుండలన్నీ పగలగొట్టావు. నా కుండలు నాకు తెచ్చి ఇస్తావా లేదా?" అని గర్జించాడు.

"నువ్వేం దిగులు పడకు మాధవయ్యా కుమ్మరామునుంచి కొత్త కుండలు తెప్పించి ఇస్తాలే" అంటూ భూమయ్య మాధవయ్యని సమాధాన పరచాలని చూశాడు. మాధవయ్య భూమయ్యని రామన్నగారి సభకి తీసుకువెళ్ళాడు. భూమయ్య తన ఇంట్లో కుండలు పగులగొట్టాడనీ, తనకి

అది విని రామన్నగారు రాజసభలోని వారూ విరగబడి నవ్వారు. "భూమయ్యా నువ్వు ఆ ఏనుగే కావాలి అని మొండి పట్టు బడితే మాధవయ్య మాత్రం ఎలా తెస్తాడు? చచ్చిపోయిన ఏనుగును అతడు ఎక్కడనించి తేగలడు చెప్పు?" అని రామన్నగారు నిగ్గదీసి అడిగేసరికి భూమయ్య సిగ్గుపడి తలవంచుకుని సభలో నుంచి వెళ్ళిపోయాడు. ఉపాయంతో, యుక్తితో మాధవయ్యను అపాయం నుంచి తప్పించి నేర్పుగా తీర్పు చెప్పినందుకు మహారాజూ, రాజదర్బారులోని సభ్యులు రామన్నగారిని ఎంతగానో పొగిడారు.

*దొంతి = ఒక దానిపై ఒకటి పేర్చుట; సమాధానపరుచు = నచ్చ చెప్పు; కుమ్మరాము/కుమ్మరావం = బంకమట్టితో చేసిన పచ్చికుండలను కాల్చడానికి ఏర్పరచిన బట్టీ.*

## I. వినండి-సంభాషించండి.

1) "పట్టు పట్టుట" అంటే ఏమిటి?
2) 'యుక్తితో కార్యాన్ని సాధించవచ్చు'- అన్న విషయంపై నీకు తెలిసిన కథను మిత్రునికి పరిచయం చేయి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1) పెళ్ళి కొడుకునీ, పెళ్ళికూతురినీ ఊరేగించాలనుకున్నది.
   (అ) పల్లకిలో (ఆ) గుర్రం మీద
   (ఇ) ఏనుగు మీద (ఈ) కారులో
2) మాధవయ్య, భూమయ్యకి ఇస్తానన్న కిరాయి.
   (అ) నూరు రూపాయలు
   (ఆ) యాభై రూపాయలు
   (ఇ) పదివేలు
   (ఈ) లక్ష
3) తలుపుకి దగ్గరగా ఉంచినవి.
   (అ) బిందెలు (ఆ) గిన్నెలు
   (ఇ) పళ్ళెములు (ఈ) కుండలు

### ఆ) సమాధానాలు రాయండి.

1) ఏనుగు ఎవరి వద్ద ఉండెను?
2) రామన్న సలహా ప్రకారం మాధవయ్య ఏం చేశాడు?
3) భూమయ్య దిగులుగా మాధవయ్యతో ఏమన్నాడు?
4) భూమయ్య, మాధవయ్య మీద ఏమని మండి పడ్డాడు?
5) మాధవయ్య ఏమని బతిమాలాడు?
6) మాధవయ్యకు రామన్న ఏమి సలహా ఇచ్చాడు?

### ఇ) ఎవరు, ఎవరితో అనిరి.

1) "నాకు ఆ ఏనుగే కావాలి."
2) "నువ్వే తలుపులు తీసుకొని లోపలికి చొరబడు."
3) "నిక్షేపంగా ఉన్న నా కుండలన్నీ పగులగొట్టావు."

### ఈ) ఖాళీలను పూరించండి.

1) పెళ్ళి ఊరేగింపు ____________గా జరిగింది.
2) ఏనుగెత్తు రూపాయలు ____________ పోసినా అక్కరలేదు.
3) నువ్వు కోరినట్లు ఆ ____________ నే ఇప్పించే ఏర్పాటు చేస్తాను.
4) తలుపుల దగ్గరే కుండల ____________ ఉంచాడు.
5) మొండి పట్టుదల పట్టావంటే ____________ కే మోసం వస్తుంది.

### ఉ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి.

1) తెల్లవారు జామున భూమయ్య రామన్నగారి ఇంటికి వెళ్ళి తలుపు తట్టాడు. ( )
2) భూమయ్యకి కోపం వచ్చి తలుపుల్ని విసురుగా ఒక్క తోపుతోశాడు. ( )
3) రామన్నగారు మాధవయ్యతో నువ్వేం భయపడకు మాధవయ్యా అన్నాడు. ( )
4) మాధవయ్య సరేనని రాజసభకి వెళ్ళి పోయాడు. ( )

## III. భాషావగాహన

### అ) కింది పదాలను వాటి సమానార్థములతో జతపరచండి.

| | | |
|---|---|---|
| 1) వైభవంగా | (_____) | (అ) ఉన్నట్టుండి |
| 2) కిరాయి | (_____) | (ఆ) గొప్పగా |
| 3) అకస్మాత్తుగా | (_____) | (ఇ) కోపించుట |
| 4) మండిపడుట | (_____) | (ఈ) అద్దె |

**ఆ) వాక్యాంగాలను గుర్తించండి.**

1) మాధవయ్య కుండలను దొంతర్లుగా పేర్చాడు.
2) మాధవయ్య భూమయ్యను సభకు తీసుకొని వెళ్ళాడు.
3) సభ్యులు రామన్నను ఎంతగానో పొగిడారు.

**ఇ) సామాన్య, సంయుక్త, సంశ్లిష్ట వాక్యాలలో ఏ రకానికి చెందినవో తెల్పండి.**

1) అతని దగ్గర ఒక ఏనుగు ఉండేది.
2) మమ్మల్ని క్షమించండి అని బ్రతిమలాడాడు మాధవయ్య. అయినా భూమయ్య వినలేదు.
3) మాధవయ్య, భూమయ్య రామన్నగారి సలహా కోసం రాజసభకు వెళ్ళారు.

**ఈ) పదాన్ని విడదీసి సంధి కార్యం రాయండి.**

(1) చుట్టాలందరు (2) చెల్లిస్తానని
(3) కావాలని (4) కుండలన్నీ
(5) పగులగొట్టాడని (6) ఊరేగించాలని

**ఉ) విగ్రహవాక్యం రాసి ఏ సమాసమో తెల్పండి.**

(1) రాజసభ (2) వాకిలి తలుపు
(3) కుండల దొంతి (5) ఏనుగు ఖరీదు

**ఊ) గీతగీసిన పదాలు సమాపక, అసమాపక క్రియలలో ఏ రకమునకు చెందినవో గుర్తించి రాయండి.**

1) ఏనుగును అద్దెకి తెచ్చాడు.
2) వాకిలి తలుపు దగ్గరగా చేరవేసి
3) ఎంతసేపు పిలిచినా ఎవరూ పలుకలేదు.
4) వారు విరగబడి నవ్వారు.
5) రామన్న గారు నిగ్గదీసి

**ఋ) కింది జాతీయాలకు అర్థాలను రాసి సొంత వాక్యాలలో ఉపయోగించండి.**

1) మొండిపట్టు పట్టుట 2) నిగ్గదీయుట

**ౠ) "తపీమని, ఛెళ్ళుమని, భళ్ళుమని" పదాలను సొంత వాక్యాల్లో రాయండి.**

ఉదా : ధభీమని తలుపులు తోశాడు.
ఫెడేలుమని గాడిద తన్నింది.

**ఎ) ఏ విభక్తో రాయండి.**

1) మాధవయ్య భూమయ్య ఇంటికి వెళ్ళాడు.
2) రాజసభలోని వారందరూ పగలబడి నవ్వారు.
3) రామన్నగారు యుక్తితో తీర్పు చెప్పారు.

**ఏ) సకర్మక, అకర్మక వాక్యాలు గుర్తించండి.**

1) ఏనుగుని అద్దెకి తెచ్చాడు.
2) వాకిలి తలుపు దగ్గరగా చేరవేసి
3) ఎంతసేపు పిలిచినా ఎవరూ పలుకలేదు.



**గ్రంథాలయ సమయం:**

1) మర్యాదరామన్న కథలు చదివి, ఒక దానిని సొంత వాక్యాలలో రాద్దాం.
2) పరమానందయ్య శిష్యుల కథలు, భారత, భాగవత, రామాయణ కథలు, ఈసప్ నీతి కథలు, కాశీమజిలి, సింద్‌బాద్ కథలు, బైబిల్ కథలు చదువుదాం.

- **నేనివి నేర్చుకున్నా:**
- మొండి పట్టుదల పట్టరాదు.
- సర్దుకు పోతూ సమస్యలను పరిష్కరించుకోవాలి.

JMOCPH

**సృజనాత్మకత :-**

**నవ్వితేనూరేళ్ళు :**






కొంటె : కొంగ ఒంటి కాలిమీదే ఎందుకు జపంచేస్తుంది?

కోసంగి : రెండు కాళ్ళు ఎత్తితే పడిపోతుంది కనుక.



**మీరే సొంతంగా ఒక జోకు రాయండి**

"పుటుక్కు జరజర...
డుబుక్కు... మే."
దీనికి సంబంధించిన
తెనాలి రామలింగని కథను తెలుసుకోండి.





**చిత్రంలోని వ్యక్తి తనతో ఉన్న 'మేక-ఆకులకట్ట-పులి'ని నది దాటించాలి. కానీ...**

1. పడవలో ఒకసారి ఒక్కదాన్ని మాత్రమే తీసుకు పోవాలి.


2. ఎన్ని సార్లైనా అవతలి ఒడ్డుకు వెళ్లి రావచ్చు.

3. 'మేక-ఆకుల కట్ట' లేదా 'పులి- మేకల్ని' ఒకటిగా వదిలిపెట్ట కూడదు. ఒకదాన్నొకటి తినేస్తాయి. అలా అస్సలు జరగకూడదు.

అందువల్ల అతనేమో అర్థంగాక బుర్ర గోక్కుంటున్నాడు. మీరైనా బాగా ఆలోచించి ఎలా చెయ్యాలో అతనికి ఒక చీటీలో రాసివ్వండి.

# ఉల్లిలొల్లి


పఠనం



టమాట, మిర్పకాయ, వుప్పు, వుల్లిగడ్డ, ఐస్‌క్రీం మంచి దోస్తులు, యెప్పుడు జూశినా ఆడుకుంట పాడుకుంట సంతోషంగ వుండేటియి ఒకదాన్తోటి ఒకటి యెప్పుడు గూడ లొల్లివెట్కోకపోయేటియి. అది జూశి అందరు దోస్తులంటె యెట్లుండాల్నో యీటిని జూశే నేర్సుకోవాలె అన్కునేటోల్లు.


ఒగనాడు  అయన్ని గల్శి  గుడికివోదామని పయనమైనయ్. కొంచెమంత దూరంబోంగనే ఒక పార్కు గనవడ్డది. అండ్ల జెరశేపు ఆడుకొనివోదామని అయన్ని లోపలికివోయినయ్.

మస్తు శేపు శెట్ల కింద పచ్చగడ్డిల ఆడుకున్నయ్. ఆడొక స్విమ్మింగ్ పూల్ గనవడంగనే అన్నిటికి తానం జెయ్యాలనిపిచ్చింది.  ఐస్‌క్రీం నాకు నీల్లంటే మస్తు బయం అయితది. నేనీడనే గట్టున కూకుంట అంది




మిగిలినవన్ని గల్శి అండ్ల దుంకి యీత గొట్టుడు మొదల్వెట్టినయ్. జెరసేపయినంక బైటికొచ్చి జూస్కుంటె వుప్పు గనవడలె. అది నీల్లల్ల గరిగిపోయ్యింది.


అది జూశి దోస్తులన్ని ‘‘అయ్యో మా పానానికి పానమైన దోస్తు సచ్చిపొయ్యిందే! అని వొలవొల యేడ్శినయ్. ఆన్నించి యెల్లి గుడి తొవ్వవట్టినయ్. పైనించెల్లి యెండ సర్శిగొడ్తుంది. జెరంత దూరంబోంగనె యెండకు ఐస్‌క్రీం



కరిగిపోయ్యింది.

అది జూడంగనే మిలిగిన దోస్తులు యేడుపందుకున్నయ్. "మా ఐస్‌క్రీం దోస్తు మంచోడుండె! ఈడుగూడ గిట్ల పాయె గదా!" అన్కుంట శోకాలువెట్టినయ్.

టమాట, వుల్లిగడ్డ, మిర్చకాయ రోడ్ మీదకెల్లిపోతుంటె ఓటల్ గనవడ్డది. చాయ్ దాగుదామని అండ్లకు వొయినయ్ అప్పుడా ఓటలాయిన బజ్జీలు జేస్తుండు అయిన వుర్శిపోయ్యి మిర్చకాయని తన ఓటల్ల మిర్చకాయే అన్కొని దాన్ని పిండిల వుంచి నూనెలేశిండు. అది జూశి వుల్లిగడ్డ, టవూట గోడుగోడున యేడ్శినయ్. "మన దోస్తులందర్ని పోగొట్టుకుంటున్నమ్! యేందీ శెని!" అని బాదవడుకుంట గుడికి జేరుకున్నయ్.




గుడిల మస్తు జెనాలున్నరు. దేవుని దర్శనం కోసం పెద్ద పెద్ద లైన్లువట్టిరు. టవూట, వుల్లిగడ్డ గూడ లైన్ల నిలవడ్డయి. జెనం యెన్కకు వుుంగలికి నూకేస్కుంటున్నరు. అండ్ల యెవలో టమాటని కసక్కున దొక్కిరు. అది పగిలిపోయి యేడికాడికి శిల్లం కల్లం అయింది.

అది జూడంగనే వుల్లిగడ్డ దిమ్మరపోయ్యింది! కండ్లెంబడి నీల్లు ఆగలేదు. "ఓరి దేవుడా యేందిది! మా దోస్తులందరు యిట్లయిపాయె! అందరు పోతె నేనేడ్శిన. నేను పోతే నాకెవలు యేడుస్తరు?" అని గట్టిగ యేడ్సుడు మొదల్వెట్టింది.

వుల్లిగడ్డ యేడ్పుయిని దేవుడు అయ్యో పాపం అన్కుండు దాని ముంగల ప్రత్తెక్షమైండు. "బాధ పడకే వుల్లిగడ్డ! యిగ నుంచి నిన్ను కోసినోల్లే నీ కోసం యేడుస్తరు!" అని వొరమిచ్చి మాయమయ్యిండు. గందుకే మనం వుల్లిగడ్డ గోశినప్పుడల్ల దాని కోసం యేడుస్తుంటం.

# 12 రాణి రుద్రమదేవి

**నేపథ్యం:-**



- ఈ చిత్రం ఎవరిది?
- ఆమె గురించి 5 వాక్యాలు చెప్పండి.
- ఇటువంటి మరికొందరు వీరవనితల గురించి చెప్పండి.

– ప్రస్తుత పాఠ్యభాగంలో రుద్రమదేవి గురించి తెలుసుకుందాం.

స్త్రీలు అబలలుకారు సబలలే అని నిరూపించిన వారు మన దేశమున ఎందరో కలరు. వారిలో తెలుగునాట ప్రసిద్ధికెక్కిన వీరవనితలలో రుద్రమదేవి ఒకరు.



క్రీ.శ. 13వ శతాబ్దమున తెలుగు దేశమును కాకతీయ ప్రభువులు పాలించిరి. వారి రాజధాని ఓరుగల్లు. కాకతీయ ప్రభువులలో గణపతిదేవ చక్రవర్తి ముఖ్యుడు. అతనికి రుద్రమ్మ, గణపమ్మ అను ఇద్దరు కుమార్తెలు. కుమారులు లేరు. కుమార్తెలనే కుమారులుగా చూచుకొనుచు వారికి అతడు అన్ని విద్యలు నేర్పించెను. అల్లారు ముద్దుగా పెంచుకొనెను. అతడు రుద్రమదేవిని కుమారుని వలె చూచుకొనుటయేగాక 'రుద్రదేవుడు' అని కూడా పిలుచుచుండెడివాడు.

గణపతి దేవుడు రుద్రమ్మ, గణపమ్మలకు గురువుల నేర్పాటు చేసి రణవిద్యను నేర్పించెను. రుద్రమ దేవి బాల్యముననే గుఱ్ఱపుస్వారి, కత్తిసాము, శస్త్ర ప్రయోగము మొదలగు విద్యలయందు ఆరితేరినది. రణవిద్యతోపాటు రాజనీతిని కూడా గణపతి దేవుడు వారికి నేర్పించెను. గణపతి దేవుడు రాజ కార్యములను చూచునపుడు రుద్రమదేవిని తన చెంత ఉంచుకొనెడివాడు. అందువలన ఆమె రాజకీయములను పరిపాలనా పద్ధతులను కూడా చక్కగా గ్రహించెను.

పెండ్లి వయసురాగానే గణపతిదేవుడు తన కుమార్తెలిద్దరికి వివాహము చేసెను. రుద్రమదేవి పెండ్లి నిడదవోలును పాలించుచున్న చాళుక్య వంశ రాజైన వీరభద్రేశ్వరునితో వైభవముగా జరిగెను. రుద్రమ్మకు ఇరువురు పుత్రికలు కలిగిరి. పిన్నవయసులోనే ఆమె భర్తను కోల్పోయెను.

*శస్త్రము = ఆయుధము; ఆరితేరుట = నేర్పరియగుట; రణము = యుద్ధము*

గణపతిదేవుడు తన మంత్రియైన శివదేవయ్యకు తన అనంతరము రుద్రమదేవికి పట్టము కట్టవలసినదిగా ఆజ్ఞాపించి క్రీ.శ. 1260వ సంవత్సరమున మరణించెను. ఇదే సంవత్సరమున రుద్రమ్మ ఓరుగంటి సింహాసనమును అధిష్టించి చక్రవర్తినియై కాకతీయ సామ్రాజ్యమును పరిపాలింపసాగెను.

రుద్రమదేవి పురుష వేషము దాల్చి, కొలువు తీర్చి మంత్రులతో ఆలోచనలు జరిపెడిది. ప్రజల కష్ట సుఖములను విచారించుచుండెడిది. కంటికి రెప్పలా రాజ్యాన్ని కాపాడుకునేది.

రుద్రమ్మను ప్రజలందరు ఎంతో భక్తి శ్రద్ధలతో సేవించుచుండెడివారు. సామంతులలో కొందరి వలన ఆమె అనేక కష్టములు ఎదుర్కొనవలసి వచ్చెను. చోళ రాజేంద్రుడు, పల్లవ రాజు, కొప్పెరుం జంగడు మొదలగు వారు ఆమెపై దండెత్తి రాగా, రుద్రమదేవి ఆధిపత్యమును అంగీకరించని సామంతులును వారితో చేయి కలిపిరి. అపుడు రుద్రమదేవి తనకు విశ్వాసపాత్రులైన సేనాపతులను సైన్యములతో శత్రువుల మీదకు పంపెను. రుద్రమ్మకు అండదండగా నిల్చిన వారిలో అంబదేవుడు ముఖ్యుడు. అతడు శత్రువులనందరిని తరిమికొట్టెను. ఓడిపోయిన సామంత రాజులందరు రుద్రమదేవిని చక్రవర్తినిగా అంగీకరించిరి.

ఒకప్పుడు దేవగిరి యాదవరాజు ఓరుగల్లును ముట్టడించెను. రుద్రమదేవి కత్తిపట్టి యుద్ధ రంగమున దూకి యాదవరాజును జయించెను. ఈ వార్త విన్న మిగిలిన శత్రురాజులును రుద్రమ్మ సామాన్య స్త్రీ కాదని తలచి ఆవిడ 'అడుగులకు మడుగులొత్తిరి'. ఈమెకు 'రాయగజకేసరి' అను బిరుదు కలదు.



రుద్రమ్మ రాజ్యము చేయు కాలమున దేశము సుభిక్షముగా ఉండెను. రత్నాల వ్యాపారము విరివిగా జరుగుచుండెను. రుద్రమదేవి అనేక దేవాలయములను కట్టించెను. చెరువులను త్రవ్వించెను. బాటసారుల కొరకు అనేక సత్రములు కట్టించెను. ప్రజలు తనను 'అంబ' అని పిలుచుటచే ఆ పేరు మీద 'అంబాల' అను పట్టణమును

విశ్వాసపాత్రులు = నమ్మకస్తులు; అండగా = సహాయముగా

నిర్మించెను. రుద్రమదేవి అనేక ధర్మకార్యములను చేయుచు ప్రజలను కన్న బిడ్డల వలె పరిపాలించెను.

రుద్రమ్మ, ముమ్మడమ్మ కుమారుడైన ప్రతాపరుద్రునకు తన రాజ్యములో కొంత భాగమును అప్పగించెను.

ఒకసారి రుద్రమదేవి 'ఏకవీర' దేవతను పూజించుటకై మొగలిచెర్ల వెళ్ళెను. అపుడు హరిహరుడు, మురారి అనువారు ఆమెపై దండెత్తగా ఆమె వారిని తన కత్తికి బలిచేసెను. అదే సమయమున దేవగిరి మహాదేవరాజు హఠాత్తుగా ఓరుగల్లును ముట్టడించెను. అపుడు తెలుగు వీరులు రుద్రమదేవికి 'జేజేలు పలుకుచు' వెంటరాగా, ఆమె కదనరంగమున దూకి శత్రువులను మట్టి కరిపించినది. ఓడిపోయిన మహాదేవరాజు ఆమెకు కోటినాణెములు ఇచ్చుకొనెను.

ఈ విధముగా రుద్రమదేవి ఎన్ని తిరుగుబాట్లు, యుద్ధములు సంభవించినను, వాటిని అణచివేసెను. అందరు ప్రశంసించునట్లుగా కాకతీయ సామ్రాజ్యమును ముప్పది ఐదు సంవత్సరములు పాలించి, క్రీ.శ. 1295వ సంవత్సరమున కీర్తిశేషురాలయ్యెను.

## I. వినండి-సంభాషించండి.

1) అంతరిక్ష యానంలో పేరు గాంచిన వనితలను గురించి చెప్పండి.
2) మన మొదటి మహిళా గవర్నరు ఎవరు?
3) మన మొదటి మహిళా ప్రధానమంత్రి ఎవరు?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) సమాధానాలు రాయండి.

1) గణపతిదేవ చక్రవర్తి ఎవరు? అతని కుమార్తెల పేర్లేమి?
2) రుద్రమదేవిని తండ్రి ఏమని పిలిచేవారు?
3) గణపతి దేవుడు శివదేవయ్యను ఏమని ఆజ్ఞాపించెను?
4) రుద్రమదేవి శత్రువులను ఏవిధంగా తరిమికొట్టింది?
5) మహాదేవరాజును రుద్రమ్మ ఏ విధంగా మట్టి కరిపించింది?

### ఆ) 60 పుటలోని మూడవ పేరా చదివి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(గణపతి దేవుడు రుద్రమ్మ, గణపమ్మలకు నుండి చక్కగా గ్రహించెను వరకు)

ప్రశ్నలు:-

1) రుద్రమ్మ నేర్చిన విద్యలు ___________
2) రుద్రమ్మ తండ్రి ___________
3) రణవిద్య అనగా ___________
4) రుద్రమ్మ పరిపాలన పద్ధతులను గ్రహించిన విధము ___________

## III. భాషావగాహన.

### అ) సొంతవాక్యాలు

1) అడుగులకు మడుగులొత్తు
2) ఆరితేరు
3) జేజేలు పలుకు

### ఆ) గీతగీసిన ప్రత్యయాలు ఏ విభక్తులో రాయండి.

1) రుద్రమ్మకు ఇరువురు పుత్రికలు కలిగిరి.
2) కొలువు తీర్చి మంత్రులతో ఆలోచనలు జరిపెడిది.
3) బాటసారుల కొరకు అనేక సత్రములు కట్టించెను.

*కదనము = యుద్ధము; ప్రశంసించు = పొగడు, మెచ్చుకొను.*

4) ప్రజలను కన్నబిడ్డల వలె పరిపాలించెను.

**ఇ) కింది వాక్యాలు సామాన్య, సంయుక్త, సంశ్లిష్ట వాక్యాలలో ఏ రకమునకు చెందినవో రాయండి.**

1) రుద్రమదేవి మొగలిచెర్లకు వెళ్ళెను.
2) రుద్రమదేవి కాలంలో ఎన్నో తిరుగుబాట్లు, యుద్ధములు సంభవించెను.
3) రుద్రమదేవి పురుష వేషముదాల్చి, కొలువు తీరెను.

**ఈ) జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1) కత్తిసాము | – | ద్వంద్వ సమాసము |
| 2) రత్నాలవ్యాపారము | – | తృతీయాతత్పురుష సమాసము |
| 3) భక్తి శ్రద్ధలు | – | షష్ఠీ తత్పురుష సమాసము |

**ఉ) సంధిచేసి రాయండి.**

1) ప్రసిద్ధికి + ఎక్కిన
2) భద్ర + ఈశ్వరుడు
3) సింహ + ఆసనము
4) మడుగులు + ఒత్తిరి

**ఊ) భాషాభాగాలను గుర్తించండి.**


1) పిన్న వయసులోనే ఆమె భర్తను కోల్పోయెను.
(అ)నామవాచకం (ఆ) క్రియ
(ఇ) సర్వనామం

2) అపుడు తెలుగు వీరులు రుద్రమ దేవికి జేజేలు పలికిరి.
(అ) క్రియ (ఆ) సర్వనామము
(ఇ) అవ్యయం

3) ఆమె అనేక కష్టములను ఎదుర్కొన వలసి వచ్చెను
(అ) విశేషణం (ఆ) అవ్యయం
(ఇ) క్రియ

**ఋ)సకర్మక, అకర్మక వాక్యాలు రాయండి.**

1) గణపతి దేవుడు శివదేవయ్యను ఆజ్ఞాపించాడు.
2) రుద్రమదేవి కాకతీయ సామ్రాజ్యమును పరిపాలింపసాగెను.
3) రుద్రమ్మకు అండదండలుగా నిలిచిరి.



**సమాచార పేటిక తెరుద్దాం!**

చానమ్మ గురించి అంతర్జాలము నుండి ప్రామాణిక సమాచారం సేకరిద్దాం.

## IV. సృజనాత్మకత

**అ) కింది గడులలో దాగిన దిక్కుల పేర్లను వెతికి గుర్తించి రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| జ | డి | ఆ | శా | ప | డ | మ | ర |
| న | గ్నే | మ | వి | ఈ | ల | ణ | టె |
| యం | పే | ర | గా | న | శా | పే | ద |
| కొ | స | తూ | మై | వా | ది | న్యం | ర |
| శా | గు | జ | ర్పు | యు | రా | వి | ఉ |
| ద | మ | శ్యా | తో | వ్యం | న | త్త | మె |
| క్షి | డి | రా | లు | సు | రం | వి | రా |
| ణం | పా | లి | నై | రు | తి | న | ట |

**ఆ) తెలిసికొని పూరించండి.**


| రాష్ట్రం | – | రాజధాని |
|---|---|---|
| 1) మహారాష్ట్ర | – | ముంబయి |
| 2) కర్ణాటక | – | ________ |
| 3) ఆంధ్రప్రదేశ్ | – | ________ |
| 4) తెలంగాణ | – | ________ |
| 5) తమిళనాడు | – | ________ |

ఇ) కింది విషయాలను స్నేహితులతో చర్చించండి.

నాడు కాకతీయ సామ్రాజ్యాన్ని రాణిరుద్రమ్మ పరిపాలించారు.

1) నేడు రాచరికం వుందా?
2) నేడు ఎవరు ప్రజలను పరిపాలిస్తున్నారు?
3) ప్రజలు ఎవరిని ఎన్నుకొంటారు?
4) ప్రభుత్వం ఎలా ఏర్పడుతుంది?

ఈ) దిగువనీయబడిన 'వెబ్'లోని మధ్యపదమునకు సంబంధించిన పదాలను రాసి వాటి అర్థాలను తెలుసుకోండి.




ఉ) కింది పదాలలోని తప్పులను గుర్తించి పాఠ్యాంశం ఆధారంగా సవరించి రాయండి.

1) చక్రవర్తినిమై = ____________
2) బక్తి శ్రధలు = ____________
3) శస్త్రప్రయొగము = ____________
4) సమ్రుజము = ____________

## సారాంశలేఖనం

• కింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఏ. పి.జె అబ్దుల్ కలామ్ అని ప్రముఖంగా పిలువ బడే డాక్టర్ అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ రామేశ్వరంలో క్రీ.శ. 1931 అక్టోబర్ 15న పుట్టారు. ఈయన భారతదేశపు 11వ రాష్ట్రపతి. ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్తగా పేరుపొందిన కలాం ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజనీర్‌గా పనిచేశారు. తన పుస్తకం "ఇండియా 2020"లో క్రీ.శ. 2020 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. మిస్సైల్ మ్యాన్‌గా పేరుపొందిన అబ్దుల్ కలామ్ భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు ఆయన తన గురించి ఇలా చెప్పుకున్నారు. "నేను ఉదయం నాలుగు గంటలకు నిద్ర లేచేవాడ్ని. మా అమ్మ ఉదయాన్నే నన్ను నిద్రలేపేది. స్నానం చేసి ట్యూషన్‌కి వెళ్ళేవాడిని. నేను ట్యూషన్ పూర్తి చేసుకొచ్చేసరికి మా నాన్న నమాజ్‌కు తీసుకెళ్ళడానికి సిద్ధంగా ఉండేవారు. ఆ కార్యక్రమం పూర్తి అయ్యాక రైల్వే స్టేషన్‌కి వెళ్ళేవాడ్ని. మద్రాసు నుంచి వచ్చే దిన పత్రికల పార్సిల్‌ని తీసుకొని వాటిని పంపిణీ చేసే వాడ్ని. ఈ విధంగా పని చేస్తునే చదువుకున్నా".

1) అబ్దుల్ కలామ్ రాసిన పుస్తకమేది?
2) కలామ్ గారి పూర్తి పేరేమి?
3) అబ్దుల్ కలామ్ ఏమని పేరు పొందారు?
4) కలామ్ ఏ విధంగా చదువుకున్నారు?

**ద్వంద్వ సమాసము :-**

ఉపా : రవీ! నీవు 'సుఖ శాంతులు' అన్న సమాసానికి విగ్రహ వాక్యం చెప్పు.

రవి : సుఖమును, శాంతియును.

ఉపా : ఈ సమాసములో రెండు పదాలకు సమానమైన ప్రాధాన్యత ఉంటుంది. కనుక దీనిని 'ద్వంద్వ సమాసము' అంటారు. ఇట్టివే 'అన్నదమ్ములు', 'చేదోడు వాదోడు' భోగభాగ్యాలు' మొదలగునవి.

# 13 ప్రకృతి వైపరీత్యాలు

**నేపథ్యం:-**


- పాతకాలంలో కిరాణా వస్తువులను, కూరగాయలను ఎలా తెచ్చుకొనేవారు ?
- ప్రభుత్వం ప్లాస్టిక్ సంచులను ఎందుకు నిషేధిస్తుంది ?
- పాతబట్టలు, కుట్టుమిషన్ దగ్గర మిగిలిపోయిన బట్టల ముక్కలతో సంచులు కుట్టి కూడలిలో పంచి జనజాగృతి కల్గించండి.





- ప్రకృతి సిద్ధంగా సంభవించే విపత్తులను ____________ అంటారు. వీటి గురించి ఈ పాఠ్యభాగంలో తెలుసుకుందాం.

(తరగతి గది లోనికి ఉపాధ్యాయుడు ప్రవేశిస్తారు.)




**విద్యార్థులు** : నమస్కారం సార్!

**ఉపా** : నమస్కారం! కూర్చోండి.

**విద్య** : సార్! ఈ రోజు మాకు ప్రకృతి వైపరీత్యాల గురించి పాఠం చెప్తానన్నారు కదా!

**ఉపా** : అవును. దాని గురించే ఇదిగో ఈ క్యాలెండరు తెచ్చాను.

**శ్యామ్** : సార్! క్యాలెండరులో ప్రకృతి వైపరీత్యాలు పాఠం ఉందా?

**ఉపా** : మీకు చేప్పే పాఠానికి సంబంధించిన చిత్రాలు పాత క్యాలెండరులో అంటించాను.

**సరళ** : ప్రకృతి అంటే ఏమిటి సార్?

**ఉపా** : (క్యాలెండరులోని చిత్రాలను చూపుతూ) ఆకాశంలోని సూర్య, చంద్ర, నక్షత్రాలు మరియు భూమిపై గల గాలి, నీరు, పశు పక్ష్యాదులు, కొండలు-కోనలు, చెట్లు-చేమలు, భూగర్భ ఖనిజాలు, నదులు, సముద్రాలు మరియు మనమంతా ప్రకృతిలోని వారమే.

**సలీం** : ప్రకృతి వైపరీత్యాలు అంటే ఏమిటి సార్?

**ఉపా** : ప్రకృతిలో అకస్మాత్తుగా కొన్ని విపరీతమైన పరిణామాలు సంభవిస్తూ ఉంటాయి. వాటినే 'ప్రకృతి

వైపరీత్యాలు' అని అంటారు.

**అభిషేక్** : అంటే వర్షాలు, వరదలు కదా సార్!

**ఉపా** : అనేకాదు. ప్రకృతి వైపరీత్యాలు చాలా రకాలుగా ఉంటాయి. అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగి పడుట, భూకంపాలు, ఉప్పెనలు, తుఫానులు సునామీలు, అగ్ని పర్వతాల ప్రేలుడు మున్నగునవి.

**శ్యామ్** : సార్! అతివృష్టి, అనావృష్టి అంటే ఏమిటి?

**ఉపా** : వర్షపాతం ఎక్కువైతే అతివృష్టి. వర్షపాతం అసలు లేకపోతే అనావృష్టి. ఈ రెండింటి వలన నష్టాలే జరుగుతాయి.

**సరళ** : ఏం నష్టం కలుగుతుంది సార్?

**ఉపా** : అతివృష్టి వలన ఆనకట్టలు తెగిపోయి వరదలు వస్తాయి. కొండ చరియలు కూడా విరుచుక పడతాయి. 30 జూలై 2014లో మహారాష్ట్రలోని పుణె జిల్లాకు చెందిన మాలిన్ గ్రామంలో కొండ చరియలు విరిగిపడ్డాయి. తెల్లవారు జామున ఆ గ్రామ ప్రజలు నిద్రావస్థలో వుండగా ఈ విపత్తు సంభవించింది. కుండపోత వర్షం వలన బురద మట్టితో కూడిన కొండ చరియల క్రింద ప్రజలు సజీవసమాధి అయ్యారు. దాదాపు 134 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వార్త.

**స్టీఫెన్** : ఈ వరదల వలన అనేక నష్టాలు కలుగుతాయి కదా సార్!

**ఉపా** : వరద నీటితో ఇండ్లు, పంటలు, చెట్లు, రహదారులు కొట్టుకుపోతాయి. పశువుల, మనుష్యుల ప్రాణనష్టం కూడా జరుగుతుంది. నిలువ నీడ లేకుండా బాధపడాల్సివస్తుంది. అనావృష్టి వలన నీటి కొరత సంభవిస్తుంది. భూమి బీటలుబారిపోయి పగుళ్ళు ఏర్పడుతాయి. (అంటూ చిత్రాన్ని చూపుతారు) అకాల వర్షాల వలన పండిన పంటలు పాడైపోతాయి ఆహారధాన్యాల, పశుగ్రాసాల కొరత ఏర్పడుతుంది. ధాన్యాల ధరలు పెరిగిపోతాయి.

**పీటర్** : భూకంపాలు ఎలా వస్తాయి సార్?

**ఉపా** : భూమి అట్టడుగు భాగంలోని రాతి పొరలలో జరిగే ఖండ చలనం వలన, జలాశయాల కొరకు కట్టే ఆనకట్టల వలన హఠాత్తుగా వేగవంతమైన శక్తి విడుదల అవుతుంది. తద్వారా భూగర్భంలో 'కంపనం' ఏర్పడుతుంది. దీనినే 'భూకంపం' అంటారు.

**విజయ్** : అపుడు భూమి కదిలి మనమంతా పడిపోతాము కదా? సార్

**ఉపా** : వస్తు సామాగ్రి కూడా పడిపోతుంది. అందరూ ఈ కంపనాలకు కదిలిపోతారు. 1993 సంవత్సరంలో మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాలో మరియు లాతూర్ జిల్లాలోని 'కిల్లారి'లో భూకంపానికి గురై ఎందరో ప్రాణాలు కోల్పోయారు. కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగింది.

*అతివృష్టి = ఎక్కువ వర్షము కురియుట; అనావృష్టి = అసలు వర్షము పడకుండుట. కంపనము = కదలిక;*
*కోల్పోవుట = పోగొట్టుకొనుట; వైపరీత్యాలు = వివిధ ఆపదలు*

**శ్రావణి** : సముద్రంలో కూడా భూకంపం వస్తుందని మా అన్నయ్య చెప్పాడు. నిజమేనా సార్?

**ఉపా** : అవును. 26 డిసెంబరు 2004 సంవత్సరంలో మన దేశానికి తూర్పు దిశగా ఉన్న ఇండోనేషియాలోని సుమత్రా దీవి వద్ద సముద్రంలో భూకంపం వచ్చింది. సముద్రం లోపల ఉన్న ఇండియా ఫలకం- బర్మాఫలకం ఒకదాని కొకటి ఢీ కొనడం వలన భూమి కంపించింది. పైనున్న జలాలపై దాని ప్రభావం పడి పెద్ద 'సునామీ' వచ్చింది.

**సరళ** : 'సునామీ' అంటే ఏమిటి సార్?

**ఉపా** : సముద్రం కింది భాగాన ఏర్పడిన కంపనాల వలన సముద్ర కెరటాలు ఉధృతానికి దారితీసి అతి వేగంతో ఎగిరిపడతాయి. దీనినే 'సునామీ' అంటారు. ఆనాటి సునామీ ధాటికి ఆరు దేశాల తీర ప్రాంతాలు సర్వనాశనము అయ్యాయి. కొన్ని వేల మంది చనిపోయారు. కోట్లకొలది ఆస్తి నష్టం జరిగింది. నష్టపోయిన దేశాలలో మన భారతదేశం కూడా ఒకటి.

**సలీం** : సార్! తుఫాను, సునామీ ఒకటేనా?

**ఉపా** : ఒకటి కాదు. భూమి మీద, సముద్రంలో అధిక సూర్యరశ్మి కారణంగా వ్యాకోచం చెంది వాయుగుండం ఏర్పడుతుంది. దీని తీవ్రత అధికమై తుఫానుగా మారుతుంది. తుఫాను కేంద్ర భాగాన్ని 'తుఫాను కన్ను' అంటారు. దక్షిణ హిందూ మహాసముద్రంలో ఏర్పడిన హుద్హుద్/ హుద్‌హుద్ తుఫాను 12 అక్టోబరు 2014 నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో అత్యంత తీవ్ర రూపందాల్చింది. దీని ఫలితంగా విశాఖపట్నం తీరంలో సముద్రం 20 మీటర్లు ముందుకు చొచ్చుకువచ్చింది. అలలు దాదాపు 2 నుండి 15 మీటర్లు ఎత్తుకు ఎగిసిపడ్డాయి. ఈ తుఫాను వలన కొన్ని వేల విద్యుత్తు స్థంభాలు నేలకొరిగాయి. రహదారి, రైలు, విమాన మార్గాలు స్తంభించిపోయాయి. విద్యుత్తు, నీటి సరఫరా, నిత్యావసర వస్తువులు దొరకక ప్రజలు అల్లాడి పోయారు. బాధితుల యోగక్షేమాలు తెలుసుకోవడానికి సెల్‌ఫోన్లు కూడా పని చేయలేదు. ధన, ప్రాణ నష్టాలు సంభవించాయి.

**రాజు** : సార్, తుఫాను రావడం మనం తెలుసుకోవచ్చు కదా?

**ఉపా** : వాతావరణ కేంద్రం వారు దూరదర్శన్, ఆకాశవాణి (రేడియో), వార్తా పత్రికల ద్వారా ప్రజలకు హెచ్చరికలు చేస్తారు. అంతేకాకుండా తుఫాను కేంద్రాన్ని కనిపెట్టి, ఆ కేంద్రం సమీపంలో అణువిస్ఫోటన చేయుటవలన తుఫాను తీవ్రతను తగ్గించవచ్చును. దిశను మళ్ళించ వచ్చును. తీర ప్రాంతంలో చెట్లను పెంచినచో తుఫాను తీవ్రతను తగ్గించవచ్చును.

**మేరి** : భూకంపాలను, అగ్ని పర్వతాల ప్రేలుడును ముందుగా తెలుసుకోగలమా సార్?

*నేల కొరగుట = పడిపోవుట; స్తంభించుట = ఆగిపోవుట; నిత్యావసర వస్తువులు = రోజు వారి సామగ్రి*

**ఉపా** : ముందుగా తెలుసుకోవడం కష్టమే. భూకంపాల తీవ్రతను 'రెక్టర్ స్కేల్'తో కొలుస్తారు. భూకంపం ఏ ప్రాంతంలో ఎంత తీవ్ర తరంగాలతో వచ్చిందో 'సిస్మోగ్రాఫ్' అనే పరికరంతో తెలుసుకోవచ్చును. ఇదే పరికరంతో అగ్ని పర్వత ప్రేలుడును ముందుగా తెలుసుకోవచ్చు.

**శ్యామ్** : ఈ ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన వారికి ఎవరు సహాయం చేస్తారు?

**ఉపా** : రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బాధితులకు సహాయం చేస్తాయి. అంతేకాదు అనేక స్వచ్ఛంద సంస్థల వారు కూడా వారికి సహాయ సహకారాలు అందిస్తారు. మనం కూడా మన వంతుగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి నిధికి విరాళాలు పంపవచ్చును.

**విద్యార్థులు:** మేమంతా మా కిడ్డీ బ్యాంక్ నుండి చందాలు ఇస్తాం సార్.

**ఉపా** : శభాష్! అవసరమైనపుడు తప్పక పంపిద్దాం. మీరంతా వార్తాపత్రికలు ఆయా సంచికలలోని ప్రకృతి వైపరీత్యాల రకరకాల చిత్రాలను సేకరించి పాత క్యాలెండర్‌లో అతికించండి. ఇది ప్రతి ఒక్కరు చేయాల్సిన జట్టు పని.




*సంభవించుట = కలుగుట; సమీపము = దగ్గర; స్వచ్ఛంద = తమంత తాముగా*

## I. వినండి-సంభాషించండి-చెప్పండి.

1) ప్రకృతి అని దేనిని అంటారు?
2) భూమి కంపించడం నీకు తెలుసా?
3) వరదలు ఎందుకువస్తాయి?
4) తుఫానుల వల్ల కలిగే నష్టాలు ఏమిటి?
5) అనావృష్టి అంటే ఏమిటి? దాని వలన కలిగే నష్టాలేవి?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) మీ జట్టువారితో చర్చించండి. సమాధానం గుర్తించండి.

1) అతివృష్టి అంటే ___________
   (అ) వర్షాలు పడకపోవడం
   (ఆ) పంటలు పండకపోవడం
   (ఇ) ఎక్కువ వర్షాలు కురవటం
   (ఈ) భూమి బీటలువారటం
2) భూగర్భంలో ఏర్పడిన కంపనాన్ని ఇలా అంటారు ___________
   (అ) కంపం (ఆ) అలల కంపం
   (ఇ) జల కంపం (ఈ) భూకంపం
3) అనావృష్టివల్ల భూమి ఇలా అవుతుంది.
   (అ) చదును (ఆ) ఎత్తు
   (ఇ) లోతు (ఈ) బీటలు

### ఆ) సమాధానాలు రాయండి.

1) ప్రకృతి వైపరీత్యాలు అంటే ఏమిటి?
2) తుఫానుకన్ను అనిదేనినంటారు?
3) అతివృష్టి వలన కలుగు నష్టాలేవి?
4) భూకంపాలు ఎలా వస్తాయి?

### ఇ) ఖాళీలను పూరించండి.

1) అతి వృష్టి వలన ఆనకట్టలు తెగిపోయి ___________ వస్తాయి.
2) భూకంపాల తీవ్రతను ___________ తో కొలుస్తారు.
3) ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి నిధికి ___________ పంపవచ్చు.

## III. భాషావగాహన.

### అ) సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

(1) బీటలువారుట (2) కొరత ఏర్పడుట
(3) తరంగాలు (4) విరాళము

### ఆ) బ్రాకెట్టులో అడిగిన విధంగా గుర్తించి రాయండి.

1) కొండ చరియలు విరిగిపడ్డాయి. (క్రియ)
2) వర్షం కుండపోతగా కురిసింది. (విశేషణం)
3) మా కిడ్డీబ్యాంక్ నుంచి చందాలిస్తాము. (నామవాచకము)
4) ఇది ప్రతి ఒక్కరు చేయాల్సిన జట్టుపని. (అవ్యయం)

### ఇ) గీతగీసిన ప్రత్యయాలు ఏ విభక్తులకు చెందినవో రాయండి.

1) అతివృష్టి <u>వలన</u> ఆనకట్టలు తెగిపోయాయి.
2) భూగర్భం<u>లో</u> కంపనం ఏర్పడుతుంది.
3) చిత్రాలను సేకరించి పాత క్యాలెండర్<u>లో</u> అతికించండి.

### ఈ) పదాలను విడదీసి సంధి కార్యము రాయండి.

(1) మనమంతా (2) మేమంతా

### ఉ) విగ్రహవాక్యాలు రాసి ఏ సమాసమో తెల్పండి.

(1) కొండచరియలు (2) ప్రాణనష్టం
(3) నీటికొరత (4) ధాన్యాలధరలు
(5) పశుగ్రాసము

### ఊ) సమాపక, అసమాపక క్రియలు రాయండి.

1) చిత్రాలు పాత క్యాలెండరులో అంటించాను.
2) వరద నీటితో చెట్లు కొట్టుకుపోయి.
3) ధాన్యాల ధరలు పెరిగిపోతాయి.
4) భూకంపం వలన భూమి బీటలు బారిపోయి.

## IV. వార్తల సమయం.

- ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి వార్తాపత్రికలలో వచ్చిన చిత్రాలను సేకరిద్దాం. ఆల్బమ్ తయారు చేద్దాం.
- ఆయా సందర్భాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకొందాం.

---

- వార్తాపత్రికలోని ఏదేని ఒక పేరా చదివించి, దానిలో వచ్చిన పదాలను నిర్దిష్ట సమయంలో చూడకుండా రాయమనండి. ఎక్కువ పదాలు రాసిన వారిని విజేతగా ప్రకటించి, ప్రోత్సహించండి.

## V. సమాచార ఖజానా తెరుద్దాం:



భూగర్భం లోతున అధిక పీడనం, అధిక ఉష్ణం ఉంటాయి. ఈ ఉష్ణానికి రాళ్ళు, ఖనిజాలు కరిగి 'శిలాద్రవం'గా మారుతాయి. ఈ శిలాద్రవాన్నే 'మాగ్మా' అని అంటారు. భూగర్భం లో శిలాద్రవవు పీడనం అధికమైనపుడు ఖండ చలన సమయంలో ఈ అగ్ని పర్వతాలు పేలుతాయి. దాని నుండి 'లావా' అనే శిలాద్రవం భూమిపై వెదజల్లబడుతుంది. ఈ పేలుడు వలన ప్రాణ, ధన నష్టాలు జరుగుతాయి. లావా ప్రవహించిన భూభాగం చాలా సారవంతంగా ఉంటుంది.

### సృజనాత్మకత:

### పొడుపు – విడుపు

1) అందరికీ కనిపిస్తుంది కానీ నాకు కనిపించదు
2) ఇంటిలో మొగ్గ బయట పువ్వు
3) ఉన్నవి రెండే కాళ్ళు – రెండూ తొక్కనిదే కదలదు
4) ఒక చేత్తో పట్టుకొని రెండో చేతితో పెట్టు కొనేది.

(సైకిల్, అద్దం-బొట్టు, వీపు, గొడుగు)

### ఆ) అనుసంధాన ఆకృతి ఆధారంగా ఒక పరిచ్ఛేదం రాయండి.

మాదిరి :–

| సునామీ | |
|---|---|
| సముద్రం కింది భాగాన ఏర్పడిన కంపనాలు | 26 డిశంబరు 2004 ఇండోనేషియాలోని సుమత్రా దీవి |
| రహదారి, రైలు, విమాన మార్గాల స్తంభన, విద్యుత్తు, నీటి సరఫరా, నిత్యావసర వస్తువుల కొరత, ధన నష్టం, ప్రాణ నష్టం. | 12 అక్టోబరు 2014 తూర్పు మధ్య బంగాళాఖాతం, విశాఖపట్టణం, హుద్‌హుద్, సముద్రం 20 మీటర్లు |

సముద్రం కిందిభాగాన ఏర్పడిన కంపనాల వలన సముద్ర కెరటాలు ఉధృతానికి దారితీసి అతి వేగంతో ఎగిరిపడతాయి. దీనినే సునామీ అంటారు. 26 డిశంబరు 2004 సంవత్సరంలో ఇండోనేషియాలోని సుమత్రా దీవి వద్ద సునామీ వచ్చింది. 12 అక్టోబరు 2014న బంగాళాఖాతంలో వచ్చిన తుఫాను ఫలితంగా విశాఖపట్నంలో సముద్రం 20 మీటర్లు ముందుకు చొచ్చుకు వచ్చింది. ఇదే హుద్ హుద్. దాని ఫలితంగా రహదారి, రైలు, విమాన మార్గాలు స్తంభించి పోయాయి. విద్యుత్, నీటి సరఫరా, నిత్యావసర వస్తువులు దొరకక ప్రజలు అల్లాడి పోయారు. సెల్‌ఫోన్లు కూడా పనిచేయలేదు. ప్రాణనష్టం ఎక్కువ లేక పోయినా ధన నష్టం ఎంతో జరిగింది.

అతివృష్టి

ఆనకట్టలు

వరదలు

కొండ చరియలు విరిగి పడతాయి. 30 జూలై 2014 మహారాష్ట్ర పుణె జిల్లా మాలిన్ గ్రామం, నష్టం

వరదల వలన కలుగు నష్టాలు

**వీటిని పాటించండి :-**

1) వాతావరణ పరిశోధనా సంస్థవారు రేడియో, టి.విల ద్వారా చేసే హెచ్చరికలు వింటూ వారు చేసే సూచనలకు తగిన విధంగా స్పందించాలి.

2) విహార, విజ్ఞాన యాత్రలకు వెళ్ళినపుడు ఆయా ప్రాంతాల వివరాలను ముందుగానే తెలుసుకొని తగిన జాగ్రత్తతో వ్యవహరించాలి.

ఉదా:- సముద్ర ప్రాంతాలు, పర్వతారోహణ, ఆనకట్టలు మొదలగునవి.

- **నేనివి నేర్చుకున్నా:**
- ప్రకృతిలో కలిగే మార్పులు- తీసుకోవలసిన జాగ్రత్తలు
- ప్రకటనలను, సూచనలను చదివి, విని, తగిన విధంగా స్పందించుట
- ప్రకృతి వైపరీత్య బాధితులకు చేయూతనివ్వడం

**జట్టుపని:**

**గోడ చిత్రం (పోస్టర్) తయారు చేద్దాం.**



- ముందుగా తగిన అంశాన్ని ఎంచుకోవాలి.

ఉదా: ప్రకృతి వైపరీత్యాలు

- అంశానికి తగిన సమాచారం, చిత్రాలు, వార్తాపత్రికల కత్తిరింపులు మొదలగు వాటిని అంతర్జాలం, గ్రంథాలయం, వార్తాపత్రికల నుండి సేకరించి, క్రమబద్ధీకరించాలి.
- చార్ట్ పేపర్‌ను తీసుకొని వీటన్నింటిని చక్కగా పొందుపరచాలి.

ఈ పనులన్నింటిని జట్లువారిగా పంచుకోవాలి. జట్లులోని విద్యార్థులందరు కేటాయించిన పనిని తప్పక చేయాలి.

పక్క పుటలోని గోడచిత్రాన్ని (పోస్టర్) అడిగిన విధంగా పూరించండి. మరికొన్ని చక్కని అంశాలను ఎన్నుకొని (నిలువు లేదా అడ్డం) గోడచిత్రాల్ని తయారు చేయండి. తరగతిలో ప్రదర్శించండి.

**ఉ.సూ :** ఒకే వార్తను వివిధ వార్తా పత్రికలలో చదివి, ప్రసార మాధ్యమంలో విని వాటి సారాంశాన్ని తులనాత్మకంగా పరిశీలించి, అవి చెప్పబడిన తీరు దేనికి ప్రాధాన్యత నిచ్చారు అను విషయాలపై విద్యార్థులతో చర్చ జరిపించండి.

ప్రకృతి వైపరీత్యాలు

ప్ర కృ తి వై ప రీ త్యా లు

- భూకంపాలు
- వరదలు
- కొండచరియలు/నేల జారుట (లాండ్ స్లైడ్)
- అగ్ని పర్వతాల విస్ఫోటం
- సునామీ
- తుఫానులు

భూకంపాలు ఎలా ఏర్పడుతాయి?

.................................................

.................................................

భూకంప తీవ్రతను కొలిచే సాధనం పేరు

.................................................

భారత దేశంలో భూకంపాలు సంభవించిన ప్రాంతాలు:

1) .................... 2) ....................

3) .................... 4) ....................

వరదలు సంభవించడానికి కారణం

.................................................

.................................................

2015లో సంభవించిన చెన్నై వరదలు

వార్తాపత్రికలలో అచ్చైన ఛాయాచిత్రాల కత్తిరింపులు

మహారాష్ట్రలోని మాలిన్ గావ్ దుర్ఘటన కథనాలు:

ఉదా:. .................................................

.................................................

.................................................

వార్తాపత్రికలలో అచ్చైన ఛాయాచిత్రాల కత్తిరింపులు

అగ్ని పర్వతం చిత్రం

అగ్ని పర్వతాలలోని రకాలు:

1. .................................................
2. .................................................
3. .................................................
4. .................................................

లావా అనగా

.................................................

.................................................

.................................................

సునామీ (Tsunami) :

జపనీస్ భాషలో .......

'సు' = .................................................

'నామీ' = .................... అని అర్థం.

అంతర్జాలంలో వెదకి 'హవాయి'లోని సునామీ బాధితుల స్థూపం చిత్రం అతికించండి.

తుఫాను రకాలు:

.................................................

.................................................

తుఫానును ఇతర భాషలలో ఏమంటారు?

మరాఠీ ................ కన్నడం ..............

తమిళం ............ గుజరాతీ ..............

తుఫాను కన్ను అనగా ....................

.................................................

.................................................

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు బాధితులకు ఎవరెవరి ద్వారా సహాయం అందుతుంది?

1) ....................

2) ....................

3) ....................

4) ....................

ప్రకృతి వైపరీత్యాలు ప్రకటనలు విని/ చదివి తీసుకోవలసిన జాగ్రత్తలు

.................................................

.................................................

# సాహస బాలుడు





థాణే (మహారాష్ట్ర):-

నిర్భయంగా, నిస్వార్థంగా తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇతరులకు సాయపడే వారే సాహస వీరులుగా కొనియాడబడతారు. ప్రమాదం జరిగినపుడు సమయస్ఫూర్తితో స్పందించి, అసాధారణ సాహసాన్ని ప్రదర్శించిన బాలవీరులు కూడా ఉన్నారు సుమా! ఈ విధంగా సాహసాన్ని ప్రదర్శించిన బాలలు ప్రతి సంవత్సరము గణతంత్ర దినోత్సవం నాటికి జాతీయ సాహస బాలల అవార్డు కొరకు ఎంపిక చేయబడతారు. మనదేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రిచే సాహస బాలల అవార్డు పొందుతారు. వీరికి దేశ రాష్ట్రపతితో పాటు అనేక ప్రముఖులను కలుసుకునే అవకాశం కలుగుతుంది. వీరు గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఏనుగు అంబారీ ఎక్కి ఆనందోత్సాహాలతో ఊరేగింపబడతారు. అటువంటి ఉత్సవాలలో పాల్గొనే అవకాశం తెలుగు బాలుడైన జనమంచి రోహిత్‌కి దక్కింది.

రోహిత్ స్వగ్రామం తెలంగాణా రాష్ట్రానికి చెందిన కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి. ప్రస్తుతం తండ్రి జనమంచి రవి, తల్లి జయశ్రీ, అక్క రుచిత, చెల్లెలు రితికలతో మహారాష్ట్రకు చెందిన థాణె జిల్లాలోని డోంబివలిలో నివసిస్తున్నాడు.

2012 సంవత్సరంలో జులై 2వ తేదీన కురిసిన భారీ వర్షం వలన డోంబివలిలోని పలుప్రాంతాలు జలమయమయ్యాయి. రోహిత్ తన స్నేహితులతో కలిసి ఆ రోజు సాయంకాలం ఇంటికి వెళ్తున్నాడు. వర్షం ఎక్కువగా కురుస్తుండటంతో వారందరు కొద్ది సేపు ఒకచోట ఆగారు. అదే సమయంలో ఆరో తరగతి చదివే అనుష్క అనే అమ్మాయి. తన అక్క దేవయానితో కలిసి ఇంటికి వెళ్తోంది. ప్రమాదవశాత్తు అక్కడ నిర్మాణంలో ఉన్న మురికి నీటి కాలువలో పడిపోయింది. భారీ వర్షం కారణంగా ఆ కాలువలో నీరు అధికంగా ప్రవహిస్తోంది. ఆ ప్రవాహంలో అనుష్క కొట్టుకొని పోసాగింది. ఆమె అక్క బిగ్గరగా అరవడంతో అటుగా వచ్చిన రోహిత్ వెంటనే ఆ కాలువ లోనికి దూకి అనుష్కను రక్షించాడు. బయటికి వచ్చిన తర్వాత అనుష్క స్పృహకోల్పోయింది. ఆ అమ్మాయిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. నెమ్మదిగా కొద్ది రోజుల్లో కోలుకుంది.

రోహిత్ చేసిన ఈ సాహస కార్యాన్ని తెలుసుకున్న 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ చైల్డ్ వెల్ఫేర్' వారు రోహిత్ పేరును సాహస బాలల పురస్కారానికి ఎంపిక చేశారు.


ఈ సందర్భంగా 26 జనవరి 2014 సాహస బాలల జాతీయ పురస్కారం మన తెలుగు బాలుడైన జనమంచి రోహిత్‌కి లభించింది. ఇది మనందరం గర్వించదగిన విషయమే కదా!

**"ధైర్యే సాహసే లక్ష్మి".**

# 14 మంచి మాటలు

– శ్రీ గండూరి లక్ష్మీనారాయణ
శ్రీ బద్ధి నాగేశ్వరరావు

**నేపథ్యం :-**




ఉపా:– జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా పద్యపఠన పోటీలో వినోద్ 8 పద్యాలు అనర్గళంగా చెప్పాడు. ఇప్పుడు శ్వేత ఎన్ని పద్యాలు చెప్తుందో విందాం.

1) బెదరకు మపజయ మొందిన
నది నీ విజయంబు కొరకు నారంభ మగున్
గదలుము ముందుకు లోటును
వదలక సరిదిద్దు కొనుచు వాసిగ ఛాత్రా!






2) పాటించుము క్రమశిక్షణ
చోటిడక ననియమములకు సుంతైన సుమా!
దీటగు గుణ సంపదలకు
బాటది సంస్కారమునకు భద్రము ఛాత్రా!

3) జ్ఞానము, భాషాసంపద
మానసమున పెంచగోరు మనుజుండెపుడున్
పూని పఠించగ వలయును
నానా సద్గ్రంథములను నమ్ముము ఛాత్రా!





4) 'బద్ధకము' వలన మెదడు ని
బద్దిగ నిస్తేజ మగును పండితుడైనన్,
వద్దది చులుకుగ నుండుము
పెద్దల వాక్కులను వినుము ప్రియమున ఛాత్రా!



5) చెదురు మదురు వాన చెరుపు చేయదులెమ్మ
కుంభవృష్టి యయిన కూల్చు జనము
అధికమైన దెపుడు నదుపు తప్పును సుమ్మ
బద్దివారి మాట చద్దిమూట



6) విద్యలెన్ని నేర్వ వినయము లేకున్న
బుద్ధి హీనుడతడు బుధుడు కాడు
ఉప్పు లేశమైన యొప్పునా పాలను
బద్ది వారి మాట చద్ది మూట

"పెద్దల మాట చద్ది మూట".

## I. వినండి-ఆలోచించండి-చెప్పండి.

1) క్రమశిక్షణను ఏయే విషయాల్లో పాటించాలి?
2) విద్య వలన కలుగు లాభాలను చర్చించండి.
3) కుంభవృష్టి జనులకు ఎలాంటి నష్టాన్ని కలిగిస్తుంది ?

## II. శబ్దసంపత్తి పెంపొందించుకుందాం. భావాలు తెలుసుకుందాం.

1) లోటు = లోపము; వాసి = ప్రసిద్ధి.

భా: ఓ ఛాత్రా! అపజయము కలిగినపుడు భయపడక అది నీ విజయమునకు ప్రారంభమని తలచుము. నీలోని లోపాలను సరిదిద్దుకొనుచు ముందుకు కదులుము.

2) అనియమము = నియమము లేకుండా; సుంత = కొంచెము; దీటు = సాటి; బాట = మార్గము.

భా: ఓ ఛాత్రా! క్రమశిక్షణను పాటించుము. అనియమములకు చోటివ్వకుము. ఇటువంటి సత్ప్రవర్తన సాటిలేని గుణసంపదలకు మార్గమగును.

3) మానసమున = మనస్సునందు; పెంచగోరుట = పెంపొందించుట; పూని = పూనుకొని; పఠించుట = చదువుట; నానా = చాలా; సద్గ్రంథములు = ఉత్తమ గ్రంథములు

భా: ఓ ఛాత్రా! జ్ఞానము, భాష అనెడి సంపదను మనస్సునందు పెంపొందించుకొనుము. మనుష్యుడెపుడైనను అనేక ఉత్తమ గ్రంథములను చదువుటకు ప్రయత్నించవలయును. ఇది నమ్ముము.

4. బద్ధకము = సోమరితనము; నిబద్ధి = బంధించబడు; నిస్తేజము = కాంతిహీనము; వాక్కులు = మాటలు.

భా: ఓ ఛాత్రా! పండితునకైనను సోమరితనము వలన మెదడు బంధించబడి కాంతిహీనమగును. కావున సోమరితనము లేక చురుకుగ ఉండ వలయును. పెద్దల మాటలను వినవలయును.

5) చెరుపు = చెడు; కుంభవృష్టి = పెద్దవాన; అధికము = ఎక్కువ; అదుపు తప్పు = వశము తప్పు, తన అధీనంలో లేకుండుట.

భా: అప్పుడప్పుడు కురిసే వర్షము వల్ల చెడు జరుగదు. కుంభవృష్టి ప్రజలకు నష్టాన్ని కలిగింపజేయును. అధికమైనది ఎప్పుడూ కూడా వశము తప్పును. బద్ధి వారి మాట ఎంతో విలువైనది.

6) విద్యలెన్ని = ఎన్నివిద్యలు; నేర్వ = నేర్చినను, చదువుకొన్నను; బుద్ధిహీనుడు = తెలివి లేని వాడు; బుధుడు = పండితుడు; లేశము = కొంచెము.

భా: పాలలో కొంచెము ఉప్పు కలిసినా అవి చెడిపోవును. అట్లే ఎంత చదువు చదువుకున్ననూ వినయము లేనిచో అతడు బుద్ధిహీనుడు అనిపించుకొనును. బద్దివారి మాట ఎంతో విలువైనది.

## III. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ) సరైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1) అపజయం దీనికి ఆరంభము
(అ) కీర్తికి (ఆ) విజయానికి
(ఇ) యశమునకు (ఈ) పరాభవమునకు

2) విద్య నేర్చినను ఇది లేనిచో బుద్ధిహీనుడనిపించుకొనును.
(అ) సత్ప్రవర్తన (ఆ) క్రమశిక్షణ
(ఇ) వినయము (ఈ) తెలివి

### ఆ) సమాధానాలు రాయండి.

1) బుద్ధిహీనుడు అని ఎవరిని అంటారు?
2) 'మంచి మాటలు' అను పాఠ్యభాగమును రచించిన కవుల పేర్లేమి?
3) విజయాన్ని సాధించాలంటే ఏ విధంగా ముందుకు వెళ్ళాలని కవి అన్నారు?

4) జ్ఞాన సంపదను సంపాదించు కొనుటకు మానవుడేమి చేయవలయును?

5) బద్ధకము వలన ఏమగును?

**ఇ) ఖాళీలను పూరించండి.**

1) పూని __________ వలయును.

2) పెద్దల __________ వినుము.

**ఈ) కింది పద్యపాదాలను గమనించండి.**

మీ స్నేహితులతో ఈ విషయమై చర్చించి భావాన్ని రాయండి.

1) లోటును వదలక సరిదిద్దుకొనుచు కదలుము.

2) పాటించుము క్రమశిక్షణ.

**ఉ)** 'మంచి మాటలు' పద్యభాగంలోని 2, 4 పద్యాలను నిర్ధారిత సమయములో చర్చించి వాటిపై ప్రశ్నలను రాయండి.

ఉదా:- సంస్కారమునకు బాట ఏది?

1)

2)

## IV. భాషావగాహన

**అ) సొంతవాక్యాల్లో ఉపయోగించండి.**

(1) సరిదిద్దుకొను (2) సంస్కారము

(3) చెదురుమదురు (4) వినయము

**ఆ) పదాలను విడదీసి సంధికార్యము రాయండి.**

(1) చోటివ్వక (2) అధికమైన

(3) లేశమైన (4) విద్యలెన్ని

(5) మనుజుండెపుడున్ (6) పండితుడైనన్

**ఇ) కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి ఏ సమాసమో తెల్పండి.**

(1) బుద్ధిహీనుడు (2) బద్దివారి మాట

(3) పెద్దల వాక్కులు

**1) తెలుసుకుందాం-అనుసరిద్దాం.**

(అ) కరుణ : రాజూ! రేపు నువ్వు రెండు మట్టి కుండీలు తీసుకుని రా.

పూజ : నేను పెసర గింజలు నాన బెట్టి తెస్తాను.

రాణి : నేను గోధుమలు నాన బెట్టి తెస్తాను.

రాజు : ఈ గోధుమ గడ్డి లాగా త్వరగా పెరుగుతుంది.

మా తాతగారు గోధుమ గడ్డి నుంచి రసం తీసి తాగుతారు. దాని వల్ల శరీరానికి విటమిన్లు, మినరల్సు అందుతాయి.

## V. సృజనాత్మకత

1) "అధికముగా" చేయకూడని పనులను మీ స్నేహితులతో చర్చించి వరుసగా రాయండి.

ఉదా: 1) అధికముగా మాట్లాడరాదు.

2)

3)

2) కింది విషయాల పట్ల ఆలోచించి నాలుగైదు వాక్యాలు రాయండి.

1) పెద్దల పట్ల వినయము

2) విజయ సాధన

3) జాతీయాలను సేకరించి రాయండి.

1) పెద్దల మాట చద్దిమూట.

2) __________________

3) __________________

**నేనివి నేర్చుకున్నా**

1) అపజయం విజయానికి సోపానం.

2) జీవనగమనంలో క్రమశిక్షణ ప్రాధాన్యత.

**ద్విగు సమాసము :-**

ఉషా : లతా! 'నాలుగు చెఱగులు' అన్న సమాసానికి విగ్రహవాక్యం ఎలా చెపుతావు.

లత : నాలుగు అయిన చెఱగులు.

ఉషా : సరిగా చెప్పావు. ఈ విధంగా నాలుగు, మూడు, ఏడు అన్న సంఖ్య పూర్వపదంగా సమాసంలో ఉంటే దాన్ని 'ద్విగు సమాసము' అంటారు. ఇట్టివే 'త్రిలోకాలు, సప్తఋషులు, అష్ట దిక్కులు' మొదలగునవి.

# 15 స్వేచ్ఛ





**నేపథ్యం:–** • పై చిత్రంలో ఎలుగుబంటి – విద్యార్థులు ఏం సంభాషించుకున్నారో చెప్పండి – రాయండి.
• ఈ పాఠంలో బాలు ఏం చేశాడో చూద్దాం.

ఆ రోజు ఆదివారం. పిల్లలంతా చెఱువు పక్కన తోటలోకి బిరబిర పరుగు తీశారు. తమ చిలిపి స్నేహితులు వచ్చేటప్పటికి చెట్లన్నిటికి ఎంతో సంతోషం కలిగింది.

సీతాకోకచిలుకలు, తూనీగలు సంబరంతో పిల్లల తలల మీదుగా ఝూం అంటూ ఎగరసాగాయి. కొంచెంసేపు పిల్లలు రామచిలుక పలుకులు వింటూ ఉండిపోయారు. ఇంకొంచెం సేపు కోకిలమ్మల కుహుకుహూలకు బదులు పాటలు పాడారు. తెచ్చిన తాయిలాలు పంచుకున్నారు. ఆటలు ఆడారు. పాటలు పాడారు. సాయంత్రానికి అలసిసొలసి ఇంటికి పోదాం అనుకున్నారు.

ఇంటికి బయలుదేరుతుండగా బాలూ కంటికి కనిపించిందొక అద్భుత దృశ్యం. వాలుమామిడి కొమ్మ మీద వయ్యారాలు పోతూ ఒక పిచ్చుక కూర్చొని వుంది. అది వట్టి పిచ్చుక కాదు. పచ్చగా మిలమిల మెరిసిపోతున్న బంగారు పిచ్చుక.


ఈ పిచ్చుక ఎప్పుడూ మనతోటే వుంటే



*సంబరం = సంతోషం; తాయిలాలు = తినుబండారాలు;*

ఎంత బాగుండును అనుకున్నాడు బాలు. ఎలాగైనా పిచ్చుకను ఇంటికి తీసుకుపోదాం అనుకున్నాడు. మెల్లగా చెట్టు వెనక్కి వెళ్ళాడు. పాము పడగ లాగా, గోడ నీడ లాగా చడీచప్పుడు లేకుండా ముందుకు సాగింది బాలు చెయ్యి. ఒక్క క్షణంలో బంగారు పిచ్చుక కాస్తా బాలు చేతిలోకి వచ్చేసింది.

''అయ్యయ్యో! ఎంత కష్టం వచ్చింది అంటూ పిచ్చుక తల్లడిల్లి పోయింది. పిల్లలంతా కేరింతలు కొట్టారు. పరుగు పరుగున బాలు దగ్గరికి చేరారు. బాలు చిన్న చేతుల్లో ఒదిగి కూర్చుంది పిచ్చుక.



''వీళ్ళు మంచి పిల్లలో కాదో, కాసేపు ఆడుకొని వదిలేస్తారో లేదో'' అనుకుంటూ అందరివంకా బిత్తరి చూపులు చూస్తోంది పిచ్చుక. పిల్లలంతా ఒక్కరొక్కరే తమ లేత చేతులతో తనివి తీరా పిచ్చుకను మెల్లగా నిమిరారు. ''అబ్బ! ఎంత బాగుందో'' అని మురిసిపోయారు.

ఇంటికి వచ్చిన బాలు ఇంటిలోని వారందరికి తన ముద్దుల పిచ్చుకని చూపించాడు. నాన్న చూసి తప్పమ్మా! దాన్ని వదిలెయ్యి'' అన్నారు. అమ్మ చూసి ''చిలిపి గున్నా! కాసేపు ఆడుకొని వదిలెయ్యి'' అంది.

బాలుకు మాత్రం వదలబుద్ధి కాలేదు. మేడమీద మెట్లకింద గంప కింద పిచ్చుకను వుంచాడు. అది తింటానికి కొన్ని అన్నం మెతుకులను ఒక పళ్ళెంలో వేసి పెట్టాడు. దానిపై పంజరం లాంటి బుట్ట ఒకటి బోర్లించాడు. కొత్త కొత్త మిత్రులను పిలిచి తన బంగారు పిచ్చుకను గొప్పగా చూపించాడు.

కింద నుంచి అమ్మ కేకేసింది. బాలూ! బడికి పోదువుగాని త్వరగా రమ్మని. చకచకా సంచీ సర్దుకొని నాన్న సైకిలెక్కి బడికి పోయాడు బాలు. పిచ్చుక ఒంటరిగా మిగిలిపోయింది మేడ మెట్ల కింద గూడులో.

బడిలో మాస్టారు చరిత్ర పాఠం చెపుతున్నారు. సుందరం మాష్టారు ఎంత చక్కగా పాఠం చెపుతారంటే వింటూ వుంటే ఇంకా ఇంకా వినాలనిపిస్తుంది. ఆ రోజు స్వాతంత్ర్యసమరం గురించి కళ్ళకు కట్టినట్లు చెప్పారు.

తెల్లవాళ్ళు మనల్ని బానిసలుగా చేశారు. మన స్వేచ్ఛ నంతటిని హరించారు. మన సంపాదన మనం తినేందుకు దేశమంతా తిరిగేందుకు వీలు లేకుండా చేశారు. మనసులోని మాట పలికేందుకు, పదిమందితో కలిసి మా హక్కులని అడిగేందుకు కుదరదన్నారు.

పంజరంలో పెట్టిన చిలుకలాగా అయ్యింది



బిత్తరి చూపులు = బెదరు చూపులు; సమరం = యుద్ధం; హరించుట = లాగుకొనుట; సంకెళ్ళు = ఇనుపగొలుసులు; బందిఖానా = జైలు.

మన పరిస్థితి. పంజరంలో పక్షులకైనా తిండి–గింజలు సుష్టుగా పెట్టి పెంచుతారు. కాని తెల్లవాళ్ళు మాత్రం మనకి ఆ మాత్రం అవకాశం కూడా ఇవ్వలేదు.

మాస్టారు చరిత్ర పాఠం చెపుతుంటే బాలుకు తన బంగారు పిచ్చుక గుర్తువచ్చింది. "తెల్లవాళ్ళు దేశమాతను సంకెళ్ళలో పెట్టారు. నేను మాత్రం తక్కువేం చేశాను. పిచ్చుక తల్లిని బందిఖానాలో పెట్టి వచ్చానే! ఎలా వుందో ఏమో నా బంగారు పిచ్చుక? పంజరంలో పెట్టినందుకు ఎంతగా తల్లడిల్లుతోందో కొంచెమైనా అన్నం తిన్నదో లేదో?

నిన్న మొన్నటి దాకా పూల తోటల్లో చెట్ల కొమ్మల్లో, ఆకు రెమ్మల్లో స్వేచ్ఛగా తిరుగాడిన పిచ్చుక, గాలిలో తేలిపోతూ, అక్కచెల్లెళ్ళతో ఆడుతూ తిరిగిన పిచ్చుక ఇవ్వాళ తన మూలాన బందీ అయ్యింది. బడి కాగానే వేగమే వెళ్ళాలి. బంగారు పిచ్చుకను మళ్ళీ తోటలో వదిలి వేయాలి" అనుకున్నాడు.

బడి కాగానే ఉరుకులు పరుగుల మీద ఇంటికి వెళ్ళాడు బాలు. పిచ్చుకను పంజరం బుట్టలోంచి బయటకు తీసి పైకి ఎగరవేశాడు. పిచ్చుక సంతోషంతో బాలు చుట్టూ తిరిగి ఆనందంగా ఆకాశంలోకి ఎగురుతూ వెళ్ళింది. దాని ఆనందాన్ని చూస్తూ బాలు కూడా ఎంతో సంతోషించాడు. ఇక ముందెప్పుడు ఏ ప్రాణిని బంధించరాదని, బాధ పెట్టరాదని నిర్ణయించుకున్నాడు.

**"పశుపక్ష్యాదుల పట్ల దయ కలిగి ఉండాలి".**

## I. వినండి–సంభాషించండి.

1) మీకు తెలిసిన కొన్ని పక్షుల పేర్లు తెలపండి.
2) ఏయే పక్షులు ఏఏ ఆహారాన్ని తింటాయో చెప్పండి.
3) నీకు తెలిసిన ఆటలను గురించి నీ మిత్రునితో సంభాషించు.
4) అర్నాలలోని పక్షుల అభయారణ్యాన్ని గురించి తెలుసుకొని సంభాషించండి.

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

### అ) సమాధానాలు రాయండి.

1) బాలుకి కనిపించిన అద్భుత దృశ్యమేది?
2) తల్లి బాలుతో ఏమంది?
3) పిచ్చుక సంతోషాన్ని చూసి బాలు ఏమనుకున్నాడు?
4) బాలుకి పట్టుబడిన పిచ్చుక తనలో ఏమనుకుంది?
5) చరిత్ర పాఠాన్ని విన్న బాలు మనసు ఏవిధంగా మారిందో రాయండి.
6) పరుగున ఇంటికి వెళ్ళిన బాలు ఏం చేశాడు?

### ఆ) కింది వాక్యాలను పూరించండి.

1) సాయంత్రానికి అలసిసొలసి ____________
2) స్వాతంత్ర్యసమరం గురించి ____________
3) పంజరంలో పెట్టిన ____________
4) తెల్లవాళ్ళు దేశమాతను ____________
5) ఇక ముందెప్పుడు ఏ ప్రాణిని ____________

### ఇ) ఎవరు ఎవరితో అనిరి.

1) "వీళ్ళు మంచి పిల్లలో, కాదో"
2) "కాసేపు ఆడుకొని వదిలెయ్యి"
3) "బంగారు పిచ్చుకను మళ్ళీ తోటలో వదిలేయాలి."

## III. భాషావగాహన.

### అ) సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

(1) అద్భుతదృశ్యం (2) చదీచప్పుడు
(3) తల్లడిల్లు (4) బిత్తరి చూపులు

### ఆ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) పిల్లలు తోటలోకి <u>బిరబిర</u> పరుగు తీశారు.

2) తెల్లవాళ్ళు మనల్ని బానిసలుగా చేశారు.

3) బాలు ఎంతో సంతోషించాడు.

**ఇ) కింది పదాలు ఏ నామవాచకములకు చెందినవో మిత్రులతో చర్చించి రాయండి.**

(1) తూనీగ (2) చెట్టు
(3) పిల్లలు (4) సీతాకోకచిలుక
(5) బాలు (6) స్వేచ్ఛ
(7) పిచ్చుక (8) అమ్మ
(9) పళ్ళెం (10) చెప్పుట
(11) మిత్రులు (12) సంబరం
(13) గూడు (14) పంజరం
(15) సంతోషం (16) తల్లడిల్లు
(17) పరుగుతీయుట

- సంజ్ఞా నామవాచకం :- 1) బాలు
- జాతి నామవాచకం :-
- భావ నామవాచకం :-
- క్రియా నామవాచకం :-

**ఈ) కింది వాక్యాలు సామాన్య, సంయుక్త, సంశ్లిష్ట వాక్యాలలో ఏ రకమునకు చెందినవో రాయండి.**

1) సీతాకోక చిలుకలు, తూనీగలు సంబరంతో ఎగురసాగాయి.
2) పిల్లలంతా కేరింతలు కొట్టారు.
3) పిచ్చుకను పంజరంలో నుండి బయటకు తీసి, పైకి ఎగుర వేశాడు.

**ఉ) జతపరచండి.**

(1) ఎలాగైనా (అ) కొంచెము + ఐన
(2) సైకిలెక్కి (ఆ) ముందు + ఎప్పుడు
(3) కొంచెమైన (ఇ) చెట్లు + అన్నిటికి
(4) ముందెప్పుడు (ఈ) ఎలాగు + ఐన
(5) చెట్లన్నిటికి (ఉ) సైకిలు + ఎక్కి

**ఊ) విగ్రహవాక్యములకు సరైన సమాసనామం గుర్తించి రాయండి.**

(1) గోడ యొక్క నీడ
(అ) షష్ఠీతత్పురుష సమాసము (ఆ) బహువ్రీహి సమాసము (ఇ) ద్వంద్వ సమాసము.
(2) అక్క మరియు చెల్లెలు
(అ) ద్వంద్వ సమాసము (ఆ) ద్విగు సమాసము
(ఇ) బహువ్రీహి సమాసము
(3) స్వాతంత్ర్యం కొరకు సమరము
(అ) షష్ఠీ తత్పురుష సమాసము
(ఆ) పంచమీ తత్పురుష సమాసము
(ఇ) చతుర్థీ తత్పురుష సమాసము.

**ఋ) ఏ విభక్తో రాయండి.**


1) సీతాకోక చిలుకలు సంబరంతో ఎగురసాగాయి.
2) స్వాతంత్ర్య సమరం గురించి కళ్ళకు కట్టినట్లు చెప్పారు.
3) బాలుకు మాత్రం వదల బుద్ధి కాలేదు.

**ౠ) సకర్మక, అకర్మక వాక్యాలు రాయండి.**

1) పిల్లలు పరుగు తీసారు.
2) బాలు పిచ్చుకను ఇంటికి తీసుకువెళ్ళాడు.
3) పిచ్చుక ఆనందంగా ఎగిరిపోయింది.

## IV. సృజనాత్మకత

1) ప్రవాహ ఆకృతి ఆధారంగా ఒక పరిచ్ఛేదం రాయండి.




2) నీ సహాధ్యాయితో కింది విషయాలను గురించి చర్చించండి. పదేసి వాక్యాలు రాయండి.

1) జంతుప్రదర్శనశాల

2) అర్నాలలోని పక్షుల అభయారణ్యం

3) విశ్లేషణ :-

- మీరు చదివిన స్వేచ్ఛ కథలో ఎన్ని పాత్రలు ఉన్నాయి?
- వాటిలో మీకు నచ్చిన పాత్ర ఏది? నచ్చడానికి గల కారణం పాఠ్యభాగము ఆధారంగా రాయండి.
- నీకు నచ్చని పాత్రలేమైనాఉన్నాయా? ఉంటే దానికి గల కారణాలేమిటి?
- మీరు ఈ కథ రాస్తే దానిలో ఎటువంటి మార్పులు తీసుకురావాలనుకుంటున్నారో విశ్లేషించి రాయండి.

**• నేనివి తెలుసుకున్నా:**

* పశుపక్ష్యాదుల పట్ల కారుణ్యం కలిగివుండాలి.
* పాఠ్యాంశంలో చెప్పబడిన విషయాలను నిజ జీవితానికి అన్వయించుకోవటం.
* ఎవరి స్వేచ్ఛను హరించే హక్కు మనకు లేదు.

**ఉపక్రమం :-**

## ప్రశ్నోత్తరాల పోటీ

**ముందుగానే ఉపాధ్యాయుడు ఆయా పాఠ్యాంశాలలోని నినాదాలను సేకరించి ఉంచాలి.**

- తరగతిలోని విద్యార్థులను రెండు/మూడు జట్లుగా చేయాలి.
- ఉపాధ్యాయుడు మొదటి జట్టు వారికి నినాదం చదివి వినిపించాలి.
- వారు ఆ నినాదం ఏ పాఠానికి సరిపోతుందో ఆ పాఠం పేరు చెప్పాలి.
- జవాబు సరియైనదైతే వారికి పది మార్కులు ఇవ్వాలి.
- వారు జవాబు చెప్పలేక పోతే రెండవ జట్టును అడగాలి. వారు జవాబు చెప్తే వారికి అదనపు 5 మార్కులు ఇవ్వాలి.
- తర్వాత రెండవ జట్టు వారికి క్రమం ప్రకారం రెండవ నినాదం చదివి వినిపించాలి.
- వారు జవాబు చెప్తే 10 మార్కులు ఇవ్వాలి.
- ఇలా ...... ఈ క్విజ్ కార్యక్రమాన్ని జరిపించాలి.
- ఏ జట్టు ఎక్కువ మార్కులు సంపాదిస్తుందో ఆ జట్టును విజేతలుగా ప్రకటించాలి.

ఉదా:- "నేటి పొదుపు. రేపటి మదుపు"

1వ జట్టు :- జవాబు :- పొదుపుచేద్దాం.

**ఉ.సూ :** మీ పరిసరాలలో కనిపించే వివిధ పక్షులను గమనించి, వాటి రంగు, ఆకారం, అరుపులు, గూళ్ళు గమనించి వాటి వివరాలతో ఆల్బం తయారు చేయండి.

# 16. పరమవీరచక్ర : మన వీరులు

పూరాతన కాలంలోని వీరపురుషుల సాటిలేని పరాక్రమాలను గూర్చిన కథలు మీరు వినే ఉంటారు. కానీ, మనందరి రక్షణకోసం తమ ప్రాణాలను ఆహుతిచ్చే శూరులైన సైనికులు నేటికి మన దేశంలో ఉన్నారు. వారి సాటిలేని ధైర్యసాహసాలకు జోహార్లు అర్పించడానికి వారికి గౌరవపతకాలనిచ్చి సత్కరిస్తారు.

**'పరమవీర చక్ర'** అనేది భారతదేశ అత్యున్నత సైనిక పురస్కారం. నేలపై, సముద్రంపై లేదా ఆకాశంలో శత్రువులకు ఎదురొడ్డి నిల్చి సాటిలేని ధైర్యసాహసాలను, శౌర్యపరాక్రమాలను చూపిన లేదా ఆత్మసమర్పణ చేసిన సైనికులకు ఇది ప్రదానం చేయబడుతుంది. 'పరమవీర చక్ర' అనేది చాలా అరుదైన సన్మానం. ఇప్పటివరకు కేవలం ఇరవై ఒక్కసార్లు మాత్రమే ఈ పురస్కారం ప్రదానం చేయబడినది. అందులో పద్నాలుగు మంది వీరులకు మరణానంతరం అది ఇవ్వబడినది.



'పరమవీర చక్ర' పతకం కాంస్యంతో తయారు చేయబడిన, చిన్న అడ్డుదండముపై సులభంగా తిరుగునట్టి. నిండు ఉదారంగు నూలు రిబ్బనుతో గూడిన గుండ్రని బిళ్ళ. పతకం ముందు భాగంవైపు మధ్యలో భారతదేశ జాతీయ చిహ్నముంటుంది. పతకం వెనుకవైపు పరమవీర చక్ర అని ఇంగ్లీష్ మరియు హిందీలో వృత్తాకారంగా చెక్కబడి వుంటుంది. వాటి మధ్యన రెండు కమలాలు ఉంటాయి.

'పరమవీర చక్ర' పతకం రూపకల్పన సావిత్రీబాయి ఖానోల్కర్ చేసింది.ఆమె యూరప్‌కు చెందినది, కానీ భారత సైన్యంలోని ఒక అధికారి విక్రం ఖానోల్కర్ గారితో వివాహం చేసుకొని, ఆమె భారతదేశానికి వచ్చింది. ఈ దేశంపై ఆమెకు అంతులేని ప్రేమ. ఆమె భారత పౌరసత్వం తీసుకోవడమేగాకుండా భారతదేశంలోని కళలు, సంప్రదాయాలను గూర్చి ఎంతో అధ్యయనం చేసింది. మరాఠి, సంస్కృతం, హిందీ మొదలైన భాషలు ఆమె ధారాళంగా మాట్లాడేది.

ఇంద్రుని వజ్రాయుధమనగా ఉరుములతో పడే పిడుగు. దీనినొక తిరుగులేని, అజేయమైన ఆయుధంగా భావిస్తారు. దధీచిమహర్షి సాటిలేని త్యాగంవలన అమోఘంగా తయారైనది ఈ ఆయుధం. వజ్రాయుధం ఎలా తయారైందనే దాని గురించి ఒక పురాణ గాథ వుంది. వేల సంవత్సరాల క్రితం ఒక రాక్షసుడు భూలోకంలోని నీటిని మొత్తం హరించాడు. అమాయకులైన ప్రజలు నీరు లేక తల్లడిల్లుతు మరణించసాగారు. ఈ రాక్షసునిపై, కలప లేదా లోహం దేనితో తయారు చేసిన ఆయుధమైనను పరిణామం చూపలేదు; అతనిని ఓడించగలుగు నటువంటి అమోఘమైన ఆయుధాన్ని తయారు చేయడానికి ఏదైనా దివ్యమైన వస్తువు కావాలి. అదెక్కడ దొరుకుతుంది? దధీచిమహర్షి, మానసిక స్థైర్యం కూడా అంతేగొప్పది. లోక కళ్యాణం కొరకు ఆయన స్వయంగా తన ప్రాణాలను ఆహుతినిచ్చి, తన అస్థికలను దానం చేశాడు. ఈ అస్థికల నుండియే ధగధగమెరిసే వజ్రాయుధం తయారైంది. రాక్షసుని అంతం జరిగింది.

దధీచిమహర్షి అస్థికల వలన వజ్రాయుధానికి అమోఘమైన శక్తి లభించింది. అలాంటి అమోఘమైన శక్తిసామర్థ్యాలు భారత సైన్యానికి ఇలాంటి పరాక్రమ వంతులైన పరమవీరుల నుండి వారి మరియు శౌర్య పరాక్రమాలు వారి అత్యున్నతమైన ఆత్మార్పణల వలన లభిస్తాయి.

## 21 పరమ్‌వీర చక్ర పురస్కార గ్రహీతలు

- ★ మేజర్ సోమ్‌నాథ్ శర్మ
- ★ లాన్స్ నాయిక్ కరమ్ సింగ్
- ★ 2వ లెఫ్టినెంట్ రామ్ రఘోబా రాణె
- ★ నాయిక్ జదునాథ్ సింగ్
- ★ కంపెనీ హవిల్‌దార్ మేజర్ పీరు
- ★ కాప్టెన్ గురుబచ్చన్ సింగ్ సలారియా
- ★ మేజర్ శైత్రాన్ సింగ్ థాపా
- ★ సుబేదార్ జోగిందర్ సింగ్
- ★ మేజర్ శైతాన్ సింగ్
- ★ కంపనీ క్వార్టర్ మాస్టర్ హవిల్‌దార్ అబ్దుల్ హమీద్
- ★ లెఫ్టినెంట్ కల్నల్ అర్దెషిర్ బుర్‌సోర్జీ తారాపోరె
- ★ లాన్స్ నాయిక్ అల్బర్ట్ ఎక్కా
- ★ 2వ లెఫ్టినెంట్ అరుణ్ క్షేత్ర్ పాల్
- ★ మేజర్ హోషియార్ సింగ్
- ★ నయిబ్ సుబేదార్ బానాసింగ్
- ★ మేజర్ రామస్వామి పరమేశ్వరన్
- ★ లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే
- ★ గ్రనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్
- ★ రైఫల్‌మాన్ సంజయ్ కుమార్
- ★ కాప్టెన్ విక్రమ్ బాత్రా
- ★ ఫ్లయింగ్ ఆఫీసర్ నిర్మల్‌జిత్ సింగ్ సెఖోన్

## ఫ్లయింగ్ ఆఫీసర్ నిర్మల్‌జిత్ సింగ్ సెఖోన్
### 10877F (P), PVC
### స్క్వాడ్రన్ నం. 18 ది ఫ్లయింగ్ బుల్లెట్స్



1971 డిసెంబర్ 14 తేదీన శత్రువుల ఆరు సైబర్‌జెట్ విమానాలు శ్రీనగర్ వైమానిక స్థావరాలవైపు దాడి చేయుటకు ఎగిరి వచ్చాయి. అక్కడ విధి నిర్వహణలోనున్న ఫ్లయింగ్ ఆఫీసర్ నిర్మల్‌జిత్ సెఖోన్ అప్రమత్తంగానే ఉన్నాడు. కాని రన్‌వేపై అకస్మాత్తుగా లేచిన ధూళి మేఘాలవలన అతడు విమానం పైకి లేపలేకపోయాడు. రన్‌వే కొంచెం కనబడేసరికి శత్రువుల విమానాలు తలపైననే, మరీ క్రిందుగా తిరుగుచు కాల్పులు జరుపసాగాయి. అయినను ప్రాణాలు లెక్కచేయకుండా ఫ్లయింగ్ ఆఫీసర్ సెఖోన్ యొక్క నాట్ విమానం క్షణంలో పైకి ఎగిరింది. అతను దాడి చేసిన సైబర్‌జెట్ విమానాలను ఆవేశంగా ఎదుర్కోవడం ప్రారంభించాడు. చూస్తు-చూస్తూనే అతను రెండు విమానాలను గురితప్పకుండా కూల్చివేసాడు. నేలపై నుంచి చాలా కొద్ది ఎత్తులో శత్రువుల శక్తివంతమైన విమానాలు చుట్టుముట్టి ఉండగా ధైర్యంతో యుద్ధం చేస్తూనే ఉన్నాడు. శత్రువులు అత్యధిక సంఖ్యలోనున్నను, ఆయన సాహసవంతమైన దాడికి వెన్నుచూపి పారిపోయారు. శ్రీనగర్ పట్టణం మరియు వైమానిక స్థావరం రక్షింపబడినది.

కానీ, ఆ భయంకర యుద్ధంలో ఫ్లయింగ్ ఆఫీసర్ సెఖోన్ విమానం గూడా కూలిపోవడంతో ఆయన తన ప్రాణాలను కోల్పోయాడు. ఫ్లయింగ్ ఆఫీసర్ సెఖోన్‌కు మృత్యువు ఎదురుగా ప్రత్యక్షంగా కనిపిస్తున్నది. అయినను అలాంటి పరిస్థితులలోను తన వైమానిక కౌశల్యాన్ని ఉపయోగించి ప్రచండమైన దృఢసంకల్పంతో అతను శత్రువులకు ఎదురు వెళ్ళాడు. కేవలం కర్తవ్యం అనుకోకుండా, అసమానమైన ధైర్యంతో పోరాడాడు. పరమవీరుడు ఫ్లయింగ్ ఆఫీసర్ సెఖోన్ గారికి జోహార్లు.

---

దేశానికి సేవ చేస్తూ తమ జీవితాలను అర్పించిన పరాక్రమ-వంతులైన పరమవీర చక్ర పురస్కార గ్రహీతలను గూర్చిన సమాచారం ఇంటర్నెట్‌లో www.paramvirchakra.com అను సంకేత స్థలంపై తప్పక చదవండి. ఈ పరాక్రమవంతులు వివిధ కులమతాలకు చెందిన వారని మీకు తెలుస్తుంది.

తమ గాయాలు, మరియు ప్రాణాంతకమైన బాధలను లెక్కచేయకుండ ఈ పరాక్రవంతులు శత్రువులతో ఎలా పోరాడారో. వారి ప్రేరణ కల్గించే, స్ఫూర్తిదాయకమైన నిజగాథలను తప్పక చదవండి.

1. చదవండి-ఆలోచించండి-రాయండి.

(అ) సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి:

(1) పరమవీరచక్ర పతకం వీరికి బహూకరించబడుతుంది.

(అ) మంత్రులకు (ఆ) రాష్ట్రపతికి

(ఇ) సైనికులకు (ఈ) ఉపాధ్యాయులకు

(2) పరమవీర చక్ర పతకం ఈ ఆకారంలో ఉంటుంది.

(అ) త్రిభుజాకారం (ఆ) చతురస్రాకారం

(ఇ) వృత్తాకారం (ఈ) దీర్ఘచతురస్రాకారం

(ఆ) సమాధానాలు రాయండి:

(1) పరమవీరచక్ర అవార్డు ఎవరికి బహూకరించబడుతుంది?

(2) సావిత్రీ బాయి ఖానోల్కర్ గురించి రాయండి.

(3) ఇంద్రుని వజ్రాయుధం ఎలా ఉద్భవించింది?

(4) ఫ్లయింగ్ (ఆఫీసర్) అధికారియైన నిర్మల్‌జిత్ సింగ్ సెఖోన్ విమాన పోరాటం గురించి రాయండి.

ఇ) పరమవీర చక్ర గురించి కింది అంశాల ఆధారంగా రాయండి.

పరమవీరచక్ర


- లోహం మరియు ఆకారం
- నూలు రిబ్బను
- పతకం ముందు భాగం
- పతకం వెనుక భాగం
- పతకంపై చెక్కబడిన పదాలు
- భాష
- పుష్పాలు

ఈ) అమర్ జవాన్ జ్యోతిని గురించిన సమాచారాన్ని అంతర్జాలంలో వెదికి రాయండి.



# 17 గాడిచర్ల హరిసర్వోత్తమ రావు

నేపథ్యం :-






- పై చిత్రంలోని వారెవరు ? వారి పేర్లు రాయండి.
- జాతీయోద్యమం అనగా ...............
- జాతీయగీతం రచించిన వారు ...............
- వందేమాతరం గీత రచయిత ...............
- తెలుగులో ప్రముఖ వార్తాపత్రికలు ...............

ఇప్పుడు తెలుగునాట జాతీయోద్యమ ప్రచారానికి విశేష కృషి చేసిన గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి గురించి తెలుసుకుందాం.

**''వందేమాతరమనగానే వచ్చి తీరు ఎవరి పేరు? వయోజన విద్య అనగానే వచ్చితీరు ఎవరి పేరు? గ్రామ గ్రామమున వెలసెడి గ్రంథాలయమెవనికి గుడి?..................... హరిసర్వోత్తము డాతడు ఆంధ్రుల పాలిటి దేవుడు''.**



అని శ్రీ కాళోజి నారాయణ రావుగారు పేర్కొన్న విధంగా శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు స్వాతంత్ర్యోద్యమ సమరయోధులు. నిస్వార్థ, నిరాడంబర జీవి. ప్రజాసేవకులు, విద్యావేత్త, త్యాగమూర్తి, విఖ్యాతులైన దేశభక్తులు. ఈయన కర్నూలులో 1883వ సంవత్సరం సెప్టెంబరు 14వ తేదీన జన్మించారు. కర్నూలు, గుత్తి, నంద్యాలలో ఉన్నత పాఠశాల విద్య పూర్తి చేసి, మద్రాసు క్రైస్తవ కళాశాలలో విద్యార్థి వేతనం పొంది 1906లో ఎం.ఏ. డిగ్రీ సంపాదించారు. ఉపాధ్యాయ శిక్షణ నిమిత్తం 1907లో రాజమండ్రిలోని టీచర్స్ ట్రైనింగ్ కాలేజీలో చదువుచుండగా స్వరాజ్యోద్యమంలో ప్రవేశించారు.

బిపిన్ చంద్రపాల్ రాజమండ్రికి వచ్చి అక్కడ చేసిన ఉపన్యాస ప్రభావం కాలేజీ విద్యార్థులపై పడింది. విద్యార్థులు 'వందేమాతరం' బ్యాడ్జిలతో క్లాసుకు వెళ్ళారు. ప్రిన్సిపల్ మార్క్ హంటర్ ఆ బ్యాడ్జిలను తీసివేస్తే కాని క్లాసులకు రానివ్వనని

*వయోజన విద్య = చదువురాని పెద్దలకు చదువునేర్పడం; నిమిత్తం = కొఱకు;*

విద్యార్థులకు ఆదేశాలు పంపారు. అందుకు విద్యార్థులు తిరస్కరించారు. విద్యార్థి నాయకుడైన శ్రీ సర్వోత్తమరావును కాలేజీ నుండి డిస్మిస్ చేశాడు ప్రిన్సిపల్. ఆయనకెక్కడా ఉద్యోగమివ్వరాదని ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. రావుగారి జీవితంలో ఇదో పెద్ద మలుపు.

జాతీయోద్యమ ప్రచారానికి పత్రికలు ప్రచార సాధనాలని విశ్వసించి శ్రీ రావుగారు 'స్వరాజ్య' తెలుగు వార్తాపత్రికను ప్రారంభించారు. ఇదేకాక వివిధ దిన, వార, మాస పత్రికలు ప్రారంభించారు. తెల్లదొరల అక్రమ, అన్యాయ చర్యలను తీవ్రంగా విమర్శిస్తూ రావుగారు వ్యాసాలు వ్రాసేవారు.

రావుగారు 'విపరీత బుద్ధి' అన్న శీర్షికతో సంపాదకీయం వ్రాస్తూ అధికారుల చర్యను తీవ్రంగా ఖండించారు. రావుగారికి, రాజద్రోహ నేరంపై మూడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించింది అప్పటి ప్రభుత్వం. వీరు జైలులో అష్టకష్టాలను ఎదుర్కొన్నారు. ఆంధ్రులలో ప్రప్రథమ రాజకీయ ఖైదీగా గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు ప్రసిద్ధి వహించారు. వీరిని 'ఆంధ్రా తిలక్' అని కూడా వ్యవహరించేవారు.

విద్యార్థి దశలో రాజమండ్రిలో 100 మందితో వయోజన విద్యా కేంద్రం నడిపారు. రైతు సంక్షేమానికి పాటుపడ్డారు. 1930లో రాజకీయ రంగం నుండి క్రమంగా వైదొలగి గ్రంథాలయోద్యమం, వయోజన విద్యారంగాల్లో జీవితమంతా గడిపారు.

సామాన్య ప్రజలలో కళలపట్ల, సాహిత్యంపట్ల అభిరుచి పెంచేందుకు నాటకోత్సవాలను జరిపారు. కృష్ణదేవరాయలు జయంత్యుత్సవాలను జరిపారు. గాడిచర్లవారి సేవలకు చిహ్నంగా విజయవాడ (పడమట)లో సర్వోత్తమ భవనం నిర్మింపబడినది. త్యాగం, సేవ, దీక్ష మున్నగు గుణాలకు మూర్తిగా వెలిగిన 'ఆంధ్రా తిలక్' శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు 1960 ఫిబ్రవరి 29న మద్రాస్‌లో కన్నుమూశారు.

## గ్రంథాలయాలు విద్యానిలయాలు

### I. వినండి-సంభాషించండి.

1) గ్రంథాలయంలో మీరు చదివిన కథల పుస్తకాల పేర్లు చెప్పండి.
2) మీకు నచ్చిన కథను మీ స్నేహితునితో చర్చించండి.
3) గ్రంథాలయాల వల్ల కలిగే ప్రయోజనాలేమిటి?
4) వార్తాపత్రికలు, దూరదర్శన్‌కు గల సామ్యభేదాలను చర్చించండి.

### II. చదవండి-ఆలోచించండి.

#### అ) సమాధానాలు రాయండి.

1) గాడిచర్ల వారు ఎప్పుడు ఎక్కడ జన్మించారు?

## గ్రంథాలయాలు విద్యకు పట్టు కొమ్మలు

2) మార్క్ హంటర్ విద్యార్థులను క్లాసులోనికి ఎందుకు రానివ్వనన్నారు?
3) పత్రికలు దేనికి ప్రధాన సాధనాలు అని రావుగారు విశ్వసించారు?
4) స్వరాజ్య పత్రికను గురించి రాయండి.
5) గాడిచర్ల వారు చేసిన దేశసేవ గురించి రాయండి.

#### ఆ) క్రింది విషయాలపై మీ అభిప్రాయాన్ని తెలపండి.

1) ఈ పాఠ్యభాగం ద్వారా రచయిత తెలియజేయాలనుకున్నవి.
2) ఉత్సవాలను జరుపుకోవటం ప్రజలలో మార్పును తెస్తుంది.

*తిరస్కరించారు = వ్యతిరేకించారు; చర్య = పని; కారాగారము = జైలు; వ్యవహరించేవారు = పిలిచేవారు.*

ఇ) క్రింది పదాలను జాగ్రత్తగా గమనించండి. 'అ' పట్టికలోని పదాలను 'ఆ' పట్టికలోని పదాలతో కలిపి అర్థవంతమైన పదాలు రాయండి.

| 'అ' | 'ఆ' |
|---|---|
| (1) మాస | (1) సంక్షేమము |
| (2) బిపిన్ | (2) చంద్రపాల్ |
| (3) ఆంధ్రా | (3) పత్రికలు |
| (4) రైతు | (4) తిలక్ |

## III. భాషావగాహన

అ) గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1) సర్వోత్తమరావు గారు <u>నిస్వార్థ</u> జీవి.
2) తెల్లదొరలను <u>తీవ్రంగా</u> విమర్శించారు.
3) <u>రైతు</u> సంక్షేమానికి <u>పాటు పడ్డారు</u>.

ఆ) వాక్యాంగాలను గుర్తించండి.

1) ప్రిన్సిపల్ రావు గారిని డిస్మిస్ చేశారు.
2) రావుగారు తెలుగు వార్తాపత్రికను ప్రారంభించారు.

ఇ) జతపరచండి

| | |
|---|---|
| (1) చదువుచుండగా | (1) జీవితము + అంతా |
| (2) ఉద్యోగమివ్వరాదు | (2) చదువుచు + ఉండగా |
| (3) జీవితమంతా | (3) ఉద్యోగము + ఇవ్వరాదు |

ఈ) విగ్రహవాక్యాలు చదివి ఏ సమాసమో రాయండి.


1) విద్యార్థికొరకు వేతనం
2) న్యాయము కానిది
3) వయోజనుల కొరకు విద్య
4) గ్రంథాలకు ఆలయాలు
5) మూడైన ఏళ్ళు

ఉ) సమాపక, అసమాపక క్రియలు గుర్తించండి

1) రావుగారు 'స్వరాజ్య' తెలుగు వార్తా పత్రికను ప్రాంభించారు.
2) విద్యార్థి దశలో వయోజన విద్యా కేంద్రం నడిపి
3) వందేమాతరం బ్యాడ్జిలతో విద్యార్థులు క్లాసుకు వెళ్ళారు.

## IV. సృజనాత్మకత:

1) వార్తాపత్రికల వలన కలుగు లాభాలను అనుసంధాన ఆకృతి/'అల్లిక' (Web) ఆధారంగా చర్చించి రాయండి.



2) స్వాతంత్రోద్యమ సమరంలో పాల్గొన్న కొందరు వ్యక్తుల గురించి ప్రామాణిక సమాచారాన్ని అంతర్జాలం ద్వారా సేకరించి రాయండి.

**జట్టుపని :-**

ఉపా. తరగతిలోని విద్యార్థులందరు మూడు జట్లుగా ఏర్పడి పాఠశాల వార్షిక సంచికను మీరే స్వయంగా తయారు చేయండి. దానికొక పేరు పెట్టండి. ఈ పనికి తగిన ప్రణాళికను ఏర్పరచుకోండి.

కరుణ :- మా 'జట్టు' అన్ని తరగతుల నుండి పిల్లలు రాసిన కథలు, గేయాలు, గడినుడులు, సంభాషణలు, చిత్రాలు సేకరిస్తుంది. సార్.

వినోద్ :- మా 'జట్టు' పాఠశాల క్రీడావార్తలు, వివిధ ఉత్సవాలు, ఉపాధ్యాయ దినోత్సవం, తెలుగు దినోత్సవం మొదలగువాటి చిత్రాలు సేకరించి వాటి గురించి రాస్తుంది సార్.

డేవిడ్ :- మా 'జట్టు' ముఖచిత్రం, అట్ట వెనుక చిత్రం వేయిస్తారు సార్.

ఉపా :- సరే! మీరందరూ దానికొక రూపాన్ని తెచ్చి నాకు చూపించండి.

**సమాచార పేటిక తెరుద్దాం.**




**ఆంధ్రా తిలక్ :-**

గాడిచర్ల వారు "విపరీత బుద్ధి" అనే శీర్షిక కింద రాసిన సంపాదకీయం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉందని ఆయనకు జైలు శిక్ష విధించారు. 1908 సం॥ జులై 13వ తేదీన తిలక్ గారిని పుణె (మాండలే) జైలుకు, గాడిచర్ల వారిని వేలూరు జైలుకు ఒకేసారి పంపారు. ఈ కారణంగా ఆయన "ఆంధ్రా తిలక్'గా పిలువబడ్డారు.వీరిని గురించిన మరిన్ని వివరాలను ప్రామాణికమైన వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోండి.

- **నేనివి నేర్చుకున్నా:-**

1) ప్రతి ఇంట్లో మార్గదర్శకం చేసే గ్రంథాలు వుండాలి.

2) ప్రతి ఒక్కరూ కనీసం మరొకరికి విద్య నేర్పాలి.



# 18 అర్హత

**నేపథ్యం :-**

**తరగతి గది**



మోహన్ : టీచర్! పాఠశాల గేటు దగ్గర ఈ 100 రూ.. నోటు దొరికింది.

ఉపాధ్యాయిని : అది నాది కాదు మోహన్.

మోహన్ : మరేం చేయమంటారు.

ఉపాధ్యాయిని : దీనిని ప్రధానోపాధ్యాయులకు ఇవ్వు.
(అలాగేనని వెళ్ళి ప్రధానోపాధ్యాయునికిస్తాడు.)

ప్రధానోపాధ్యాయులు : శభాష్! మోహన్ నీకు దొరికినదానిని నిజాయితీగా తెచ్చిచ్చావు. ఎవరిదో తెలుసుకొని అందజేస్తాను.

- మీరు చూసిన/ విన్న ఇలాంటి సంఘటనలను చర్చించండి. • బంగారు-వెండి గొడ్డలి కథను నాటకీకరణ చేయండి.

ఇప్పుడు నిజాయితీని గురించిన మరొక కథను చదువుదాం.



అనగనగా ఒక రాజు. ఆ రాజుగారి పేరు ధర్మనందనుడు అతని రాజ్యంఅవంతీపురం. ఆస్థానంలో కోశాధికారి పదవికి ఖాళీ వచ్చింది. అంతకు మునుపున్న కోశాధికారి ముసలితనం వచ్చి పని చేయలేకపోతున్నానని ఆయన ఆ పదవి నుంచి తప్పుకున్నాడు. ఆ పదవికి తగిన అభ్యర్థి కోసం మహామంత్రికి చెప్పారు రాజుగారు.

అభ్యర్థుల ఎంపికకు మంత్రి గడువు నిర్ణయించి, రాజ్యంలో దండోరా వేయించాడు. ఆ పదవికి మంత్రి నిర్ణయించిన గడువుకి ముందే కొంతమంది వచ్చారు. మంత్రిగారు అందరినీ పరిశీలించి చూసాడు. వారి విద్యల గురించి, వారి అర్హతల గురించి వివరంగా తెలుసుకున్నాడు.

కోశాధికారి పదవికి గణితంలో ఉద్దండులైతే మేలనుకొని వారిని గణితంలో కఠినమైన ప్రశ్నలు అడిగాడు. మహామంత్రి అడుగుతున్న ప్రశ్నలకు ముగ్గురు వ్యక్తులు సరిగ్గా సమాధానాలు చెప్పారు. మహామంత్రి ఎవరిని ఎంపిక చేయాలా అని



ఆలోచనలో పడ్డాడు. కానీ ఈ కోశాధికారి పదవికి కావలసింది ఒక్కరే. ఆ ఒక్కరు ఎవరు అన్నది మంత్రి ఆలోచన. కాసేపటికి ఒక ఉపాయం తట్టింది.


వచ్చిన అందర్నీ పంపించేసి మిగిలిన ముగ్గుర్నీ తన వెంట రమ్మని ఒక రహస్య గృహంలోనికి తీసుకెళ్ళాడు మంత్రి. "చూడండి... మన అవంతీపురం రాజ్యం గురించి పరిపాలనా విషయాల గురించి మీకు తెలుసని నేను అనుకుంటున్నాను. పరిపాలనలో నా పాత్ర ఎటువంటిదో కూడా మీరు గ్రహించే వుంటారు. నేను మీ ముగ్గురిలో ఎవరినైనా తీసుకెళ్ళి మన రాజుగారి ముందర నిలబెడితే వారికే కోశాధికారి పదవి లభిస్తుంది కూడా. అందుకని ఆ పదవి ఎవరు పొందితే వారు చాలా సంపాదన సంపాదించవచ్చు. ఆ పదవికి అంత అవకాశం వుంది. కనుక మీ ముగ్గురిలో ఎవరు నాకు వెయ్యి బంగారు వరహాలు ఇస్తారో వారికే ఈ పదవిని అప్పచెప్పుతాను. ఈ కోశాధికారి పదవి కావాలంటే రేపు ఈ సమయానికల్లా నేను అడిగిన వరహాలు ఎవరిస్తారో వారికే ఈ పదవి" అని వారికి చెప్పి పంపించేశాడు.

ఆ మాటలు విన్న ముగ్గురు యువకులు వెళ్ళిపోయారు. మరునాడు మంత్రి చెప్పిన సమయానికి ముగ్గురూ వచ్చారు. మంత్రిగారు తన భవనంలో కూర్చుని ఒక్కొక్కర్ని రమ్మనమని చెప్పాడు. ముందుగా ఒక యువకుడు వచ్చాడు. "మహామంత్రీ! నేను చాలా బీదవాడను. మీరడిగినంత ఇవ్వలేను. అందుకని మీకు అయిదు వందల వరహాలు ఇవ్వగలను. కాబట్టి ఇవి తీసుకొని నాకు ఈ పదవిని ఇప్పించండి" అని చెప్పి బంగారు వరహాల సంచిని మంత్రికి ఇవ్వచూపాడు.

"ఇవి ఇప్పుడు నేను తీసుకోను. నా భవనానికి ఈ రాత్రికి తీసుకుని వచ్చి ఇవ్వు. అంతవరకూ నీవు బయట కూర్చో" అని చెప్పి ఆ యువకుడిని బయటకు పంపించివేసాడు. తర్వాత రెండో యువకుడిని రమ్మని పిలిచాడు.

ఆ యువకుడు మంత్రిగారి వద్దకు వచ్చి "మంత్రిగారూ! మీరు అడిగినట్లే వేయి వరహాలు తెచ్చాను. మీరు వీటిని స్వీకరించి ఆ కోశాధికారి పదవిని నాకే ఇప్పించగలరు" అని రెండో యువకుడు అన్నాడు.

*గడువు = సమయం; దండోరా = చాటింపు; ప్రతిభ = తెలివితేటలు; ఉద్దండులు = పండితులు; అభ్యర్థి = దరఖాస్తుదారుడు; కోశాధికారి = ఖజానా మీద అధికారి.*






మంత్రిగారు ఆ యువకుడిని కూడా మొదటి యువకుడికి చెప్పిన జవాబునే చెప్పి పంపించి వేసాడు.

ఆ మూడో యువకుడు కూడా మంత్రిగారి దగ్గరకు వచ్చి.... "అయ్యా నేను మీకు వెయ్యి బంగారు వరహాలను ఏమీ ఇవ్వను. నాకు ఈ పదవి ఇచ్చినా, ఇవ్వకపోయినా, ఇంకేదైనా పదవిని నా స్వంత తెలివి తేటలతో తెచ్చుకుంటాను. మీరు లంచం తీసుకుని ఇచ్చే ఈ పదవి నాకు వద్దు. నా స్వంత ప్రతిభతో నేను దేనినైనా సాధించుకోగలనని నాకు నమ్మకముంది. వెళ్ళొస్తాను" అని వెనక్కి తిరిగి వెళ్ళబోయాడు.

ఆ మాటలకు మంత్రి చాలా సంతోషంగా చూస్తూ "ఆగు! ఇంతకూ నీ పేరేమిటి?" అని అడిగాడు.

ఆ యువకుడు 'విజయుడు' అని సమాధానం చెప్పాడు. అది విని మంత్రిగారు బయట కూర్చున్న ఇద్దరు యువకులను లోపలికి పిలిచాడు. "నేను మిమ్మల్ని లంచం ఇవ్వమని అడిగాను. అలా ఎందుకు అడిగానో తెలుసా? మీలో ఎంత నిజాయితీ వుందో తెలుసుకోవడానికే మిమ్మల్ని లంచం అడిగాను. మీలో ఈ విజయుడు లంచం ఇవ్వడానికి ఒప్పుకోలేదు. "ఇలాంటి నిజాయితీ గల వారే ఈ కోశాధికారి పదవికి అర్హులు" అని విజయుడిని తీసుకెళ్ళి "ఈ విజయుడే కోశాధికారి" అని మంత్రి చెప్పాడు. కోశాధికారి పదవి విజయుడికే అప్పగించారు రాజుగారు.



**"నిజాయితీ అర్హతకు కొలబద్ద"**

## I. వినండి-చెప్పండి.

1) ఏయే శాఖలకు మంత్రులుంటారు?
2) ఏదైనా ఒక విషయాన్ని అందరికీ తెలియపరచాలంటే మనం ఏం చేస్తాం?
3) మీరు నిజాయితీగా చేసిన ఒక పనిని గురించి మిత్రునితో సంభాషించండి.

## II. చదవండి-ఆలోచించండి-చెప్పండి.

**అ) పాఠ్యాంశాన్ని చదివి అందులో మీరు గమనించిన నూతన పదాలను పదింటిని రాయండి. నిఘంటువు సాయంతో అర్థాలను తెలుసుకోండి.**

**ఆ) సమాధానాలు రాయండి.**

1) మంత్రి ఏ విషయంలో కఠిన ప్రశ్నలు వేశాడు?
2) మంత్రి కోశాధికారి పదవికి వచ్చిన అభ్యర్థులతో తనకు ఏం కావాలని కోరాడు?
3) మంత్రి ముగ్గురు వ్యక్తులను రహస్య గృహంలోకి తీసుకెళ్ళి ఏమి అడిగాడు?
4) మొదటి యువకుడు మంత్రితో ఏమన్నాడు?
5) విజయునికి కోశాధికారి పదవి ఎందుకు లభించింది?

**ఇ) 91 పుటలోని రెండవ పేరా "ఆ మాటలు విన్న __________ ఇవ్వచూపాడు" వరకు చదివి కింది ఖాళీలను పూరించండి.**

1) మరునాడు __________ చెప్పిన సమయానికి ముగ్గురూ వచ్చారు.
2) మంత్రిగారు తన __________ కూర్చుని ఒక్కొక్కర్ని రమ్మనమని చెప్పాడు.
3) ముందుగా ఒక __________ వచ్చాడు.
4) నేను చాలా __________

**ఈ) కింది వాక్యాలను పూరించండి.**

1) మంత్రి రాజ్యంలో దండోరా వేయించాడు. ఎందుకంటే __________
__________
2) మంత్రి అభ్యర్థులను గణితంలో కఠినమైన ప్రశ్నలు వేశాడు ఎందుకంటే __________
__________
3) మంత్రి ఆలోచనలో పడ్డాడు. కారణమేమిటంటే __________
__________

**ఉ) ఎవరు, ఎవరితో అనిరి.**

1) "నా పాత్ర ఎటువంటిదో మీరు గ్రహించి వుంటారు."
2) "మీరడిగినంత ఇవ్వలేను."
3) "నాస్వంత ప్రతిభతో నేను సాధించుకోగలను."

**ఊ) కింది వ్యక్తులను వారి ప్రవర్తనలతో, స్వభావాలతో జతపరచండి.**

| | |
|---|---|
| (1) మంత్రి | (అ) నిజాయితీపరుడు |
| (2) విజయుడు | (ఆ) లంచం ఇవ్వజూపినవాడు |
| (3) యువకుడు | (ఇ) ప్రతిభావంతుడు |

## III. భాషావగాహన

**అ) నీ మిత్రులతో కలిసి కింది పట్టికను పాఠ్యాంశంలోని పదాలతో పూరించండి.**

| నామవాచకం పదాలు | క్రియాపదాలు |
|---|---|
| ఉదా:- అవంతీపురం | వచ్చారు. |
| 1) | 1) |
| 2) | 2) |
| 3) | 3) |
| 4) | 4) |
| 5) | 5) |

**ఆ) పదాన్ని విడదీసి, సంధి కార్యం తెల్పండి.**

| | |
|---|---|
| (1) మునుపున్న | (2) ఉద్దండులైతే |
| (3) మీకందరికి | (4) అనుకుంటున్నాను |
| (5) ఎవరిస్తారు | (6) ఎవరినైనా |

ఇ) కింది పదాలకు విగ్రహవాక్యం రాసి, ఏ సమాసమో తెల్పండి.

(1) నాపాత్ర (2) కోశాధికారి

(3) తన భవనము (4) వరహాల సంచి

ఈ) సకర్మక, అకర్మక వాక్యాలను రాయండి.

1) మంత్రి పరిశీలించి చూసాడు.

2) నేను అడిగినంత ఇచ్చుకోలేను.


3) మంత్రి యువకులను లోపలికి పిలిచాడు.

## IV. సృజనాత్మకత

1) ఇన్స్పెక్టర్, ఉపాధ్యాయునితో తరగతి గదిలో ప్రవేశించుట. విద్యార్థులకు కొన్ని పదాలను ఉక్తలేఖనానికై ఇచ్చుట – గాంధీగారు ఒక పదాన్ని రాయలేకపోవటం – ఉపాధ్యాయుడు పక్క విద్యార్థిని చూసి రాయమని సైగ చేయుట – గాంధీగారు చూచి రాయటాన్ని అంగీకరించకపోవుట – గాంధీ గారి నిజాయితి. "గాంధీగారి నిజాయితీని" తెలియజెప్పే ఒక సంఘటనను సంభాషణరూపంలో రాయండి.


2) నిజాయితీని తెలియజేసే ఒక కథను సొంత వాక్యాలలో రాయండి.

3) కింది సూచనాఫలకాన్ని గూర్చి చర్చించండి.




ఇటువంటి సూచనా ఫలకాలను తయారుచేయండి.

## V. దిగువనీయబడిన వ్యక్తుల బాధ్యతలను మీ మిత్రులతో చర్చించి రాయండి.



**ఉపక్రమం :-**

**శిల్పంలా నిలిచిపోయే ఆట**


విద్యార్థులను రెండు, మూడు జట్లుగా చేయాలి. స్వచ్ఛతా అభియాన్, రైల్వే స్టేషన్, ఆసుపత్రి వంటి ఏదైనా ఒక అంశాన్ని ప్రకటించాలి. జట్లు మూడు నిమిషాలలో ఇచ్చిన అంశం ప్రకారం సందర్భానికి తగిన విధంగా అభినయం చేయాలి. ఆగండి అనగానే అందరూ అదే భంగిమలో శిల్పంలా నిలిచిపోవాలి. ఉపాధ్యాయురాలు వెళ్ళి ప్రతి జట్టును గమనించాలి.

ఏ జట్టు అభినయమైతే ఇచ్చిన అంశం ప్రకారం ఉందో ఆ జట్టును విజేతలుగా ప్రకటించాలి. తర్వాత మిగిలిన జట్లు విజేత జట్టు అభినయాన్ని చూడాలి.

ఉదా: 1. ఆసుపత్రి













**ఉ.సూ :** వివిధ కథలను, విషయాలను వినిపించి వాటిని శ్రద్ధతో విని అవగాహన చేసుకొనే అవకాశం కల్పించండి.
**వి.సూ:** సూచనా ఫలకంలో చదివిన విషయంపై తోటి విద్యార్థులతో చర్చించండి.

# 19 బుద్ధిహీనత

**నేపథ్యం :-**

కోతులు దేవాలయ ప్రాంగణమున ప్రవేశించుట -- వడ్రంగులు దుంగ కోసి మధ్యలో మేకు పెట్టి భోజనమునకు వెళ్లుట -- ఒక కోతి కొయ్యమేకును లాగబోవుట -- దాని తోక అందులో బడి నలుగుట మరణించుట -- "జోలిమాలిన పనికి పోరాదు"

పై కథను పూర్తి చేయండి. ఈ కథలో కోతి ఆలోచనారహితంగా ఎలా ప్రమాదంలో పడిందో చూశారుగా. అదే విధంగా తన తెలివి తక్కువ తనంతో తాబేలు ఏమయ్యిందో బుద్ధిహీనత పాఠంలో తెలుసుకుందాం.



*[ఈ పాఠ్యభాగము పంచతంత్రము అను పద్యకావ్యము నుండి గ్రహింపబడినది. దీని కర్త దూబగుంట నారాయణ కవి. ఇతడు 15వ శతాబ్ది యందు జీవించి యుండెను. ఈ కవి గ్రంథమును బసవ నృపాలునకు అంకితమిచ్చెను.]*

కం. కంబు గ్రీవుండను పే
రంబరగిన కచ్ఛపము నిరంతర సౌఖ్యా
డంబరమగు నొక కొలనం
బంబిన సంతోషమెసఁగ బాయక యుండెన్. 1

ఆ.వె. అందు వికట సంకటాఖ్య హంస యుగంబు
నిలిచి కచ్ఛపంబుఁ గలిసి తిరుగు,
వాన లేక చాల వఱపైనఁ గూర్మంబుఁ
గాంచి యప్పుడనియె నంచదోయి 2

కం. మానస సరోవరాంతర
మానిత జలపానకేళి మగ్నులమైనం
గాని మన బడలికలు మఱి
మానంగా నేరవిచట మడుగుల నీళ్ళన్ 3



తే. కాన నీవును మాతోడఁ గాష్ఠ మధ్య
భాగమును నోట గట్టిగాఁ బట్టుమనినఁ
గూర్మమును సంతసంపడి కోరిచేయ
నెగసి రాయంచలుడువీధి నిగుడి పఱచె 4

మ. అతి దూరంబుగఁ గచ్ఛపంబుఁ గొనుచున్ హంసంబులట్లేగగా
క్షితిపై నొక్క పురంబు మానవులు తచ్చిత్రంబు నీక్షింపుచున్
జతురోక్తుల్ మెఱయంగ సత్వరము నా సంరావమాలించి దు
ర్మతియై యాత్మ దలంపలే కపుడు కూర్మంబంచలం జూచుచున్ 5

కం. 'ఇది యేమి కలకలం' బని
వదనము కాష్ఠంబు వదిలి వసుధంబడ న
య్యద నెఱిగి మాంసలుబ్ధకు
లదయతఁ గొనిరప్పు డాత్మ హర్షమ్మొదవన్ 6



## I. వినండి-సంభాషించండి.

1) నీటిలో నివసించు ప్రాణుల పేర్లను చెప్పండి.
2) ఆకాశంలో విహరించు పక్షుల పేర్లు తెలపండి.
3) తన శరీరంపై కవచంలాంటి డిప్ప కలిగి వున్న ప్రాణి ఏది?
4) నీటిని మనం ఏవిధంగా నిల్వ చేసుకోవచ్చు?

## II. శబ్దసంపత్తిని పెంపొందించుకుందాం.

పరగిన = ప్రసిద్ధిపొందిన;
కచ్ఛపము = తాబేలు;
నిరంతరము = ఎల్లప్పుడు;
పంబిన = అతిశయించిన; ఎసగ = కలుగ;
పాయక = విడువక; ఆఖ్య = పేరు;
యుగం = జంట; వరపు = వానలేమి;
కూర్మంబు = తాబేలు;
అంచదోయి = హంసలజంట;
మానిత = శ్రేష్టమైన; జలపానకేళి = స్నానము;
కాష్ఠమధ్యము = కట్టె నడిమి భాగము;
ఎగసి = ఎగిరి; ఉడువీధి = ఆకాశవీధి;
నిగుడి పరచె = అతిశయించి ఎగిరెను;
క్షితి = భూమి;
చతుర + ఉక్తులు = సరసమైన మాటలు;
తత్ + చిత్రము = ఆ వింత;
ఈక్షింపుచు = చూచుచు;
సంరావము = శబ్దము; దుర్మతి = చెడుబుద్ధి;
తలంపు = ఆలోచన; వసుధ = భూమి;
అదయతన్ = దయలేక;
హర్షము = సంతోషము.

**భావములు:**

1) కంబుగ్రీవుడను పేరు పొందిన ఒక తాబేలు నిరంతర సౌఖ్యమునకు స్థానమైన ఒక సరస్సును విడువక నివసించుచుండెను.
2) ఆ సరస్సు నందు గల వికట సంకటములని పేర్లు కలిగిన హంసల జంటయు ఈ తాబేలును కలిసి తిరుగుచుండెను. వర్షములు లేకపోవుట చూచి ఆ హంసలు ఒకనాడు తాబేలుతో ఇట్లనెను.
3) ఈ సరస్సునందలి నీటితో మన శ్రమ తీరునా! మెండుగా నీరు గల మానస సరోవరమున మునిగిన గాని మన బడలిక తీరదు.
4) కావున నీవు "కర్రను నోటితో పట్టుకొనుము" అని పలికెను. ఈ విధముగా పలికిన మాటలకు తాబేలు సంతోషపడి అట్లే చేయగా, ఆ హంసలు కర్రను తీసికొని ఆకాశమున ఎగురసాగెను.
5) తాబేటిని తీసికొని హంసలు ఆకాశమున వెళ్ళుచుండెను. ఒక పట్టణములోని ప్రజలు ఈ విచిత్రమును చూచి చతురోక్తులు పలుకుచుండగా, వారి మాటల ధ్వనికి తాబేలు ఏ మాత్రము ఆలోచన లేక హంసలతో ఇట్లనెను.
6) "ఇది యేమి కలకలము" అని తాబేలు హంసలను ప్రశ్నించుటకు నోరు తెరచెను. పట్టు తప్పి జారి క్రింద పడెను. దానిని గమనించిన మాంసప్రియులు నిర్దయులై సంతోషముతో ఆ తాబేలును తీసుకొని వెళ్ళిరి.

## III. చదవండి-చెప్పండి-రాయండి.

### అ) సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1) కచ్ఛపము నివసిస్తున్నది.
   (అ) చెట్టుపైన  (ఆ) కొండపైన
   (ఇ) బావిలోన  (ఈ) సరస్సులోన
2) కూర్మము అనగా
   (అ) కప్ప  (ఆ) హంస
   (ఇ) తాబేలు  (ఈ) చేప
3) తాబేలు పట్టు తప్పి క్రింద పడినది
   (అ) చేతులు వదిలి పెట్టుట వలన
   (ఆ) మాట్లాడుట వలన
   (ఇ) మాట వినక పోవుట వలన
   (ఈ) హంసలు కర్రవదిలి వేయుట చేత

**ఆ) సమాధానాలు రాయండి.**

1) కచ్ఛపము పేరేమి?
2) కూర్మము వేటితో స్నేహము చేసినది?
3) తాబేలు హంసలను ఏమని ప్రశ్నించెను?
4) హంసలు, తాబేలు సరస్సును వదలి పోదలచుటకు కారణమేమి?
5) తాబేలు క్రింద పడిపోయిన విధము తెలుపుము.

**ఇ) ఖాళీలను పూరించండి.**

1) కంబు గ్రీవుండను పే రంబరగిన ___________
2) ___________ గాంచి యప్పుడనియె నంచదోయి.
3) నీవును మాతోడ ___________ మధ్య భాగమును నోట గట్టిగా బట్టు.
4) కాష్టంబు వదిలి ___________ బడె

**ఈ) ఎవరు ఎవరితో అనిరి.**

1) "మన బడలికలు మటి మానంగా నేరవు"
2) "కాష్ట మధ్య భాగమును నోట గట్టిగా బట్టుము"
3) "ఇది యేమి కల కలంబు"

## IV. భాషావగాహన

**అ) సొంత వాక్యాల్లో ఉపయోగించండి.**

(1) ఆడంబరము (2) జలపానకేళి
(3) సంతసపడు (4) ఉడువీధి
(5) చతురోక్తులు

**ఆ) కింది పదాలకు పర్యాయ పదాలను రాయండి.**

1) కచ్ఛపము –
2) వసుధ –
3) జలము –

**ఇ) పదాలను విడదీసి సంధి కార్యం రాయండి.**

(1) సంతోషమెసగ (2) అట్లేగ
(3) అప్పుడనియె (4) హర్షమ్మొదవ
(5) పట్టుమనిన (6) ఇది యేమి

**ఈ) కింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి ఏ సమాసములో తెలపండి.**

(1) అంచదోయి (2) మడుగుల నీళ్ళన్
(3) కాష్ఠ మధ్య భాగము (4) కూర్మంబంచలు

**ఉ) క్రింది అర్థాలకు తగిన పదాలను గేయం నుండి గ్రహించండి:–**


(1) అలసట –
(2) సంతోషము
(3) వెళ్ళుట –
(4) మాటలు –
(5) విని –
(6) శబ్దము –
(7) భూమి –

**ఊ) కింది ధ్వన్యనుకరణ పదాలను ఏ అర్థంలో వాడుతారో రాయండి. మరి కొన్ని తెలుసుకోండి.**

ఉదా : కలకలము = మాటల ధ్వని
గలగల = ఆకులు రాలుట
జల జల = ___________
చిట పట = ___________
బిర బిర = ___________
గట గట = ___________
చర చర = ___________
కుత కుత = ___________

## V. సృజనాత్మకత.

**కింది కథను పూర్తి చేయండి.**



ఒక అడవిలో సింహం నివసిస్తూవుండేది. అది ప్రతిరోజు జంతువులను వేటాడి తింటూవుండేది.
జంతువులన్నీ సింహం బారి నుండి ఎలా తప్పించుకోవాలా అని ఆలోచనలో పడ్డాయి. కుందేలుకు ఒక చక్కని ఆలోచన వచ్చింది. అది నేరుగా సింహం దగ్గరికి వెళ్ళింది. మృగరాజా! మీ వంటి రాజు ఈ అడవిలో మరొకరు ఉన్నారు. అని చెప్పింది. ఈ అడవికంతా నేనే రాజును. మరొకరు ఎక్కడ ఉన్నారో చూపించు అంటూ సింహం పలికింది. కుందేలు తన వెంట సింహాన్ని ఒక బావి వద్దకు తీసుకొని వెళ్ళింది. బావిలోకి తొంగి చూసిన సింహం నీటిలో తన రూపాన్ని చూసుకొని వేరొక సింహంగా భావించింది. దానికి ఎక్కడ లేని కోపం వచ్చి విచక్షణను కోల్పోయింది. అప్పుడు సింహం ఏం చేసింది. కుందేలు తన తెలివితో సింహం బెడదను ఎలా తప్పించిందో నీ సొంత మాటల్లో రాయి.



____________________________________

____________________________________

____________________________________

____________________________________

**కింది ఉద్ధార వాక్యాలు చదవండి. ఆచరించండి.**

కోపంతో మాట్లాడితే
గుణాన్ని కోల్పోతారు.
అధికంగా మాట్లాడితే
ప్రశాంతతని కోల్పోతారు.
అనవసరంగా మాట్లాడితే
అర్థాన్ని కోల్పోతారు.



అహంకారంతో మాట్లాడితే
ప్రేమను కోల్పోతారు.
అబద్ధాలు మాట్లాడితే
పేరును కోల్పోతారు.
ఆలోచించి మాట్లాడితే
ప్రత్యేకతతో జీవిస్తారు.

– స్వామి వివేకానంద

JYTF3N

# లఘు నిఘంటువు



## (కొత్త పదాలు తెలుసుకుందాం - నేర్చుకుందాం)

1. అచలము = పర్వతము
2. అడుగంటిన = కరిగిపోయిన, ఖర్చయి పోయిన
3. అనంతరము = తరువాత
4. అనియమము = నియమము లేకుండా
5. అనిలము = వాయువు
6. అపరిచితము = పరిచితముకాని
7. అరుగుదెంచి = వచ్చి
8. అర్హులు = తగినవారు
9. అర్పించుట = ఇచ్చుట
10. అలసత్వము = సోమరితనం
11. అశ్రమము = శ్రమ లేకుండా
12. ఆహ్వానించు = పిలుచు
13. ఆలపించుట = పాడుట
14. ఆనందభాష్పాలు = సంతోషంతో వచ్చిన కన్నీటి బిందువులు
15. ఆతృత = తొందర
16. ఆలకించి = విని
17. అండగా = సహాయంగా
18. అంగవస్త్రము = పైన కప్పుకొను బట్ట
19. అంతర్వాహిని = భూమి లోపల ప్రవహించునది
20. ఉద్యానవనం = తోట
21. ఉన్నతి = అభివృద్ధి
22. ఉత్సవం = పండుగ
23. ఉష్ణము = వేడి
24. ఒగ్గుట = వదలి వేయుట
25. ఒసంగుట = ఇచ్చుట
26. ఓర్పు = సహనము
27. ఔదార్యము = ఉదారభావము
28. కరము = చేయి
29. కదనరంగము = యుద్ధరంగము
30. కాంచనము = బంగారము
31. కాలుదువ్వుట = పోట్లాడుటకు సిద్ధపడుట
32. కార్యము = పని
33. క్రీడించు = ఆడు
34. క్షామము = కరవు
35. గీటురాయి = కొలమానము
36. చిత్తము = మనస్సు
37. జయంతి = జన్మదినం
38. జన్మ స్థలము = పుట్టిన చోటు
39. దర్శనార్థము = దర్శనము కొఱకు
40. దర్శనీయము = చూడదగినది
41. దుర్భరం = భరింపశక్యముకానిది
42. దుర్భిక్షము = కరవు
43. దొంతి = ఒక దానిపై ఒకటి అమర్చుట

| | | | |
|---|---|---|---|
| 44. | దండోరా | = | చాటింపు |
| 45. | నయనానందము | = | కనులకు ఆనందము |
| 46. | నిమజ్జనము | = | కలుపుట |
| 47. | నిర్మించుట | = | కట్టుట |
| 48. | నిర్విరామంగా | = | విశ్రాంతి లేకుండా |
| 49. | పంజా | = | గోళ్ళతో కూడిన జంతువు పాదము |
| 50. | పత్రి | = | ఆకు |
| 51. | పరికరము | = | వస్తువు |
| 52. | ప్రతిభ | = | తెలివితేటలు |
| 53. | ప్రవేశించుట | = | లోపలికి వచ్చుట |
| 54. | పారవశ్యము | = | ఆనందము |
| 55. | పాతకము | = | పాపము |
| 56. | పురాతన | = | పాత |
| 57. | పైడి | = | బంగారము |
| 58. | పొందికగా | = | జాగ్రత్తగా |
| 59. | బందిఖానా | = | జైలు |
| 60. | బుధుడు | = | పండితుడు |
| 61. | భూగర్భము | = | భూమిలోపలి భాగము |
| 62. | బిత్తరి చూపులు | = | బెదరు చూపులు |
| 63. | మలుపుట | = | ఆర్పివేయుట |
| 64. | మ్రుచ్చిలించె | = | దొంగిలించె |
| 65. | మిన్న | = | ఎక్కువ |
| 66. | యుక్తి | = | ఉపాయము |
| 67. | రణవిద్య | = | యుద్ధవిద్య |
| 68. | రక్షణ | = | కాపాడుట |
| 69. | రేబవలు | = | రాత్రి, పగలు |
| 70. | లేశము | = | కొంచెము |
| 71. | వగ్గు | = | బక్కచిక్కినవాడు |
| 72. | వర్ధిల్లు | = | వృద్ధిపొందు |
| 73. | వినువీధి | = | ఆకాశమార్గము |
| 74. | విహరించు | = | తిరుగు, ఎగురు |
| 75. | విముక్తి | = | బయటపడు |
| 76. | విభిన్న | = | వివిధములైన |
| 77. | వేదన | = | బాధ |
| 78. | వైభవంగా | = | గొప్పగా |
| 79. | వ్యాకోచించు | = | వృద్ధిపొందు |
| 80. | వృద్ధుడు | = | ముసలివాడు |
| 81. | సంగమించు | = | కలియు |
| 82. | సంచరించు | = | తిరుగు |
| 83. | సమీపము | = | దగ్గర |
| 84. | సామూహికంగా | = | అందరూ కలిసి |
| 85. | సమాధానపరచు | = | నచ్చచెప్పు |
| 86 | సంభవించుట | = | కలుగుట |
| 87. | స్వాహాగావించు | = | ఖర్చుచేయు, దొంగిలించు, దిగమింగు |
| 88. | సేతువు | = | సముద్రము, వంతెన, ఆనకట్ట |
| 89. | హరించుట | = | లాగుకొనుట |
| 90. | హస్తము | = | చెయ్యి |

# వ్యాకరణము

● **భాషాభాగములు :** ఇవి ఐదు

1. నామ వాచకము
2. సర్వనామము
3. క్రియ
4. విశేషణము
5. అవ్యయము

**1. నామ వాచకము:** పేర్లను తెలియజేయునది.

**ఉదా :** విమల, కలువ, శ్రీశైలము, హిమాలయము ఇందు గల భేదములు

● **నామవాచక భేదములు :-**

**అ) సంజ్ఞానామవాకము :**

పేర్లను తెలియజేయు పదములు.

**ఉదా :** గోదావరి, కమల, రంగయ్య

**అ) జాతినామ వాచకము :**

జాతిని గురించి తెలుపునది

**ఉదా:** బాలుడు, బాలిక, చెట్టు.

**ఇ) గుణనామవాచకము/(భావనామవాచకము):**

వ్యక్తుల లేదా వస్తువుల గుణములను, భావములను తెలుపునది.

**ఉదా:** ధైర్యము, మంచితనము, ఉప్పు, పులుపు

**ఈ) సమూహ నామవాచకము :**

గుంపును గురించి తెలుపునది.

**ఉదా:** సైన్యము, రాశి

● **సంశ్లిష్ట వాక్యము :**

అసమాపక క్రియతో కూడి యుండు వాక్యము

**ఉదా :** దీప పూలను కోసి, దండను కూర్చెను.

● **సంయుక్త వాక్యము :**

రెండు లేక అంతకంటె ఎక్కువ సామాన్య వాక్యములు కలిసి ఏక వాక్యముగా ఏర్పడునది. సామాన్య వాక్యములను సంయుక్త వాక్యములుగా మార్చునపుడు 'కాని, కాబట్టి, అందువలన, అయితే వంటి ప్రత్యయాలను నడుమ చేర్చవలెను.

● **సమాసములు**

సమర్థ వంతమయిన రెండు లేక అంతకు మించిన పదములు కలిసి ఏక పదముగా ఏర్పడుటను సమాసము అందురు.

సామాన్యముగా సమాసమున రెండు పదములు వుండును. మొదటి పదమును పూర్వపదమని రెండవ పదమును ఉత్తరపదమని అందురు.

సమాసమునందలి పదములకు విభక్తులను చేర్చి అర్థమును వివరించుటను 'విగ్రహవాక్యము' అందురు. సమాసము చేసినపుడు విభక్తులు లోపించును.

**ఉదా :-** రాముని యొక్క బాణము = రామ బాణము

సమర్థవంతమైన పదములు అనగా వేరు వేరు అర్థములు గల రెండు పదములు కలిసి ఒకే పదముగా అగుట.

**1. తత్పురుష సమాసము :**

ఉత్తర పదము యొక్క అర్థము ప్రధానముగా కలది తత్పురుష. విభక్త్యంతములైన పూర్వపదములు ఉత్తర పదముతో కలిసి సమాసముగా నేర్పడును. ఈ తత్పురుష సమాసము ఎనిమిది రకములు : అవి

**ప్రథమా తత్పురుష :**

మధ్యాహ్నము : అహ్నము యొక్క మధ్యభాగము ప్రథమా విభక్తి ప్రత్యయమును పూర్వపదము చివరన కలిపి విగ్రహవాక్యమును చెపుతూ సమాసము చేసినచో అది ప్రథమా తత్పురుష సమాసముగును.

**ద్వితీయా తత్పురుష :** రాజాశ్రితుడు = రాజును ఆశ్రయించినవాడు

**తృతీయా తత్పురుష:** రాజపూజితుడు = రాజుచేత పూజింపబడినవాడు.

**చతుర్థీ తత్పురుష :** గ్రంథాలయము = గ్రంథముల కొఱకు ఆలయము

**పంచమీ తత్పురుష :** దొంగ భయము = దొంగ వలన భయము

**షష్ఠీ తత్పురుష :** రాజసుతుడు = రాజు యొక్క సుతుడు

**సప్తమీ తత్పురుష :** శాస్త్ర నిపుణుడు = శాస్త్రములందు నిపుణుడు

**నఞ్ తత్పురుష =** సమాసము 'న' అనగా లేదు, కాదు అని అర్థము వచ్చును. ఇట్లు వ్యతిరేకార్థమునిచ్చు పదము పూర్వ పదము చేసి విగ్రహ వాక్యము చెప్పినచో ఆ సమాసమును నఞ్ తత్పురుష సమాసము అందురు.

ఉదా :- అధర్మము = ధర్మము కానిది.

**2. ద్వంద్వ సమాసము :**

ఉభయపద ప్రాధాన్యత కలది ద్వంద్వము. సమాసములోని రెండు పదములకు సమానమైన ప్రాముఖ్యత ఉన్నచో దానిని ద్వంద్వ సమాసము అందురు.

**ఉదా:** తల్లిదండ్రులు = తల్లియును, తండ్రియును

**3. అవ్యయీభావ సమాసము :**

ఇది అవ్యయ సహితము, అవ్యయ రహితము అని రెండు విధములు

**1. అవ్యయ సహితము :-**

లింగ, వచన, విభక్తి శూన్యములైనవి

అవ్యయములు : యథా, అ, ప్రతి, అప, అధి, పరి మొదలగునవి.

**ఉదా:-** ప్రతిదినము = దినము, దినము అనునది విగ్రహ వాక్యము.

**2. అవ్యయరహితము:-**

అవ్యయములు లేని సమాసములు

**ఉదా :-** మాటిమాటికి = మాటికి, మాటికి అనునది విగ్రహవాక్యము.

**సంధులు:**

రెండు పదములు కలిసి ఏక పదమగుటను సంధి అందురు. పూర్వ పర స్వరములకు పరస్వరము ఏకాదేశమగుట సంధి. స్వరము అనగా అచ్చు. ఏకాదేశమగుట అనగా పూర్వ పదములోని చివరి అచ్చునకు, పర పదము లోని మొదటి అచ్చునకు సంధి జరుగునపుడు రెండు అచ్చులకు బదులుగా పర పదములోని మొదటి అచ్చు మాత్రమే మిగులుట

నీవు + ఎక్కడ = నీవెక్కడ

**తెలుగు సంధులు**

**1. ఉకార సంధి :** ఉత్తునకు సంధి నిత్యము

నిత్యము అనగా సంధి తప్పక జరుగును

రాముడు + అతడు = రాముడతడు

అతడు + ఎవరు = అతడెవరు.

**2. యడాగమ సంధి :** సంధిలేని చోట స్వరంబు కంటె పరబయిన స్వరంబునకు యడాగమంబగు. మీ + ఇల్లు = పూర్వ పర స్వరములు మధ్య సంధి జరిగిన 'మీల్లు' అను రూపమువచ్చును. కాని అది సరియగు రూపము కాదు కనుక రెండు అచ్చుల మధ్య సంధి జరుగుట లేదని తెలిసి కొనవచ్చు. ఈ విధముగా పూర్వ, పర స్వరముల మధ్య ఎప్పుడైతే సంధి జరుగదో అప్పుడు 'య్' అనునది ఆగమముగా వచ్చును.

అప్పుడు మీ + య్ + ఇల్లు = మీ యిల్లు అను రూపము వచ్చును.

**3. ఇకారసంధి :** ఇత్తునకు అచ్చు పరమగునపుడు సంధి వైకల్పికముగా నగును. వైకల్పికము అనగా సంధి జరుగవచ్చు లేదా సంధి జరుగక పోవచ్చు. రెండు స్వరముల మధ్య సంధి జరుగునపుడు 'య్' ఆగమముగా వచ్చును.

ఏమి + అంటివి = ఏమంటివి

ఏమి + య్ + అంటివి = ఏమియంటివి



# इयत्ता १ ली ते ८ वी साठीची पाठ्यपुस्तक मंडळाची वैशिष्ट्यपूर्ण पुस्तके

- मुलांसाठीच्या संस्कार कथा
- बालगीते
- उपयुक्त असा मराठी भाषा शब्दार्थ संग्रह
- सर्वांच्या संग्रही असावी अशी पुस्तके
- स्फूर्तीगीत
- गीतमंजुषा
- निवडक कवी, लेखक यांच्या कथांनी युक्त पुस्तक





















**पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेतस्थळावर भेट द्या.**

**साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.**

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె
बालभारती इयत्ता ६ वी (तेलुगु)
₹ 46.00